సూర్య 18 వ వసంతంలోకి ...


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
బుధవారం | 6 నవంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 15
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం పంచమి రా.9.24, మూల ఉ.9.08 వర్జ్యం ఉ.7.28 నుంచి 9.08 వరకు తిరిగి రా. 6.51 నుంచి 8.28 వరకు
రాహుకాలం ఉ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.23 నుంచి 12.08 వరకు

# పూర్తి స్థాయిలో పోలవరం

- ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ, డ్రోన్, సెమీకండక్టర్ల పాలసీపైనా సీఎం సమీక్ష
- సచివాలయంలో హైలెవల్ ఆఫీసర్లతో భేటీ
- ఏఐ హబ్‌గా మార్చేందుకు పాలసీల్లో మార్పులు
- డ్రోన్ పరిశ్రమలకు అనంత కేంద్రం కావాలి
- సెమీ కండక్టర్లకు శ్రీసిటీ సెంటర్ చేద్దాం
- పాలసీ ప్రకారం ముందుకెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబు నాయుడు






2 లో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ పనులు చేస్తున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి మళ్లీ పూర్తి స్థాయిలో పోలవరం పనులు ముందుకు తీసుకువెళ్లే అంశంపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ డిజైన్లు, నిర్మాణ ప్రణాళికపై చర్చలు జరిపారు. డిజైన్లకు అనుమతులు, నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు పూర్తయ్యే అంశంపై ఈ కీలక సమావేశంలో చర్చించారు.

## 25 నుంచి పార్లమెంటు సమావేశాలు



6 లో

- మోడీ మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టాక తొలి శీతాకాల సమావేశాలు
- జూన్ 24 నుంచి 8 రోజులపాటు జరిగిన తొలి సమావేశాలు
- రెండోసారి జులై 22 నుంచి బడ్జెట్ సమావేశాలు
- కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ శకంలో ప్రస్తుతం మూడోసారి సమావేశాలు
- డిసెంబర్ 20వరకు కొనసాగనున్న శీతాకాల సమావేశాలు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. నవంబర్ 25 నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ప్రకటించారు. డిసెంబర్ 20 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నట్లు తెలిపారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 694 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్
- ఎఫ్ఎంసీజీ, మీడియా మినహా అన్ని రంగాలూ లాభాల్లోనే...
- ఆటో, ఐటీ, ఫార్మా, మెటల్స్, రియాల్టీ రంగాల దూకుడు

## కేంద్ర మంత్రి కుమారస్వామిపై కేసు



6 లో

- కుమారుడు నిఖిల్, జేడీ(ఎస్) ఎమ్మెల్యేపై ఎఫ్ఐఆర్
- సీఎంగా ఉన్న టైంలో బళ్లారిలో 550 ఎకరాల మైనింగ్ అక్రమంగా లీజుకు ఇచ్చారని ఆరోపణలు
- కేసు విచారిస్తున్న అడిషనల్ డీజీపిని అడ్డుకుని బెదిరించారని ఫిర్యాదు

## నేడు ఏపీ కేబినెట్ సమావేశం



2 లో

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ
- పలు కీలక అంశాలపై చర్చించనున్న మంత్రి వర్గం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. పలు కీలక అంశాలపై ఏపీ కేబినెట్ చర్చించనుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు 1982 రిపీల్ బిల్లు ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. ల్యాండ్ గ్రాబింగ్ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ ఆక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్టు ఇప్పటికే గుర్తించారు.

## జనవరిలో కొత్త అక్రిడిటేషన్లు



7 లో

- అక్రిడిటేషన్ల పాత జీవోను సవరించి కొత్త జీవో ఇస్తాం
- ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరిస్తాం
- ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంతో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి

## సరస్వతి పవర్ పేరుతో జగన్ 'భూ'మ్ భూమ్

- పెట్రోల్ బాంబులు వేసి భూములు లాగేశారు
- వేమవరంలో సరస్వతి పవర్ భూములు పరిశీలించిన పవన్
- చుక్కల భూములు, అసైన్డ్ భూములపై సమగ్ర నివేదిక కోరుతాం
- లేని కంపెనీ కోసం 196 కోట్ల లీటర్ల నీటిని కేటాయించుకున్నారు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన

'రైతులను భయపెట్టి, వారి పొలాలపై పెట్రోలు బాంబులు వేసి లాక్కున్న భూములు.. కుటుంబ ఆస్తి అయినట్లు మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు. భవిష్యత్తు బాగుంటుందని, తమ కుటుంబ సభ్యులకు ఉపాధి దొరుకుతుందనే ఆశతో సరస్వతి పవర్ కు భూములు ఇచ్చిన రైతుల ఆశ తీరలేదు. పెడతామని చెప్పిన పరిశ్రమ రాలేదు... రైతుల ఆకాంక్ష గాలిలో కలిసిపోయింద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.



### రాజకీయ ఒత్తిళ్లతో మేం పని చేయం

- ఎంత వరకు ప్రోటోకాల్ ఇవ్వాలో అంత వరకే ఇస్తాం
- నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేస్తున్నాం
- పవన్ వ్యాఖ్యలపై డీజీపీ స్పందన

2 లో

## వికీపీడియాకు కేంద్రం నోటీసులు





6 లో

- సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందని ఆరోపణలు
- పలువురి నుంచి ఫిర్యాదులు రావడంతో స్పందించిన కేంద్రం
- ప్రచురణ కర్తలుగా కాదు.. మధ్యవర్తులుగా చూడాలని వికీపీడియా యాజమాన్యం వాదన

## బీజేపీతోనే ఝార్ఖండ్ అభివృద్ధి

- ఇండియా కూటమి చిచ్చుబుడ్డిలా తుస్సుమనడం ఖాయం
- మేం రాకెట్‌లా దూసుకెళ్తాం
- జేఎంఎం మునిగిపోతున్న నావ
- హతియా ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ సింగ్

ఝార్ఖండ్‌లో అధికారంలో ఉన్న జేఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు.



6 లో

### వాజ్‌పేయి బతికి ఉంటే.. కశ్మీర్ యూటీ అయ్యేది కాదు

- అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన
- ఆరేళ్ల తర్వాత తొలిసారిగా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు
- సమావేశాల ముగింపు సభలో సీఎం ఒమర్ అబ్దుల్లా భావోద్వేగ ప్రసంగం

6 లో

## అగ్రరాజ్యంలో పోలింగ్ ఉత్కంఠ భరితం


- తొలి ఫలితం వెల్లడి!
- సంప్రదాయం ప్రకారం అర్ధరాత్రి ఓటేసిన ఆరుగురు
- అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ షురూ
- న్యూ హాంప్‌షైర్ రాష్ట్రంలోని చిన్న పట్టణంలో మొదలైన ఓటింగ్ ప్రక్రియ
- అర్ధరాత్రి సమయంలో ఓటు వేసిన ఆరుగురు రిజిస్టర్డ్ ఓటర్లు
- ట్రంప్, కమలా హారిస్‌లకు చెరో మూడు ఓట్లు వేసిన ఓటర్లు

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే భారీగా ముందస్తు ఓటింగ్ కూడా నమోదైన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ల మధ్య గట్టి పోటీ నెలకొంది.



6 లో

## ప్రైవేట్ ఆస్తుల స్వాధీనంపై సుప్రీం తీర్పు



6 లో

- అన్నీ స్వాధీనం చేసుకుంటామంటే కుదరదు
- ఉమ్మడి ప్రయోజనం కోసం స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు
- హడావుడి నిర్ణయాలతో ప్రజలు నష్టపోవడానికి వీల్లేదు
- ముందుగా తెలియజేసి, తగినంత సమయం ఇచ్చి పునరావాసం కల్పించాలి : సుప్రీం కోర్ట్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్




## ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన నారా బ్రాహ్మణి

**కూరగాయల వ్యాపారుల సమస్యకు పరిష్కారం**

మంగళగిరి : ఆంధ్రప్రదేశ్లో ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సునామీ సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే కూటమి గెలువు కోసం చంద్రబాబు కుటుంబంలోని ప్రతి ఒక్కరు ప్రచారంలో పాల్గొని విజయం కోసం కృషి చేశారు. చంద్రబాబు, లోకేష్తో పాటుగా భువనేశ్వరి, బ్రాహ్మణి కూడా ప్రచారం చేశారనే విషయం తెలిసిందే. ఈ ప్రచారం సమయంలో మంగళగిరిలో ఇచ్చిన హామీని నారా బ్రాహ్మణి తాజాగా నెరవేర్చారు. ఎన్నికల సందర్భంగా తమను కలిసిన నారా బ్రాహ్మణికి కూరగాయల వ్యాపారులు తమ అభ్యర్థనన తెలియజేసారు. కూరగాయలు అమ్ముకునేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని నారా బ్రాహ్మణికి కూరగాయల వ్యాపారులు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో తన దృష్టికి వచ్చిన సమస్యను అధికారులకు నారా బ్రాహ్మణి చెప్పారు. అయితే తాజాగా సమస్య పరిష్కారానికి కూరగాయల వ్యాపారులకు స్థలాన్ని మున్సిపల్ అధికారులు కేటాయించారు. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నారా బ్రాహ్మణికి కూరగాయల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య పరిష్కారమైందని సంతోషం వ్యక్తం చేశారు.

# పూర్తి స్థాయిలో పోలవరం పనులు

● ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● ఐటీ, డ్రోన్, సెమీకండక్టర్ల పాలసీపైనా సీఎం సమీక్ష ● సచివాలయంలో హైలెవల్ ఆఫీసర్లతో భేటీ ● ఏఐ హబ్గా మార్చేందుకు పాలసీల్లో మార్పులు ● డ్రోన్ పరిశ్రమలకు అనంత కేంద్రం కావాలి ● సెమీ కండక్టర్లకు శ్రీసిటీ సెంటర్ చేద్దాం ● పాలసీ ప్రకారం ముందుకెళ్లాలని సూచించిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ పనులు చేస్తున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి మళ్లీ పూర్తి స్థాయిలో పోలవరం పనులు ముందుకు తీసుకువెళ్లే అంశంపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ డిజైన్లు, నిర్మాణ ప్రణాళికపై చర్చలు జరిపారు. డిజైన్లకు అనుమతులు, నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు పూర్తయ్యే అంశంపై ఈ కీలక సమావేశంలో చర్చించారు. ఇదిలా ఉండగా.. రేపు పోలవరానికి నిపుణుల బృందం వెళ్లనున్నట్లు సమాచారం. పోలవరం డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ నిర్మాణంకు సంబందించి రేపు వర్క్ షాప్ నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఈ నెల 9 వరకూ పోలవరంలో పరిశీలనలు జరపనున్నట్లు తెలిసింది. ప్యానల్ ఎక్స్పర్ట్లు, సీడబ్ల్యూసీ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీలతో పాటు ఆఫ్రీ, ఫుగ్రో, కెల్లర్ లాంటి విదేశీ కంపెనీలు, విదేశీ నిపుణులు పోలవరంను సందర్శించనున్నారు.

మరోవైపు ఐటి పాలసీపైనా సమీక్షించిన చంద్రబాబు మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక రంగంలో మార్పులు రావాలని అన్నారు. ఏపీని ఏఐకి హబ్గా మార్చాలనే ఉద్దేశంతో పలు పాలసీల్లో మార్పులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఐటీ, డ్రోన్, సెమీకండక్టర్ పాలసీలపై సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. డ్రోన్ పరిశ్రమలు స్థాపించే వారికి గమ్యంగా అనంతపురం ఉండాలని అన్నారు. సెమీ కండక్టర్ల హబ్గా శ్రీ సిటీని మార్చాలని అధికారులకు సీఎం సూచించారు.. ఇక ఐటీ రాజధానిగా విశాఖను తీర్చిదిద్దాలని అన్నారు.



## కుప్పంలో వైసీపీకి బిగ్ షాక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సీఎం చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో సుధీర్ టీడీపీ కండువా కుప్పుకున్నారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసిన అనంతరం సుధీర్ టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన లేఖను కుప్పం మున్సిపల్ కమిషనర్కు పంపించానని తెలిపారు. చంద్రబాబుతో కలిసి నడిచేందుకే అన్ని పదవులకు రాజీనామా చేశానని పేర్కొన్నారు. కాగా వైసిపి చేతిలో ఉన్న కుప్ప మునిసిపాలిటీ సుధీర్ రాజీనామా చేయ్యడంతో టిడిపి చేతికి చిక్కింది.

## నేడు ఏపీ కేబినెట్ సమావేశం



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. పలు కీలక అంశాలపై ఏపీ కేబినెట్ చర్చించనుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు 1982 రిపీల్ బిల్లు ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. ల్యాండ్ గ్రాబింగ్ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ ఆక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్టు ఇప్పటికే గుర్తించారు. వైసీపీ హయాంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు కూటమి ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80 శాతం భూ ఆక్రమణల పైనే ఉన్నట్టు గుర్తించారు. ప్రస్తుత చట్టంతో అక్రమార్కులపై చర్యలకు ఇబ్బందులు ఉన్నాయన్ని ప్రభుత్వం భావిస్తోంది. దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ల్యాండ్ గ్రాబింగ్ చట్టం 1982 ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు 2024ను తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదాన్ని తెలియజేసే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నట్లు తెలిసింది. వైసీపీ హయాంలోని నామినేటెడ్ పదవుల కేటాయింపు చట్టం 2019ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి అనుబంధంగా ఇచ్చిన జీవో 77 ను కూడా మంత్రివర్గం రద్దు చేయనుంది. 2017లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వే నివేదికను నామినేటెడ్ పోస్టుల నియామకానికి ప్రాతిపదికగా తీసుకోవాలని నిర్ణయించింది. కొత్త క్రీడా విధానం, డ్రోన్ , సెమికండక్టర్ , డాటా సెంటర్ పాలసీలపై చర్చించి కేబినెట్ ఆమోదం తెలపనుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపుదల ప్రతిపాదనపై చర్చించనున్నారు. ఒలంపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకం రూ.7 కోట్ల కు పెంపుపైనా కేబినెట్ చర్చించనుంది. పరిశ్రమల రంగానికి సంబంధించి ఆర్సెలార్ మిట్టల్ గ్రూప్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూ కేటాయింపులపైనా చర్చించే అవకాశం ఉంది.

## సరస్వతి పవర్ పేరుతో
# జగన్ 'భూ'మ్.. భూమ్...

● పెట్రోల్ బాంబులు వేసి భూములు లాగేశారు ● వేమవరంలో సరస్వతి పవర్ భూములు పరిశీలించిన పవన్ ● గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా భూములు అమ్మారు ● భయపెట్టి..దాడులు చేసి పట్టా భూములు లాక్కున్నారు ● భూములు ఇవ్వబోమన్నవారిని చంపేస్తామన్నారు ● అటవీ భూములనూ రికార్డులలో సాధారణ భూములుగా మార్చేసారు ● చుక్కల భూములు, అసైన్డ్ భూములపై సమగ్ర నివేదిక కోరుతాం ● లేని కంపెనీ కోసం 196 కోట్ల లీటర్ల నీటిని కేటాయించుకున్నారు ● భూసేకరణపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నాం పల్నాడు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన



ఒంగోలు : రైతులను భయపెట్టి, వారి పొలాలపై పెట్రోలు బాంబులు వేసి లాక్కున్న భూములు.. కుటుంబ ఆస్తి అయినట్లు మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు. భవిష్యత్తు బాగుంటుందని, తమ కుటుంబ సభ్యులకు ఉపాధి దొరుకుతుందనే ఆశతో సరస్వతి పవర్ కు భూములు ఇచ్చిన రైతుల ఆశ తీరలేదు. పెడతామని చెప్పిన పరిశ్రమ రాలేదు... రైతుల ఆకాంక్ష గాలిలో కలిసిపోయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం పల్నాడు జిల్లా మాచవరంలో పర్యటించారు. ఇందులోభాగంగా మాచవరంలో సరస్వతి పవర్ భూములను పరిశీలించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ దివంగత శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే సరస్వతి పవర్ భూముల సేకరణకు బీజం పడిందని, సరస్వతి పవర్ కంపెనీలో వైఎస్ కుటుంబానికి 86 శాతం వాటా ఉందని అన్నారు. సరస్వతి సిమెంట్స్ కోసం భూములను రైతులకు ఇష్టం లేకుండా గత ప్రభుత్వాలు తీసుకున్నాయని మండిపడ్డారు. కేవలం ఫర్నిచర్ వాడుకున్నారని నెపంతో స్పీకర్గా పనిచేసిన వ్యక్తిని వేదనకు గురి చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్కు స్పీకర్గా వ్యవహరించిన కోడెల శివప్రసాద్ను వైసీపీ నేతలు వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారని ఆరోపించారు.

**చుక్కల భూములు.. అసైన్డ్ భూమలున్నాయి**

సరస్వతి పవర్ కోసం తీసుకున్న భూముల్లో వేమవరంలో 710.06 ఎకరాలు, చెన్నాయపాలెంలో 273 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 93.79 ఎకరాలు, తంగెడ గ్రామంలో 107.36 ఎకరాలతో సహా మొత్తంగా రైతుల వద్ద నుంచి 1184 ఎకరాలు తీసుకున్నారు. పట్టా భూమి 1043.75 ఎకరాలు ఉంటే, చుక్కల భూమి 75 ఎకరాలు ఉంది. సరస్వతి పవర్ గొడవ బయటకు వచ్చినపుడు, ఈ భూముల్లో ఏమైనా నిబంధనల అతిక్రమణ జరిగిందా అని జిల్లా రెవెన్యూ అధికారులను నివేదిక కోరాం. వారిచ్చిన నివేదిక ప్రకారం 24 ఎకరాలు అసైన్డ్ భూములున్నట్లు తేలింది. ఎస్సీ వర్గాల్లో భూమి లేని నిరుపేదలకు సాగు కోసం ఇచ్చే అసైన్డ్ ల్యాండులను కూడా లాక్కున్నారు. ప్రతిసారీ క్లాస్ వార్ అని చెప్పే నాయకుడు దళితుల కడుపుకొట్టి వారి నుంచి భూములు లాక్కున్నట్లు తేలింది. ఇదేనా గత ముఖ్యమంత్రి చెప్పిన క్లాస్ వార్. ప్రజల వద్ద నుంచి చాలా వరకు బలవంతంగా, భయపెట్టి భూములు లాక్కున్నారు. ఖాళీ భూముల్లో పంటలు వేసుకున్న రైతులను సైతం పెట్రోలు బాంబులు వేసి భయపెట్టారు. ఫాక్షన్, రౌడీ మూకలతో ఈ ప్రాంతంలో విధ్వంసానికి దిగారు. ఇలా తీసుకొన్న ఈ ఆస్తిని కుటుంబ ఆస్తి అని గొడవలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజల నుంచి భూములు లాక్కున్నారని, ఇవ్వని వారిపై పెట్రోల్ పోసి దాడులకు పాల్పడ్డారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరికొందరి నుంచి ఉద్యోగాలు ఆశ చూపించి భూములు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడం మర్చిపోయారని దీంతో జీవనాధారం కోల్పోయి ప్రజలు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతి పవర్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన ప్రజలకి ఇప్పటికీ పరిహారం చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు.



**ఇది ప్రజల ఆస్తి. భయపెట్టి తీసుకున్నారు.**

ఇక్కడి ప్రజలెవరు భూములను ఇష్టంగా ఇవ్వలేదు. భయపెట్టి బలవంతంగా తీసుకున్నారు. పరిశ్రమ వస్తుందని మాయ మాటలు చెప్పారు. ఇలా భయపెట్టి తీసుకున్న భూములే అధికంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి వారిని వదిలేస్తే మరింత పెట్రేగిపోతారు. నేను ప్రజలకు అండగా నిలవడటానికి, వారికి భరోసా ఇవ్వడానికి వచ్చాను. తీసుకున్న భూమి కాకుండా మరో 350 ఎకరాలను కలుపుకొన్నారు. వారు చెప్పిన ఫాక్టరీ రాలేదు. యువతకు ఉపాధి దొరకలేదు. మొత్తం భూముల్లో వాగులు, వంకలు ఉన్నాయి. 400 ఎకరాల వరకు ఉన్న అటవీ భూమిని రికార్డులు మార్చి తీసుకున్నారని రైతులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశిస్తున్నాను. అసలు భూములు పరిస్థితి... తర్వాత మారిన రికార్డులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టరును కోరుతున్నాను. సిమెంటు ఫాక్టరీకు అవసరం అయ్యే ముడిసరకు ఈ భూముల్లో లభ్యం అయింది. ఇక్కడ లభించే సున్నపురాయిని 110 నుంచి 115 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద వేడి చేస్తే కాంక్లీర్ ఉత్పత్తి అవుతుంది. దానికి జిప్సం కలిపితే సిమెంటు ఉత్పత్తి సులభం అవుతుంది. దీనిలో అత్యంత విలువైన సున్నపురాయి ఉండటంతోనే భూముల విలువ అమాంతం పెరిగింది. దీంతో వివాదాలు మొదలయ్యాయి. 2009వ సంవత్సరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సమయంలో ఈ భూముల్లో సున్నపురాయి లీజును 30 ఏళ్లకు తీసుకున్నారు. మళ్లీ వైసీపీ నాయకుడు 2019 లో ముఖ్యమంత్రి అవగానే ఆ లీజును 50 ఏళ్లకు పెంచుకున్నారు. కేప్టివ్ పవర్ గా సరస్వతి నమోదు అయినా, అలా దరఖాస్తులు చేస్తే అనుమతులు రావనే కారణంతో సరస్వతి సిమెంటును నెలకొల్పారు. దీనికి పర్యావరణ అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. ఇక నిర్మించని కంపెనీ కోసం ఏకంగా కృష్ణానది నుంచి 196 కోట్ల లీటర్ల నీటిని తీసుకునేందుకు అనుమతి పొందారు. దీనిపై ఉపేక్షించేది లేదు. క్యాబినెట్ లో ఈ అంశం గురించి మాట్లాడుతాను. భూములు తీసుకోవడం దగ్గర నుంచి నీటి కేటాయింపులు, లీజుల పునరుద్ధరణ వరకు ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరిపించి, తదుపరి చర్యలు తీసుకుంటాం. పోలీసులు కూడా మెతకతనం వీడి, సరస్వతి భూముల్లో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలవాలి. వారిపై రౌడీ మూకలు, అసాంఘిక శక్తులు బల ప్రయోగం చేస్తే దాన్ని నిరోధించాలి. నేను ప్రజల కోసం బలంగా నిలబడాలని బలంగా అనుకున్నాను. వైసీపీ మద్దతుదారులు ట్రోలింగ్ లు, విమర్శలు నన్ను ఏమీ చేయలేవు. నా పని నేను స్వచ్ఛంగా చేస్తూ ముందుకు వెళ్తాను అన్నారు. ఇక మాచవరంలో సరస్వతి పవర్ కి దాదాపుగా 15 వందల ఎకరాలు అటవీ భూములు ఉన్నాయని దీంతో 4 వందల ఎకరాల అటవీ భూములను కూడా అక్రమంగా తీసుకున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. దీంతో సర్వేకి ఆదేశించగా వారం రోజుల క్రితమే అధికారులు సర్వే పూర్తీ చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఇక్కడ ప్రజల మీద దాడులు జరిగితే, పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలి లేదంటే దానికి బాధ్యత మిమ్మల్ని చేస్తామని హెచ్చరింటారు. సరస్వతీ భూములు ఇచ్చిన రైతుల హక్కుల కోసం, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు. పోలీసులు మెత్తబడిపోయారా, లేక భయపడుతున్నారా అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉందన్నారు. ఇంకా వైసీపీ నాయకులే ప్రభుత్వంలో ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారు.. వారి తోలు తీస్తామంటూ హెచ్చరించారు. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే లా అండ్ ఆర్డర్ ఎంత బలంగా ఉంటుందో చూపించాలన్నారు. గత ప్రభుత్వం ఇక్కడ ఉన్న యువతను వేధించిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అండతో పెట్రోల్ బాంబులు వేసి బెదిరించిందని ఆరోపించారు. మంత్రి పవన్ కళ్యాణ్ వెంట గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


## వైసీపీ హయాంలో పరిశ్రమలు వెనక్కి పోయాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ హయాంలో పరిశ్రమలు రాలేదని, వచ్చనవన్నీ వెనక్కి పోయాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఏపీ ఛాంబర్ ఆధ్వర్యంలో విజయవాడలో మంగళవారం బిజినెస్ ఎక్స్ పో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోకపోవడంతో చాలా పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని అన్నారు. వేలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక విధానాలను అమలు చేస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహకారాన్ని అందిస్తామని చెప్పారు. అనేకమంది పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. చిన్న తరహా సహా పరిశ్రమల ఏర్పాటు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వ పరంగా చిన్న తరహా పరిశ్రమను ప్రోత్సహించే విధంగా బ్యాంకు నుంచి రుణాలను కూడా అందజేస్తున్నామని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పరిశ్రమలు ప్రోత్సహించడం స్వాగతిస్తున్నామని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిశ్రమల విధానాలు ప్రోత్సాహకాలను కూడా తాము పరిశీలిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. సీఎం చంద్రబాబు చెప్పినట్లు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాలా ప్రోత్సాహకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరూ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని తాము ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు విషయంలో ఒక పాలసీని అమలు చేయడంతో పాటు రోడ్ మ్యాప్ను కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా ఏ అవసరం ఉన్న నేరుగా తన కార్యాలయానికి వచ్చి కలవచ్చని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# క్యాన్సర్, గుండె పోటులకు కళ్లెం వేయడానికి సిద్ధమైన ప్రభుత్వం

● క్యాన్సర్ వల్ల రాష్ట్రంలో ఏటా 40 వేలకుపైగా మరణాలు ● మొత్తం మరణాల్లో దాదాపు మూడో వంతుకు కారణం గుండె సంబంధిత సమస్యలు ● ఈ జబ్బుల నివారణకు రేపు సార్వత్రిక క్యాన్సర్ పరీక్షలు, స్టెమి కార్యక్రమాల్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్యాన్సర్, గుండె పోటు వలన దేశంలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా మరణాలు రోజురోజుకూ పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మన రాష్ట్రంలో ప్రతి ఏడాదీ 73 వేలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా 40 వేలకు పైగా మృతి చెందుతున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతుంటే 9 లక్షల మంది మృత్యు బారిన పడుతున్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ చికిత్సకు రాష్ట్ర ప్రభుత్వం గత ఆర్థిక సంత్సరంలో రూ.680 కోట్లకు పైగా ఖర్చు చేసింది.

**సార్వత్రిక క్యాన్సర్ పరీక్షల కార్యక్రమం**

ప్రబలుతున్న క్యాన్సర్ వ్యాధిని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం నడుంకట్టింది. ఈ మహమ్మారిని అదుపు చేయడానికి ఉద్దేశించిన సార్వత్రిక క్యాన్సర్ పరీక్షల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం నాడు ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా క్యాన్సర్ మృతికి ప్రధాన కారకాలైన నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ పరీక్షల్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడతారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్వోలు), ఎఎన్ఎంలు ప్రతి ఇంటికీ వెళ్లి ఈ మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు చేస్తారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ సహాయంతో క్యాన్సర్ పరీక్షల ఫలితాల్ని ప్రభుత్వ బోధానాసుపత్రులు మరియు యన్టీఆర్ వైద్య సేవలో భాగస్వాములైన ఆసుపత్రులకు పంపి అక్కడ చికిత్స పొందే ఏర్పాటు కలగజేస్తారు. క్యాన్సర్ కు గురైె చికిత్స కోసం వెళ్లే ప్రతి రోగి వెంట ఆశా కార్యకర్త ఉంటారు. మొదట్లోనే క్యాన్సర్ లక్షణాల్ని గుర్తించడం వల్ల సకాలంలో చికిత్సను అందించడంతో పాటు వ్యాధికి గురైన వారు అతి స్వల్ప ఖర్చుతో కోలుకునే వీలుంటుంది.

**స్టెమి ( ఎస్టీ-ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫారన్ )**

గుండె నొప్పి సంకేతం అందిన కీలకమైన మొదటి గంట సమయంలో తగు చర్యలు తీసుకుంటే గుండె పోటు మరణాల్ని నివారించవచ్చన్న శాస్త్ర సాంకేతిక అంశం ఆధారంగా ఈ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా స్టెమి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. గుండె పోటు వల్ల గుండె కండరాలకు జరిగే నష్టాన్ని తగ్గించి బాధితుల్ని రక్షించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. 238 స్పోక్స్(కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు) మరియు 37 హబ్ ఆసుపత్రులు( 11 ప్రభుత్వ సర్వజనాసుపత్రులు, 26 యన్టీఆర్ వైద్య సేవా ప్రైవేట్ ఆసుపత్రులు) ద్వారా ఈ కార్యక్రమం అమలుకానుంది. ఈ కార్యక్రమం అమలుకు కూడా ప్రత్యేక యాప్ను రూపొందించారు. గుండె నొప్పి వచ్చిన వ్యక్తి ఆ సమాచారాన్ని స్పోక్ ఆసుపత్రికి తెలియజేస్తే అక్కడ ఉన్న వైద్యాధికారి వెంటనే ఇసిజి తీసి మొబైల్ యాప్ ద్వారా హబ్ ఆసుపత్రికి పరిస్థితిని తెలియజేస్తారు. హబ్ ఆసుపత్రిలో ఉండే హృద్రోగ నిపుణుడు నివేదికను పరిశీలించి, గుండెకు రక్త ప్రసరణ సరిగా జరిగేందుకు అవసరం మేరకు టెనెక్టిప్లేజ్ ఇంజక్షన్ చేయడంపై సలహా ఇస్తారు. ఈ ఇంజక్షన్ అనంతరం రోగి పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన వెంటనే రోగిని తగు చికిత్సకోసం హబ్ ఆసుపత్రికి పంపడం జరుగుతుంది. ఎంతో కీలకమైన ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.45,000. ఈ విధంగా గుండె నొప్పి సంకేతం అందిన వెంటనే బాధితుని గుండెకు రక్త సరఫరాలో అడ్డంకుల్ని తొలగించి చికిత్సకు వీలు కలిగించడం వల్ల ప్రాణ రక్షణ వీలవుతుంది. ఈ రెండు ప్రధాన కార్యక్రమాల అమలుకు సంబంధించిన వివిధ అంశాల్ని వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మరియు సంబంధిత ఉన్నతాధికారులతో మంగళవారం నాడు విస్తృతంగా చర్చించారు.

## రాజకీయ ఒత్తిళ్లతో మేం పని చేయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వరుసగా మహిళలపై చోటు చేసు కుంటున్న అత్యాచారాల విషయంలో పోలీసు వ్యవస్థ స్పందిస్తున్న తీరుపై నిన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. పోలీసులు నిందితులను శిక్షించే విషయంలో కులం చూడటంపై పవన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. అనంతపురంలో పోలీసు పరేడ్ కోసం వచ్చిన ఆయన పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ ఇదే తమ విధానం అని డీజీపీ తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో మేం పని చేయబోమన్నారు.వాస్తవ పరిస్థితుల ఆధారంగానే ఏ కేసు నైనా విచారిస్తామని డీజీపీ తెలిపారు. ఎవరికి ఎంత ప్రొటోకాల్ ఇవ్వాలో అంతే ఇవ్వాలన్నారు. డీజీపీ ఆఫీస్ లో ఇప్పటికే సంతకాలు చేస్తున్న వారిలో ఏడుగురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ ఇచ్చామని, ముగ్గురిని సస్పెండ్ చేశామని డీజీపీ వెల్లడించారు. మిగిలిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి, తాము అదే చేస్తున్నామని పవన్ వ్యాఖ్యలపై డీజీపీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయని, టీడీపీ కార్యాలయం పై దాడి చేస్తే ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని గుర్తుచేసారు. నేరస్తుల వేలిముద్రలు గుర్తించే సిస్టం లేకుండా చేశారన్నారు. వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చట్టానికి రాజ్యాంగానికి లోబడే తాము పని చేస్తున్నామన్నారు.



# ఏపీకి మరో వర్ష గండం

## ఈ ప్రాంతాలకు వర్షాలే వర్షాలు..

అమరావతి : ఏపీకి వర్షాలు ఇంకా తగ్గలేదు. రాష్ట్రానికి మరో అల్పపీడన గండం రానుంది. ఏపీకి వచ్చే 3 రోజులు వాతావరణ సూచనలు, ఉష్ణోగ్రతలు వివరాలు ప్రకటించింది వాతావరణ శాఖ. ఈ ప్రకటన ప్రకారం ఉత్తర కోస్తాంధ్ర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తాంధ్రా, రాయలసీమ ప్రాంతాల్లో మంగళ, బుధువారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. రాబోయే రెండు రోజులులో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉంది.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## సీఎంగారు తండ్రిలానే
# మందలించారు

● ముఖ్యమంత్రి విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారు ● వార్డు మెంబరు కూడా కాని తనను ఎమ్మెల్యేని చేశారు, మంత్రి పదవి ఇచ్చారు ● నా బాధ్యత ఇకపై సక్రమంగా నిర్వహిస్తా
● సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ని పట్టించుకోను: మంత్రి వాసంశెట్టి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను మందలించడంపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. చంద్రబాబు తనను తండ్రిలా మందలించారే తప్ప అందులో అపార్థం చేసుకోవాల్సిన విషయం లేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని టీడీపీ అధినేత ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అందులో భాగంగా ఎక్కువ మంది పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయాల్సిన బాధ్యత తమపై పెట్టారని తెలిపారు. ఓటర్ల నమోదులో వెనకబడిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నేతలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారని, ఆ సమయంలోనే తనను మందలించినట్లు వాసంశెట్టి చెప్పుకొచ్చారు. దీన్ని తప్పుగా తీసు కోవాల్సిన అవసరం లేదని మంత్రి సుభాశ్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాశ్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారు. నేను కనీసం ఓ వార్డు మెంబర్ కూడా కాదు. అలాంటిది నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి బీసీ సామాజిక వర్గం గర్వ పడేలా మంత్రి పదవి ఇచ్చారు. పనిలో అలసత్వం వహించడం నా తప్పే. అందుకే చంద్రబాబు నన్ను తండ్రిలా మందలించారు. ఆయన మాటలతో తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తా. మీ అందరికీ చంద్రబాబు మాటలు వేరేలా అర్థమై ఉండొచ్చు. కానీ పార్టీలో ఉన్న మేము అధినేత మాటలను తప్పుగా తీసుకోం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల్ని తిట్టినా, కొట్టినా కేవలం అది వారి శ్రేయస్సు కోసమే. అలాగే పార్టీ అధినేత ఏం చెప్పినా మా మంచి కోసమే చెబుతారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలతో నేను రాజకీయంగా నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని గ్రహించాను. ఇకపై నా పనిలో ఎలాంటి అలసత్వం ఉండదు. అయితే ఈ విషయాన్ని చాలా మంది పెద్దఎత్తున ట్రోల్ చేస్తున్నారు. మీ విర్శమలు, ట్రోల్స్ వల్ల నాకు ఎలాంటి నష్టం లేదు" అని చెప్పారు.

## పెద్ద శేష వాహనంపై
# మలయప్పస్వామి దర్శనం



తిరుమల : నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు దాసభక్తికి మారు రూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగుతూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని సాక్షాత్కరింపజేస్తున్నాడు. అందుకే స్వామివారు బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి, సివీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నేడే మెగా డీఎస్సీ నోటిఫికేషన్

● ఈసారి ఆన్‌లైన్ పరీక్షలకు సరికొత్త ప్లాన్ ● వ్యూహాత్మకంగా డీఎస్సీ పోస్టుల నియామకాలకు సిద్ధమైన విద్యాశాఖ
● విడుదలైన తర్వాత అదే రోజు నుంచి దరఖాస్తులను కూడా స్వీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరికొన్ని గంటల్లో విడుదల కానుంది. టెట్ ఫలితాలను సోమవారం విడుదల చేసిన విద్యాశాఖ ఇక మెగా డీఎస్సీ ప్రకటనకు సన్నద్ధమవుతుంది. బుధవారం (నవంబర్ 6వ తేదీన) మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా రేపటి నుంచే ప్రారంభం కానుంది. మొత్తం నెల రోజుల పాటు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిసెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు సమయం ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. దాదాపు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది.

మొత్తం పోస్టుల్లో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 వరకు పోస్టులు ఉండనున్నాయి. రేపు వెలువడనున్న నోటిఫికేషన్‌లో ఈ పోస్టుల సంఖ్య కూడా మారే ఛాన్స్ లేకపోలేదు. కర్నూలు జిల్లాలో ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా ఉన్నాయి. అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్నాయి. అయితే టెట్ పరీక్షల మాదిరిగానే డీఎస్సీ పరీక్షలు కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో అనేక విడతల్లో పరీక్షలు నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు పోటీ పడేవారు అధికంగా ఉండటంతో ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేయాల్సి వస్తుంది. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని కోణంలో విద్యా శాఖ యోచిస్తోంది. ఇది ఎంత వరకు సత్ఫలితాలను ఇస్తుందనే దానిపై కూడా ఆరా తీస్తున్నారు. మొత్తానికి విద్యాశాఖ డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సరికొత్త ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాలంటే వెయిట్ చేయాల్సిందే..!

# విశాఖపట్నం అభివృద్ధికి సరికొత్త ప్లాన్

● అదిరింది.. డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు
● నేషనల్ హైవే 16పై ప్లాన్ చేస్తున్నారు
● ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం విస్తరిస్తోంది.. ఈ ప్రాంతం ప్రత్యేకంగా ఫోకస్ పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఓవైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగుతుండగా.. మరోవైపు మెట్రో రైలు ప్రాజెక్టుపై వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో నగరంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 16పై డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు (వాహనాలు వెళ్లేందుకు ఓ ఫ్లైఓవర్.. మెట్రో ఫ్లై ఓవర్ ఒకదానిపై ఒకటి ఉంటాయి) ప్లాన్ చేస్తున్నారు. విశాఖపట్నంలో కొమ్మాది నుంచి గాజువాక వరకు నిర్మించే మెట్రో రైలు ప్రాజెక్టు తొలి దశలో ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు ఉండేలా కసరత్తు మొదలు పెట్టారు. అయితే భోగాపురం విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యేలోగా.. నగరంలో నేషనల్ హైవేపై ప్రతిపాదిత ఫ్లై ఓవర్లను నిర్మించాలనే ప్లాన్ ఉంది. రెండు రోజుల క్రితం మంత్రి నారాయణ.. విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టు, జాతీయ రహదారిలో ఫ్లైఓవర్ల నిర్మాణంపై.. వీఎంఆర్‌డీఏలో జరిగిన సమావేశంలో చర్చించారు. విశాఖపట్నం మీదుగా నేషనల్ హైవే 16పై ఫ్లై ఓవర్లు నిర్మాణం చేయాలని జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు తెల్చి చెప్పారు. జులైలో జరిగిన సమీక్షల్లో.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ ఫ్లై ఓవర్లకు అనుగుణంగా మెట్రో కారిడార్ డిజైన్ మార్చాలని సూచించారు. మెట్రో రైలు కారిడార్, అటు ఫ్లైఓవర్ల రెండూ ఒకే అలైన్‌మెంట్‌లో ఉండాలని.. డబుల్ డెక్కర్ కారిడార్ ఉండాలన్నారు. రోడ్ ఫ్లైఓవర్ కమ్ మెట్రో కారిడార్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలపై మూడు నెలల్లో నివేదిక తయారు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఇదే విషయాన్ని మంత్రి నారాయణ ప్రస్తావించారు. విశాఖపట్నంలో మెట్రో రైలుతో పాటు వాహనాలు వెళ్లడానికి వీలుగా ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు మొత్తం పది ఉంటాయంటున్నారు. మెట్రో రైలు తొలి దశ కొమ్మాది నుంచి గాజువాక వరకు ప్లాన్ చేశారు.. కాబట్టి కార్‌షెడ్ జంక్షన్ దగ్గర, ఎండాడ, హనుమంతవాక, మద్దిలపాలెం, సత్యం జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, ఎన్ఏడీ జంక్షన్, గాజువాక, స్టీల్ ప్లాంటు దగ్గర ఫ్లై ఓవర్లు నిర్మించాల్సి ఉంటుంది. దువ్వాడ, లంకెలపాలెంలో కూడా ఫ్లైఓవర్ నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నా.. అవి మెట్రో కారిడార్ పరిధిలో లేకపోవడంతో ప్రస్తుతానికి పెండింగ్‌లో ఉంచారు.



విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు రాబోతోంది.. దీనికి పూర్తిగా కేంద్రమే నిధులు సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రిక్వెస్ట్ చేసింది. అయితే ఇందులో ఫ్లైఓవర్లు కూడా చేరడంతో వాటికి అదనంగా నిధులు అవసరం అవుతాయని భావిస్తున్నారు. వీటికి కూడా కూడా కేంద్రం సాయం కోరాలని నిర్ణయించారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు నెలల్లో (2025 ఫిబ్రవరి) అధ్యయన నివేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు విజయవాడలో కూడా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్లు ప్లాన్ చేస్తున్నారు.

AU SMALL FINANCE BANK
Registered Office : 19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **11 Nov 2024 between 11:00 AM - 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**AKIVIDU** - 24660000228679 | **AMALAPURAM** - 24660000247433 24660000275769 | **ANAKAPALLE** - 24660000138818 | **BADVEL** - 24660000200722 | **BOBBILI** - 24660000180077 24660000205723 24660000267494 24660000268253 24660000284512 24660000633386 24660000741703 24660000814316 | **CHIRALA** - 24660000197095 | **CHITTOOR - CB ROAD** - 24660000257584 24660000275139 24660000291468 | **DARSI** - 24660000253531 | **GIDDALUR** - 24660000297297 | **GUDIVADA** - 24660000234327 | **GUDUR** - 24660000250346 24660000251034 24660000271106 24660000360469 24660000432644 24660000878214 24660000878664 | **GUNTAKAL** - 24660000175807 24660000238910 | **KADAPA** - 24660000214795 | **KALYANDURG** - 24660000123036 24660000123206 24660000159038 24660000249289 | **KANIGIRI** - 24660000190408 24660000214595 | **KAVALI** - 24660000166444 24660000179560 24660000238280 24660000274881 24660000283644 24660000295691 24660000318620 24660000426006 | **KOVUR** - 24660000194761 24660000276417 24660000288054 | **KURNOOL** - 24660000183272 24660000227741 24660000295401 | **MADANAPALLI - CTM ROAD** - 24660000132719 24660000238950 24660000910365 24660000910695 24660000911064 | **MULAKALACHERUVU- KADIRI ROAD** - 24660000284942 | **MURALI NAGAR-VISAKHAPATNAM** - 24660000189051 24660000240545 | **ONGOLE** - 24660000138808 24660000213407 | **PALAKOLLU** - 24660000213717 24660000887557 | **PEDDAPURAM** - 24660000209645 24660000236374 | **PIDUGURALLA** - 24660000222880 | **PILERU** - 24660000287916 | **PRODDATUR** - 24660000274851 24660000290680 24660000291558 | **RAJAHMUNDRY** - 24660000202088 | **RAJAMPET** - 24660000786197 | **RAMACHANDRAPURAM** - 24660000163370 24660000173821 24660000263922 24660000273843 24660000280169 24660000318870 24660000785209 | **REPALLE** - 24660000148799 | **SUJATHA NAGAR-ONGOLE** - 24660000156484 | **TADEPALLIGUDEM** - 24660000300044 | **TADPATRI** - 24660000270688 | **TIRUPATI - RC ROAD** - 24660000261995 | **TUNI** - 24660000175427 24660000179060 24660000275329 24660000292766 | **VIJAYAWADA BRANCH** - 24660000172063 24660000238710 24660000287476 | **VINUKONDA** - 24660000164718 24660000225574 | **VISAKHAPATNAM** - 24660000141332 24660000248961 | **VIZIANAGARAM** - 24660000185928 24660000186156 24660000245356 24660000279202 | **VKOTA** - 24660000130703 24660000194281 24660000221952 24660000287126 | **YEMMIGANUR** - 24660000268893 24660000297797 24660000299364 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.


Sd/-
Manager
AU Small Finance Bank Limited

## కపిలతీర్థంలో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి
# హోమం ప్రారంభం



తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి హోమం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు పూజ, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు హోమం, సహస్రనామార్చన, విశేష దీపారాధన చేపట్టనున్నారు. కాగా, నవంబరు 6, 7వ తేదీల్లో కూడా శ్రీ సుబ్రమణ్యస్వామివారి హోమం జరుగనుంది. ఇందులో భాగంగా నవంబరు 7న సాయంత్రం 5.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్లకు
# జీబీఆర్ హేచరీస్ విరాళం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అన్న క్యాంటీన్లకు హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గడ్డం బుచ్చారావు రూ.50 లక్షల విరాళం అందించారు. సీఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి బుచ్చారావు రూ.50 లక్షల చెక్కు అందించారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న సంకల్పానికి మద్ధతుగా నిలుస్తూ విరాళం అందించినందుకు బుచ్చారావును సీఎం చంద్రబాబు అభినందించారు.

## త్వరలో సోషల్ మీడియా
# పోలీస్ స్టేషన్‌లు

- హోం మంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మహిళలు, చిన్న పిల్లలపై ఆఘాయిత్యాలు పెరుగుతున్నాయని హోం మంత్రి అనిత తెలిపారు. పోలీసులకు దొరకకుండా నేరస్థులు తప్పించుకుంటున్నారని చెప్పారు. తమ ముందు చాలా టాస్ లు ఉన్నాయని, శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. ప్రతి జిల్లాలోనూ సోషల్ మీడియా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వివరించారు. ఆర్థిక, రాజకీయ, గంజాయి ముసుగులో అనేక ఉన్మాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.

# 9న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 9న శనివారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. నవంబరు 8న శుక్రవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు:** నవంబరు 8న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. నవంబరు 9న పుష్పయాగం రోజున కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# దేవాలయాల్లో అర్చకులకు కనీస వేతనం పెంపు

● అర్చకులకు 15 వేల రూపాయల వేతనం చెల్లించాలని సీఎం నిర్ణయం



అమరావతి : రాష్ట్రంలో 50 వేలకు పైగా ఆదాయం ఉన్న దేవాలయాల్లో అర్చకులకు కనీస వేతనం పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఆయా దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు 15 వేల రూపాయల వేతనం చెల్లించాలని సీఎం నిర్ణయించారని మంత్రి తెలిపారు. ఈ పెంపు కారణంగా ప్రభుత్వానికి 10 కోట్ల రూపాయల మేర అదనపు భారం పడనుంది. ఇందులో కొంత భాగాన్ని సీజీఎఫ్ నిధుల నుంచి చెల్లింపులు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ పెంపుతో పాటు మొత్తం లబ్ది పొందే అర్చకుల సంఖ్య 3,203గా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో బ్రాహ్మణులు, అర్చకులు, వేద పండితులు, వేదాధ్యయనం చేసే విద్యార్థులకు నిరుద్యోగ భృతి ద్వారా ప్రభుత్వం మేలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై
# మందకృష్ణ మాదిగ ఫైర్

● పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టిన మందకృష్ణ మాదిగ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏమైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తేవాలే గాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అలాల బహిరంగంగా మాట్లాడకూడదని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎన్నికలకు ముందే జనసేన పార్టీనీ తప్పు పట్టినట్లుగా ఆయన గుర్తు చూశారు. సామాజిక న్యాయమన్న పవన్ కళ్యాణ్ మాదిగలకు ఏ విధంగా న్యాయం చేశారని ప్రశ్నించారు.

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **12.11.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 18.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం: 22-4-23, లాలాపేట్, పాత బస్ స్టాండ్, నక్షత్ర ఫ్యాషన్స్ పక్కన, గుంటూర్-522003 (గుంటూర్ జిల్లా) (3489)**

అమరావతి(AP)(4548)- MDD- 121, MHL- 447, బాపట్ల(0701)- SRS- 40, 256, చెరుకుపల్లి(AP)(3353)- SRS- 383, 384, 401, 428, 429, దాచేపల్లి(AP)(4640)- MDL- 108, గుంటూరు-అమరావతి రోడ్(3650)- MHL- 575, SRS- 167, 254, గుంటూరు-బ్రిందవన్ గార్డెన్స్(4063)- SRS- 133, TWS- 4, గుంటూరు-కొత్తపేట్(3398)- MAL- 5595, గుంటూరు-నెహ్రూ నగర్(AP)(3998)- MHL- 380, 382, గుంటూరు(0526)- MSL- 43841, MHL- 98, గుంటూరు-పట్టాభిపురం(2014)- MAL- 5006, 5217, 5222, SRS- 66, కారెంపూడి(AP)(5104)- MAL- 427, 549, 618, క్రోసూర్(AP)(5093)- MAL- 506, 507, MSL- 478, SRS- 8, 14, 16, 51, MDL- 66, మాచెర్ల(AP)(3561)- SRS- 256, 138, 230, 255, మంగళగిరి(AP)(2366)- MHL- 599, నరసరావుపేట(0734)- MAL- 5120, 5341, SRS- 4, 240, ప్రతిపాడు(AP)(2654)- MSL- 15623, 16034, పొన్నూర్(0816)- SRS- 113, 181, MDL- 411, రేపల్లె(AP)(1819)- MHL- 100, సత్తెనపల్లి(0714)- MSL- 19482, ZIP- 57, MDC- 1, తెనాలి - ప్రకాశం రోడ్(1801)- MDD- 78, తెనాలి(0528)- MSL- 28302, MDL- 501, TTB- 97, SBS- 37,

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అమరావతి(AP)(4548)- MSL- 7794, 7901, గుంటూరు-కొత్తపేట్(3398)- MSL- 15206, 15252, 15253, గుంటూరు(0526)- MSL- 47107, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(0637)- MSL- 35909, మంగళ దాస్ నగర్(AP)(5092)- MHL- 1362, నరసరావుపేట-పల్నాడు బస్టాండ్(2670)- MSL- 14135,

**2వ వేలం తేదీ : 18.11.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 56-11-4, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, బందర్ రోడ్, విజయవాడ-పటమట, కృష్ణా-520010 (కృష్ణా జిల్లా) (9017)**

అవనిగడ్డ(AP)(2511)- MAL- 3255, 3812, SRS- 74, చల్లపల్లి(1994)- MSL- 18259, SRS- 101, గుంటూరు-కోరేటిపాడు మార్కెట్ సెంటర్(1584)- MDD- 76, SRS- 57, 98, TTB- 309,

గమనిక:- వేలం వేసే తేదీ (12.11.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

**Place : గుంటూరు**
**Date : 05.11.2024**

**For Muthoot Finance,**
**M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,**
**Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62**

సూర్య
విజయవాడ
బుధవారం
6 నవంబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

# భారత్‌ను కబలి స్తున్న క్యాన్సర్ భూతం

శరీరంలోని ఏదైనా ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరగడం, ఇతర కణజాలాలకు వ్యాపించడం కారణంగా ఆయా భాగాల్లో గడ్డలు లేదా రాచ పుండు ఏర్పడడాన్ని క్యాన్సర్ వ్యాధిగా పిలుస్తారు. అతి ప్రమాదకర, ప్రాణాంతక క్యాన్సర్‌కు సరైన చికిత్స లేదు. తొలి దశలో గుర్తించడం వల్ల చికిత్సతో నయం చేయవచ్చు. క్యాన్సర్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడమే మన చేతుల్లో ఉందని గమనించాలి. క్యాన్సర్ పట్ల పూర్తి అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సా మార్గాలు, తెలి దశలో గుర్తించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 07 నవంబర్ రోజున "జాతీయ క్యాన్సర్ అవగాహన దినం (నేషనల్ క్యాన్సర్ అవేర్‌నెస్ డే)"ను 2014 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది.

కాన్సర్ చికిత్సలో వినియోగపడే రేడియేషన్ థెరపీకి అవసరమైన రేడియం, పొలోనియం రేడియోధార్మిక మూలకాలను కనుగొన్ననోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ క్యూరీ జన్మదినం సందర్భంగా 07 నవంబర్ రోజున క్యాన్సర్ అవగాహన దినంగా పాటిస్తున్నాం. వందకు పైగా క్యాన్సర్ రకాలున్నాయి. వీటిలో రొమ్ము, నోటి, గర్భాశయ, ఊపిరితిత్తుల, క్లోమ, ప్రోస్టేట్, ఎముకలు, రక్తం లాంటి అవయవాల క్యాన్సర్లు ప్రధానమైనవి. క్యాన్సర్లలో కార్సినోమా (చర్మ, రొమ్ము, క్లోమ, ఇతర గ్రంథులకు), సర్కోమా (రక్తనాళాల, ఎముకల, కండరాల), మెలనోమా (చర్మ, పిగ్మెంట్), లింఫోమా (లింఫోసైట్స్), ల్యుకేమియా (రక్తం) అనబడే వర్గాలు ఉన్నాయి. క్యాన్సర్లలో క్లోమ లేదా పాంక్రియాటిక్ క్యాన్సర్ అతి ప్రమాదకరమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో ప్రతి రోజు 1,300 మంది క్యాన్సర్ బారినపడి మరణిస్తున్నారు. మన దేశ పురుషఊపిరితిత్తుల క్యాన్సర్, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌లు ప్రాణాంతకంగా మారుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా అసంక్రమిత వ్యాధులతో 71 శాతం మరణాలు నమోదు కాగా భారత్‌లో మాత్రం 63 శాతం మరణాలు సంభవిస్తుండగా, ఇందులో 9 శాతం మరణాలు క్యాన్సర్ వల్లనే నమోదు అవుతున్నాయి. 1975లో భారత ప్రభుత్వం ప్రారంభించిన "జాతీయ క్యాన్సర్ నియంత్రణ ప్రోగ్రామ్" ద్వారా క్యాన్సర్‌కు వైద్య సదుపాయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పడం, 1984-85 నుంచి నివారణ చర్యలు/తొలి దశలో గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, హంగేరి, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఐర్లాండ్, అమెరికా లాంటి దేశాల్లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నట్లు తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం గరిష్టంగా 8.17 శాతం క్యాన్సర్ పేగులు భారత్‌లోనే ఉన్నట్లు పేర్కొనబడింది. భారత్‌లో 2.25 మిలియన్ల క్యాన్సర్ రోగులు ఉండగా, ప్రతి ఏట 1.1 మిలియన్ల కొత్త కేసులు బయట పడుతుండడం ప్రమాదకర హెచ్చరికగా భావించాలి. మన దేశంలో ప్రతి 8 నిమిషాలకు ఒక గర్భాశయ క్యాన్సర్ రోగి మరణిస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. క్యాన్సర్ కేసుల్లో 66 శాతం వరకు ముదిరిన తర్వాతనే బయట పడడంతో ఆ రోగులను కాపాడడం కష్టం అవుతున్నది. భారతీయుల్లో ప్రతి 10 మందిలో ఒక్కరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒక్కరు క్యాన్యర్ వ్యాధితో మరణిస్తున్నారని తెలుస్తున్నది. పొగాకు ఉత్పత్తుల దురలవాట్లతో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడంతో పాటు భారతీయ మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తున్నాయి. వీటికి కోడు ఆల్కహాల్, మాదకద్రవ్యాలు, ఆహారలేమి, పోషకాహారలోపం, కాలుష్యం లాంటి కారణాలు కూడా క్యాన్సర్‌కు ఆజ్యం పోస్తున్నాయి.

క్యాన్సర్ వ్యాధికి ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా తొలి దశలో గుర్తించడం కష్టంగా తోస్తున్నది. క్యాన్సర్ రోగ లక్షణాల్లో విరోచనాలు, దగ్గు, చర్మంపై మచ్చలు, ఉమ్మితే రక్తం పడడం, రక్తహీనత, రొమ్ములో గడ్డలు, మూత్ర సంబంధ మార్పులు, మలంలో రక్తం పడడం, బీజాల్లో గడ్డలు లాంటివి పేర్కొబడినవి. భారతంలో దాదాపు 50 శాతం క్యాన్సర్ కేసుల్లో రొమ్ము, గర్భాశయ, ఊపిరితిత్తుల, జీర్ణకోశ, పెద్ద పేగు క్యాన్సర్లు బయట పడుతున్నాయి. క్యాన్సర్ ప్రధాన చికిత్సల్లో ఇమ్యునోథెరపీ, రేడియోషన్ థెరపీ, కీమోథెరపీ, హార్మోన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ మార్పిడి, శస్త్ర చికిత్స, ప్రిసీషన్ మెజిసిన్ లాంటివి బహుళ ప్రచారంలో ఉన్నాయి. శరీర బరువు నియంత్రణ, పోషకాహారం, శారీరక శ్రమ, టీకాలు, క్రమం తప్పకుండా చెక్‌అప్‌లు, తీవ్రమైన ఎండ పడకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు క్యాన్సర్ రోగం బారినపడకుండా అడ్డుకుంటాయి.

శరీరంలోని ఏ భాగంలోనైనా గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి అని గమనించాలి. క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడం, జీవనశైలిని మార్చుకోవడం లాంటి చర్యలతో క్యాన్సర్‌ను తిప్పికొట్టి క్యాన్సర్ లేని ప్రపంచాన్ని నిర్మించే ప్రయత్నాలు చేద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఫిన్‌టెక్ ఈవెంట్!

- కొత్త రాష్ట్రంలో జీరో నుండి ఐటి పరిశ్రమను అభివృద్ధి చేయాలి
- అభివృద్ధి లేని చోట ఐటి పరిశ్రమలు ఏర్పాటు కావాలి
- ఐటీ తో యువతకి పెద్ద ఎత్తున ఉద్యోగ,ఉపాధికి పునాదులు
- విశాఖలో ఫిన్ టెక్ వ్యాలీ ఏర్పాటు తో ఐటి ముందడుగు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమలకు ఆహ్వానం



వాసిరెడ్డి విజయ్ కుమార్
9848647456

ఐటీ రంగమంటే నే అభివృద్ధికి,ఉద్యోగాల కల్పనకు మారుపేరు. దృఢమైన కార్యాచరణతో ఐటీ రంగం అభివృద్ధికి గత తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసింది. ఐటీ రంగాన్ని విస్తృత పరిచి యువతకి పెద్ద ఎత్తున ఉద్యోగ,ఉపాధికి పునాదులు వేశారు. రాష్ట్ర విభజన కారణంగా ఐటి పరిశ్రమ మొత్తం హైదరాబాద్ లోఉండిపోయింది. దీంతో కొత్త రాష్ట్రంలో జీరో నుండి ఐటి పరిశ్రమను అభివృద్ధి చేయాల్సి వచ్చింది. ఐటికి ఉన్న ప్రాధాన్యతని, అవసరాన్ని గుర్తించిన అప్పటి సిఎం చంద్రబాబు విద్యావంతుడు, ఐటి రంగంపై అవగాహన ఉన్న లోకేశ్ ను ఐటి మంత్రిగా నియమించారు. తనకి అప్పగించిన బాధ్యతను చాలా కష్టమైనదిగా గుర్తించిన లోకేశ్ ఆ కష్టంలోనే ఆనందాన్ని వెతుకుతూ ఐటి రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఏపీలో చిన్న,చిన్న ఐటి యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ పెద్ద ఐటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు తక్కువని అందరూ భావిం చారు. అటువంటి పరిస్థితుల్లో ఎలాంటి అభివృద్ధి లేని చోట ఐటి పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు ఐటి మంత్రి లోకేశ్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారు.ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా సాధారణ ఐటి కంపెనీలే గాకుండా ఫిన్ టెక్, బిగ్ డేటా,అనలటిక్స్, ఇంటర్నేట్ ఆప్ దిగ్స్ ఇఓటి, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి సేవలు అందిస్తున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. విశాఖలో ఫిన్ టెక్ వ్యాలీని ఏర్పాటు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో పిన్ టెక్ రంగంలో పెట్టుబ డులు పెట్టలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల కారణంగా పలు పిన్ టెక్ సంస్థలు విశాఖకు ఎన్నో ఐటీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.

సింగపూర్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ అనేది సింగపూర్ ఎక్స్‌పోలో నవంబర్ 6-8, 2024లో షెడ్యూల్ చేయబడిన ప్రపంచంలోనే అతిపెద్ద ఫిన్‌టెక్ ఈవెంట్. మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, ఎలెవండి మరియు కాన్‌స్టెల్లార్ ద్వారా నిర్వహించబడిన సింగపూర్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ ఆర్థిక సాంకేతిక పురోగతిపై సహకరించడానికి పరిశ్రమల నాయకులు, విధాన రూపకర్తలు మరియు ఆవిష్కర్తలకు ప్రపంచ వేదికగా పనిచేస్తుంది. ఈ సంవత్సరం దృష్టి ఆర్థిక సేవలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్వాంటం కంప్యూటింగ్ యొక్క పరివర్తన పాత్రలను కలిగి ఉంది, అలాగే స్థిరమైన ఫైనాన్స్‌పై చర్చలు కూడా ఉన్నాయి. ఫెస్టివల్‌లో ఎగ్జిబిషన్‌లు, డైలాగ్‌లు మరియు పోటీలు ఉంటాయి, ఆర్థిక పర్యావరణ వ్యవస్థ యొక్క భవిష్యత్తును రూపొందించే కనెక్షన్‌లను ప్రోత్సహిస్తుంది.

### ఏఐ & క్వాంటం కోసం రోడ్‌మ్యాప్

బాధ్యతాయుతమైన సాంకేతికత:ఏఐమరియు క్వాంటం యొక్క బాధ్యతాయుతమైన అభివృద్ధి మరియు వినియోగానికి అవసరమైన గార్డ్‌రైల్‌లు,వ్యాపార సందర్భం మరియు అమలు: ఆర్థిక సేవలలో మరియు లోపల విలువ మరియు ప్రస్తుత విస్తరణలపై అంతర్దృష్టులు. సైబర్ రిస్క్: ఏఐ మరియు క్వాంటంలో పురోగతి సైబర్ ల్యాండ్‌స్కేప్‌ను ఎలా మారుస్తుంది మరియు కొత్త ప్రమాదాలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు. డిజిటల్ ఆస్తుల కోసం బ్లూప్రింట్స్కే,లింగ్ డిజిటల్ ఆస్తులు: స్టేబుల్‌కాయిన్‌లు, సిబిడిసి లు మరియు టోకెనైజ్డ్ డిపాజిట్‌లతో సహా డిజిటల్ ఆస్తులను స్కేల్ చేయడానికి మార్గాలు ఇంటర్‌ఆపెరాబిలిటీ: ప్రస్తుత మరియు వర్ధమాన ఆటగాళ్ల మధ్య సహకారాలు కొత్త అవకాశాలు మరియు విలువను ఎలా పెంచుతున్నాయి. నిబంధనలు: డేటా బదిలీలు, డిజిటల్ ఆస్తి లావాదేవీలు మరియు గోప్యతా రక్షణకు సంబంధించిన నిబంధనలు మరియు మార్గదర్శకాలు. డిజిటల్ ఆస్తుల కోసం బ్లూప్రింట్స్ స్కేలింగ్ డిజిటల్ ఆస్తులు: స్టేబుల్ కాయిన్‌లు, సిబిసిడిలు మరియు టోకెనైజ్డ్ డిపాజిట్‌లతో సహా డిజిటల్ ఆస్తులను స్కేల్ చేయడానికి మార్గాలు. ఇంటర్ ఆపెరాబిలిటీ: ప్రస్తుత మరియు వర్ధమాన ఆటగాళ్ల మధ్య సహకారా లు కొత్త అవకాశాలు మరియు విలువను ఎలా పెంచుతున్నాయి. నిబంధనలు: డేటా బదిలీలు, డిజిటల్ ఆస్తి లావాదేవీలు మరియు గోప్యతా రక్షణకు సంబంధించిన నిబంధనలు మరియు మార్గదర్శకాలు. తదుపరి తరం లావాదేవీలు. చెల్లింపుల స్థితి: ప్రపంచ చెల్లింపుల ల్యాండ్‌స్కేప్‌లో ప్రస్తుత ఖాళీలు మరియు అవకాశాలు సరిహద్దు చెల్లింపులకు రోడ్‌మ్యాప్: వేగవంతమైన, చౌకైన మరియు మరింత పారదర్శకమైన క్రాస్-బోర్డర్ చెల్లింపుల కోసం జి20 రోడ్ మ్యాప్‌ను నెరవేర్చడానికి విధాన రూపకర్తలు, నియంత్రకాలు, సాం కేతిక నిపుణులు మరియు ఆర్థిక సేవల నాయకులను సమలేఖనం చేయడం,చెల్లింపు ల్యాండ్‌స్కేప్‌లో ఆవిష్కరణలు: అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు కొత్త ప్రయోజనాలను ఎలా సృష్టిస్తున్నాయి మరియు వాస్తవ ప్రపంచ సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నాయనే దానిపై తాజా పరిణామాలు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ఐటీ హబ్బులు, ఇన్నోవేషన్ పార్కులు నిర్మిస్తున్నామని, ప్రపంచ స్థాయి సంస్థలకు ఏపీ ప్రాంతీయ కేంద్రంగా మారే అవకాశాలున్నాయని, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్ర క్చర్, డేటా సెంటర్ల ఏర్పాటుతో ఏపీకి ఎక్కువ అవకాశాలు లభిస్తాయని,పెట్టుబడి అనుకూల విధానాలు, భూమి, నీరు సమృద్ధిగా ఉందని,క్లౌడ్ సేవల్లో మైక్రోసాఫ్ట్ నాయకత్వంతో కలిసి వెళ్లాలని, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని. అగ్రిటెక్కు ఏఐ అనుసంధానంతో రాష్ట్ర సాగు రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ఉత్పాదకతను పెంచే సాగు విధానాలను అభివృద్ధి చేయాలని నిర్ణ యించింది ఏపీ ప్రభుత్వం. అందులో భాగంగానే విద్య,ఐటి మంత్రి నారా లోకేష్. అమెరికా పర్యటనలో భాగంగా శాన్ ఫ్రాన్సిస్కో లోని ఇండియాస్పోరా యుఎస్ ఇండియా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించడం, గూగుల్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి, సంస్థ సిఈవో, వైస్ ప్రెసిడెంట్ల ను కలిసి విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేయడం, యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహ కరించాలని, ఈ-గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని గ్లోబల్ టెక్ హబ్‌గా మారబోతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సేల్స్ ఫోర్స్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లలను కలిసి ఆంధ్రప్రదేశ్ స్టార్టప్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఏపీలో ఎఐ వర్సిటీ, డాటా సెంటర్లు రాబోతున్నాయని. పరిశ్రమలకు అవసరమైన ఎకో సిస్టమ్ సిద్ధం చేశామని పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూలమని,ఇదే సరైన సమయమని లోకేష్ వారికి వివరించారు.

# సమగ్ర కుల గణన చక్కటి అవకాశం

- కుల గణన సర్వే లో ఆరె కటికలు ఒకే కులం పేరుతో నమోదు కావాలి
- సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి అవకాశాల కోసం తప్పని సరి
- ఎంతో ప్రతిభ కలిగిన వారున్నా దక్కిన అవకాశాలు అరకొరే
- ప్రతి జిల్లాలలోనూ ఆరె కటికల జనాభా లక్షకు పైమాటే
- మరోతెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోనూ పెరుగుతున్న జనం



డాక్టర్.ఎస్. విజయ భాస్కర్.,
9290826988

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడ లేని విధంగా చేస్తున్న కుల గణన సర్వే లో ఆరె కటికలు అందరూ పాల్గొనాలని నాయకులు కోరుతున్నారు .తెలంగాణ రాష్ట్రం లో ఆరె కటికలు వెనుకబడిన కులాల ( బి.సి డి జాబితాలో సీరియల్ నెంబర్ 2 లో ఉన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి అవకాశాలు లేక పేదరికం లో కాలం గడుపుతూ ఆదుకోవాలని అధికార, ప్రతిపక్ష నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. ఎంతో ప్రతిభ కలిగిన వారు ఆరె కటిక లలో ఉన్న రాజకీయ అవకాశాలు రాకా, నామినేటెడ్ పదవులు దక్కక, చట్టసభలలో లేక ఆరె కటికల సమస్యలు పరిష్కారం కాకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.తెలంగాణ రాష్ట్రం లో ఆరె కటికలు దాదాపు పన్నెండు నుండి పదిహేను లక్షల వరకు ఉన్నారు.ప్రభుత్వ పరంగా గత ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గాని, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కానీ తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు కేవలం డెభై వేల మంది మాత్రమే ఉన్నారని చెబుతున్నారు. హైదరాబాద్ లోని గౌలిపుర,జియగూడ, బేగంబజార్, ఖైరతాబాద్, సికింద్రాబాద్,లాలపేట్, మల్కాజిగిరి, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మహబూబ్ నగర్, యాదాద్రి ఇంకా ప్రాంతాలలో ఒక్కొక్క దగ్గర లక్ష జనాభా పైననే ఉన్నారు .కటిక వాడ, కసాబ్ గల్లీ,చాక్నా వాడి,కటిక బస్తీ అంటూ ఆరె కటిక కులం పేరు మీదనే అనేక ప్రాంతాలు ఉన్నాయి. ప్రతిదగ్గర ఆరె కటికలు పెద్ద సంఖ్యలో ఉండి ప్రత్యేక సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పాటిస్తూ తరతరాలుగా బానిసత్వం లో జీవితాలను గడుపుతున్నారు. గతంలో సమైక్యాంధ్ర ప్రభుత్వం లో ఆంధ్ర ప్రదేశ్ ను పరిపాలించిన ముఖ్యమంత్రులకు, మంత్రులకు ఆరె కటిక కులం గురించి గానీ, ఆరె కటిక వృత్తి గురించి ఏ మాత్రం అవగాహన ఉండేది కాదు. అనేక మంది జాతీయ, రాష్ట్ర ఆరె కటిక నాయకులు గత ముఖ్యమంత్రుల దగ్గరకు వెళ్ళి తమకు చట్ట సభల్లో అవకాశం ఇవ్వాలని, నామినేటెడ్ పదవులను కేటాయించాలని,ఆరె కటికలకు ప్రత్యేక కార్పొరేషన్, ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని గతంలో ఆరె కటికలకు ప్రత్యేకంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు,హాస్టళ్లు తిరిగి ప్రారంభించాలని కోరినప్పుడు ఆరె కటికల వృత్తిని అడిగి మాంసం విక్రయించడం, మద్యం అమ్మడం అన్నప్పుడు ఆ మాంసం అమ్మడం వృత్తి సాహెబ్ లు చేస్తారని మద్యం విక్రయాలు గౌడ, ముదిరాజ్ మిగతా కులాల వారు చేస్తారు కదా అని ప్రశ్నించే వారు.దానికి కారణం ఆంధ్ర ప్రదేశ్ లో గానీ, రాయల సీమ లో గానీ ఆరె కటికల జనాభా చాలా తక్కువ.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలో ఆరె కటికలు మాంసం వృత్తి పై పూర్తిగా ఆధారపడి జీవనోపాధి కల్పించుకుని టున్నారు.తెలంగాణ రాష్ట్రం లోని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్రంలోని అందరూ మంత్రులకు, ప్రతిపక్ష పార్టీల నాయకులకు అందరికీ ఆరె కటిక కుల బంధువుల గురించి తెలుసు. గతంలో పార్లమెంటు సభ్యులు గా ఉండి ప్రస్తుత శాసనసభ సభ్యులు గా ఉన్న వివేక్ గారు అనేక సమావేశాలలో తాను ఆరె కటిక కుల బంధువుల వెంబడి కమేళా కు వెళ్లినట్లు చెప్పారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో పోరాటం లో ఆరె కటికలు తమ వృత్తి అయిన మాంసం దుకాణాలు మూసి వేసి పాల్గొన్నారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే ఆరె కటికల అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, నామినేటెడ్ పదవులు దక్కుతాయని, రాజకీయ భాగస్వామ్యం వస్తుందని ఆశతో ప్రత్యేకంగా పాల్గొని జైలు శిక్షలు అనుభవించడం వరంగల్ జిల్లాలో ఆరె కటిక యువకుడు ప్రాణాలు అర్పించడం చేసాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా ఆరె కటికల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం లభించలేదు.గతంలో ముఖ్యమంత్రి గా చేసిన కె.సి.ఆర్ గారు నిజామాబాద్ జిల్లా బాల్కొండ సమావేశంలో ప్రసంగిస్తూ ఆరె కటికలను బి.సి.డి జాబితా నుండి ఎస్.సి.జాబితాలో మారుస్తామని,ఆరె కటికలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని చట్టసభలలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత అసలు పట్టించుకోకుండా ఆరె కటిక నాయకులకు కలవకుండా గత మంత్రులకు, శాసన సభ,శాసన మండలి సభ్యులకే కలవకుండా గడీ ల పాలన సాగించారని ఆందోళనను ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, రేవంత్ సర్కార్ బి.సి ల సమస్యలను పరిష్కరిస్తుడడం ఆరె కటిక కులం గురించి ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా, ఉపాధి విషయాల గురించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మంచి అవగాహన ఉండడం తో తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు రేవంత్ సర్కార్ ఆదుకుంటుందనే నమ్మకంతో ఉన్నారు.

ఆరె కటికలకు తెలంగాణ రాష్ట్ర గజిట్ లో కటిక/ ఆరె కటిక/ ఆరె సూర్య వంశీ అని పేర్లు ఉన్నాయి.ఆరె కటికలను కటిక,ఆరె కటిక,సూర్యవంశీ,సారొళ్ళు అని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో పిలవడం కొంత మంది కటిక అనగానే సినిమా లలో, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లలో కనికరం లేని వాడిగా చెప్తుండడం,చూపిస్తుండడంతో ఆరె కటిక కులం వారు కులం పేరు చెప్పుకోవడానికి మోహమాట పడుతూ మరాఠీ అనో,దారు వాలె అనో లేక కులం పేరు చెప్పుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు.

ఆరె కటికల కుల వృత్తులైన మాంసం విక్రయించడం, మద్యం అమ్మడం రెండు కూడా అన్ని కులాల వారు చేస్తుండడంతో ఆరె కటికలకు ప్రత్యేక మైన వృత్తి అంటూ లేకుండా పోయింది.

ఉత్తరాది 18 రాష్ట్రాలలో ఆరె కటికలు ఎస్.సి.జాబితాలో ఉండి కేంద్ర, రాష్ట్ర మంత్రులు కావడం ఉన్నతోన్నత అధికారులు ( ఐ.ఎ.ఎస్ .,ఐ.పి.ఎస్ , (గ్రూప్ 1)కావడం జరుగుతుంది.మిగితా నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం లో స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడిచినా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరె కటికలకు కనీసం పోటీ చేయడానికి అవకాశం ఇవ్వడం లేదు.ఇచ్చిన గలవని సీట్లు మైనారిటీస్ ప్రాంతాలలో సీట్లు కేటాయించి గెలవడం లేదనే నింద ను వేస్తూ ఆర్థికంగా, మానసిక క్షోభకు గురి చేస్తున్నారు.ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఐ.ఎ.ఎస్.,ఐ.పి.ఎస్ కాలేక పోయారని ఆరె కటికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ, తెలంగాణ బీసీ కమీషన్ గానీ ఆరె కటికల వెనుక బాటు తనాన్ని గుర్తించి ఆరె కటికలను బి.సి.డి.జాబితా నుండి బి.సి.ఏ జాబితాలో చేర్చాలని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో ఆరె కటికలకు ఎస్.సి జాబితాలో చేర్చాలని ఎన్నో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న స్వప్నం నెరవేరుతుందని ఆశతో ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి, కుల గణన సర్వే లో అందరూ ఆరె కటిక ఒక్కటే పేరుతో నమోదు చేయించుకోవాలని ఆరె కటిక నాయకులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరిట,

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించడం, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తుండడం, ఆర్థిక భారం లేని సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,ఇతర మంత్రులు పదే పదే చెప్తుండడంతో ఆరె కటికలను బి.సి.డి నుండి బి.సి.ఎ లోకి మార్చుటకు ఎలాంటి ఆర్థిక భారం పడని సమస్యని సునాయాసంగా పరిష్కరించి ఆరె కటికలకు న్యాయం చేయాలని కోరుతున్నారు .

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి నవంబర్ 30 వరకు సమగ్ర సర్వే కుల గణన సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి విషయాలను అన్ని కులాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యం గా బీసీ లోని అట్టడుగు కులాలు వెనుక బడిన కులాలలో ఇంకా వెనుక బడిన కులాలకు సమగ్ర కుల గణన సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశాభావంతో బీసీ సంఘాలు, కుల సంఘాలు భావిస్తున్నారు.

చక్కటి అవకాశం వినియోగించుకొని అందరూ ఒకే పేరుతో నమోదు చేసుకోవాలని వివిధ కుల సంఘాల నాయకులు అవగాహన కల్పిస్తున్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలని బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు కోరుతున్నారు.బీసీ కుల గణన గురించి డెడికేటెడ్ కమీషన్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం గా బీసీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ భారత్ లో ఆకలి అరుపులు

స్వాతంత్ర్య భారతదేశంలోఇవాల్టికి తిండి సమస్య (ఆహారం) ఉందంటే అతిశయోక్తి కాదు.తినడానికి తిండిలేక, తాగేందుకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు చాలా మంది ఉన్నారు. దేశంలో 19 కోట్ల మందికి పైగా తిండిలేక ఉన్నట్లు జాతీయ ఆరోగ్య నివేదిక తెలిపింది. ఒక వైపు ఉత్పత్తి, సమర్థ్యం పెరిగినప్పటికీ పేదలు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో, ఆకలిచావులు ఎందుకు పెరుగుతున్నాయో అంటే సమాధానం మాత్రం దొరకడం లేదు. ప్రజాస్వామ్యం లో ప్రజలకు ముఖ్యంగా కావాల్సినవి కూడు, గూడు, గుడ్డ. మరి ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నట్లే. జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని అమలు చేయాల్సిందే అని గతంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపచం ఆకలి సూచీలో భారత్ ర్యాంక్ చూస్తే ఘోరంగా పడిపోతోంది. ప్రస్తుతం ఉన్న ఆహారం, వస్త్రాలను వదలుకునే పరిస్థితి వస్తోంది. 2014 లో 55వ స్థానం, 2024కి వచ్చేసరికి 105 స్థానానికి పడిపోయింది. పొరుగు దేశాల కంటే దీన స్థితిలో ఉన్నాం. మన ప్రకృతి, వనరులను సరిగా ఉపయోగించుకోలేని దుస్థితిలో ఉన్నాం.

దేశంలో భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలతో సమాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పట్టెడన్నం కోసం బాధ్యుల సంఖ్య పెరిగిపోతోంది. మరి మనం ఎవరిని నిందించాలి, నిలదీయాలి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(A) ప్రకారం పౌరులందరికీ నాణ్యమైన తిండిని అందించాల్సినవసరం ప్రభుత్వాలపై ఉంది. ప్రస్తుతం దేశంలో ఆహార సమస్య లేదంటున్నాయి. మరి ఆకలి చావుల సంఖ్య ఉండ కూడదు కదా..? ప్రపంచ ఆహార సూచిక (GHI) ఫోకస్ చేయాల్సిన అంశాలను తెలిపింది. ఈ ఏడాది నివేదికలో భారత్ స్కోర్ 27.3 ఉందంటే ఆకలి తీవ్రత ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది. ఇదే కాదు పౌష్టికా హార లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగినట్లు నివేదిక చెబుతోంది.

దేశంలో ఆహార భద్రత ఉందని, ఇతర దేశాలకు ఉత్పత్తి చేసే స్థాయిలో ఉన్నామని మొన్నటి సమావేశంలో ప్రధాని మోదీ ఊదరగొట్టారు. నివేదికలు చూస్తే మాత్రం మరో రకంగా ఎందుకుంటున్నాయి. దేశంలో భారీగా పౌష్టికాహార బాధితులు ఉన్నారంటే దానికి ప్రధాన కారణం పేదరికమే. కానీ ప్రధాని మాత్రం పేదరికం తగ్గిందని చెప్పుకుంటున్నారు. ఇవాళ దేశంలో ప్రతి ఇద్దరిలో ఒక మహిళ రక్తహీనతతో బాధపడున్నది. అది కూడా పేదల వర్గానికి చెందిన వారే. ఇదే పరిస్థితి కొనసాగితే 2025 నాటికి ఐరాస విధించిన పౌష్టికాహార లక్ష్యాలను, 2030 సుస్థిర అభివృద్ధికి చేరుకోవడం సవాలుగానే ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేదలపై దృష్టిపెట్టి పౌష్టికా హారాన్ని పేదలకు దగ్గర చేసే ప్రయత్నాలు చేయాలి. వ్యవసాయం, ఆహార భద్రతపై మరిన్ని చర్యలు చేపట్టి.. ఆకలి చావులు లేకుండా, ఆహార సమస్య లేని దేశంగా మార్చే ప్రయత్నం చేయాలి

పట్ట. హరిప్రసాద్
8790843009

# బిజినెస్

## భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



**సెన్సెక్స్ 694, నిఫ్టీ 217 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు తర్వాత బలంగా పుంజుకొన్నాయి. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర రాణించగా.. నిఫ్టీ 24,200 ఎగువన ముగిసింది. మెటల్, ఫైనాన్షియల్, బ్యాంకింగ్, ఆటో స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో నిన్నటి భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి.

సెన్సెక్స్ ఉదయం 78,542.16 పాయింట్ల (క్రితం ముగింపు 78,782.24) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,296.70 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు కారణంగా పైకి ఎగబాకింది. చివరికి 694.39 పాయింట్ల లాభంతో 79,476.63 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 217 పాయింట్లు లాభపడి 24,213.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.11 వద్ద ఫ్లాట్గా ముగిసింది.

సెన్సెక్స్లో జేఎస్డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్టెల్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.53 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2747 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## తాడేపల్లిగూడెంలోరిలయన్స్ ట్రెండ్స్ ప్రారంభం




దేశంలో అతి పెద్ద మరియు వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ ు యాక్సెసరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ తాడేపల్లిగూడెంలో తమ నూతన స్టోర్ ని ప్రారంభించింది. గూడెం ప్రాంతపు వినియోగదారులు అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సెసరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద రూ.3499 షాపింగ్ చేస్తే రూ.249 కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు.

## స్మార్ట్ ఫోన్ మార్కెట్లో అగ్రస్థానం సామ్సంగ్దే



గురుగ్రామ్ : కౌంటర్పా యింట్ రీసెర్చ్ విడుదల చేసిన తాజా డాటా ప్రకా రం, 2024లో వరుసగా మూడవ త్రైమాసికంలో భారతదేశంలో విలువ ప్రకారం సామ్సంగ్ నంబర్ 1 స్మార్ట్ఫోన్ బ్రాండ్గా నిలిచింది. 2024 సంవత్సరం మూడవ త్రైమాసికంలో , భార తీయ స్మార్ట్ఫోన్ మార్కెట్ సామ్సంగ్ నేతృత్వంలో అత్యధిక విలువను సాధించింది, పరి శోధనా సంస్థ తెలిపిన ప్రకారం 23% మార్కెట్ వాటాను సామ్సంగ్ కలిగి ఉంది.

"ఆకట్టుకునే ఈఎంఐ ఆఫర్లు మరియు ట్రేడ్-ఇన్ల మద్దతు మరియు ప్రీమియమైజేషన్ ట్రెండ్తో మార్కెట్ ఎక్కువగా విలువ వృద్ధి వైపు మళ్లుతోంది. సామ్సంగ్ ప్రస్తుతం మార్కెట్లో 23% వాటాతో అగ్రస్థానంలో ఉంది, దాని ఫ్లాగ్షిప్ గెలాక్సీ ఎస్ సిరీస్కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మరియు దాని విలువ-ఆధారిత పోర్ట్ఫోలియోను మెరుగుపరచడం ద్వారా దాని స్థానాన్ని నిలబెట్టుకుంటుంది. తన మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేసేందుకు, సామ్సంగ్ గెలాక్సీ ఏఐ ఫీచర్లను ' ఏ ' సిరీస్లోని మధ్య-శ్రేణి మరియు సరసమైన ప్రీమియం మోడల్లలోకి అనుసంధానం చేస్తోంది, అధిక ధరల విభాగాలకు మారేలా వినియోగదారులను ప్రోత్సహిస్తోంది, "అని సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ ప్రాచీర్ సింగ్ చెప్పారు.

మూడవ త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్, 2024) విలువ వృద్ధి ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపదికన 12% పెరిగి ఒకే త్రైమాసికంలో ఆల్-టైమ్ రికార్డు చేరుకుందని కౌంటర్ పాయింట్ తెలిపింది. వాల్యూమ్ పరంగా, స్మార్ట్ఫోన్ మార్కెట్ ఇయర్ ఆన్ ఇయర్ 3% వృద్ధి చెందిందని కౌంటర్ పాయింట్ తెలిపింది.

## ఐటిసి ఇంటర్ రోబాంగ్ - 2024



న్యూఢిల్లీః ఐటిసి తన ఫ్లాగ్షిప్ క్యాంపస్ ఎంగేజ్మెంట్ ఇనిషియేటివ్ ఇంటర్రోబాంగ్ యొక్క 14వ సీజన్ యొక్క గొప్ప ముగింపును ప్రకటించింది. ఐటిసి ఆన్ క్యాంపస్, పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఒక ప్రత్యేకమైన మరియు ప్రసిద్ధ కార్యక్రమం. ఈ సీజన్లో భారతదేశంలోని 18 ప్రీమియర్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్లలోని 1000 కంటే ఎక్కువ విద్యార్థి బృందాల నుండి 4,600 కంటే ఎక్కువ మంది విద్యార్థులు 550కి పైగా వినూత్న ఆలోచనలను రూపొందించారు. ఇంత పెద్ద ఎత్తున మరియు స్పాంటేనియస్ క్యాంపస్ భాగస్వామ్యంతో, ఈ సంవత్సరం ఇంటర్రోబాంగ్ మునుపటి సంచికల యొక్క అద్భుతమైన విజయాన్ని ఆధారం చేసుకుని, దాని ప్రభావం మరియు రీచ్ను మెరుగు పరుస్తుంది అనే దాని వాగ్దానానికి అనుగుణంగా జీవించింది.

"మేము ఇంటర్రోబాంగ్ యొక్క చాలా ఉత్తేజకరమైన ఎడిషన్ని కలిగి ఉన్నాము. ఈ సంవత్సరం, ఇది దేశవ్యాప్తంగా ఐటిసి మరియు ప్రీమియర్ మేనేజ్మెంట్ పాఠశాలల మధ్య కీలకమైన వారధిగా కొనసాగుతోంది, "అని ఐటిసి లిమిటెడ్ కార్పొరేట్ హ్యూమన్ రిసోర్సెస్ హెడ్ అమితవ్ ముఖర్జీ అన్నారు. "ప్రోగ్రామ్ విద్యార్థులను పెట్టె వెలుపల ఆలోచించేలా ప్రేరేపించడమే కాకుండా సంక్లిష్టమైన వ్యాపార సవాళ్లను పరిష్కరించడానికి నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని వారికి అందిస్తుంది. సృజనాత్మకత, సహకారం మరియు ప్రభావవంతమైన ఆలోచనలతో నిండిన %×%ఐటిసి ఇంటర్రోబాంగ్ ఈ సీజన్కు అఖండమైన ప్రతిస్పందనను చూసినందుకు మేము సంతోషిస్తున్నాము, "అన్నారాయన.

## నేపాల్లో హయత్ రీజెన్సీ లుంబినీ



చికాగో - హయత్ హోటల్స్ కార్పొరేషన్ హయత్ రీజెన్సీ లుంబినీ కోసం గోలియన్ గ్రూప్ లిమిటెడ్లో భాగమైన వేదా హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్తో హయత్ అనుబంధ సంస్థ నిర్వహణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాపర్టీ నేపాల్లోని నాల్గవ హయత్ బ్రాండెడ్ హోటల్ అవుతుంది, ఇది నైరుతి ఆసియా కోసం హయత్ యొక్క ప్రతిష్టాత్మక వృద్ధి ప్రణాళికలలో మార్కెట్ యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుంది. సుందరమైన డానో నది ఒడ్డున నెలకొని ఉన్న ఈ ప్రాపర్టీ, అధికంగా సందర్శించే తీర్థయాత్ర గమ్యస్థానం, మాయాదేవి ఆలయం, అలాగే ఇతర ప్రధాన ఆకర్షణల నుండి తక్కువ డ్రైవింగ్ దూరంలో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది గౌతమ బుద్ధ అంతర్జాతీయ విమానాశ్రయం, బుట్వాల్ నగరం మరియు నేపాల్-భారత సరిహద్దుకు సమీపంలో ఉంటుంది, ఇది ప్రపంచ వ్యాపార మరియు విశ్రాంతి ప్రయాణీకులకు అతుకులు లేని యాక్సెస్ను అందిస్తుంది. హయత్ రీజెన్సీ లుంబినీ 2028 నాటికి తెరవబడుతుంది."లుంబినీలో మొట్టమొదటి హయత్ రీజెన్సీ బ్రాండెడ్ హోటల్ను ప్రారంభించేందుకు హయత్తో మా సహకారాన్ని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము" అని గోల్యాన్ గ్రూప్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అక్షయ్ గోల్యాన్ అన్నారు."హయత్ రీజెన్సీ లుంబినీ కోసం మా దృష్టి లుంబినీ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ మరియు ప్రచారం చేస్తూనే నేపాల్లో ఆతిథ్య అనుభవాన్ని పెంచే ప్రపంచ స్థాయి గమ్యస్థానాన్ని సృష్టించడం. ఈ హోటల్ ఈ ప్రాంతంలో ఒక మైలురాయిగా మారుతుందని మరియు నేపాల్ పర్యాటక పరిశ్రమకు కీలక సహకారిగా మారుతుందని మేము నమ్ముతున్నామన్నారు.

## భారత్బెంజ్కు 'వెల్-నోన్ ట్రేడ్ మార్క్' హెూదా



జర్మనీలోని డైమ్లెర్ ట్రక్ ఏజీ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (DICV)కు ప్రధాన బ్రాండ్ భారత్ బెంజ్ కాగా, భారతదేశంలోని ఇంటలెక్చువల్ ప్రాపర్టీ కార్యాలయం నుంచి 'వెల్-నోన్ ట్రేడ్మార్క్' హెూదాను అందుకుంది. ఈ భారత్ బెంజ్ అందుకున్న 'వెల్-నోన్ ట్రేడ్మార్క్' అనేది ప్రత్యేకమైన బ్రాండ్ విలువను సూచిస్తుంది. భారతీయ మార్కెట్లో ఒక ఐకానిక్ ప్లేయర్గా, తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటున్న భారత్బెంజ్ ఇప్పటికే వినియోగదారులు, సమాజం నుంచి విస్తృత గుర్తింపు దక్కించుకుంది.

దీని గురించి డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ సత్యకం ఆర్య మాట్లాడుతూ, "ఈ ప్రతిష్టాత్మ కమైన 'వెల్-నోన్ ట్రేడ్మార్క్' గుర్తింపును దక్కిం చు కోవడం మాకు ఎంతో గర్వకా రణమైన అంశం. యువ మరియు డైనమిక్ బ్రాండ్గా, భారత్బెంజ్ భార తీయ వాణిజ్య వాహనాల మార్కెట్పై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. మా బ్రాండ్ ప్రయాణాన్ని ప్రారం భిం చినప్పటి నుంచి, దక్కించుకున్న ప్రశంసలు, విని యోగదారులు, మాభాగస్వాములు మాపై ఉంచిన దృఢమైన నమ్మకానికి ఈ హెూదా అద్దంపడుతుంది. గత 12 ఏళ్లుగా, భారత్బెంజ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించింది. పనితీరు, ఆవిష్కరణల మరియు భద్రత పట్ల తిరుగులేని నిబద్ధతతో మార్కెట్లో దృఢమైన స్థానంలో ఉంది" అని వివరించారు. బ్రాండ్ భద్రతా నిబద్ధతను సత్యకంపునరుద్ఘాటిస్తూ, "నేడు,భారత్ బెంజ్ ఐరోపాతో సహా ప్రపంచ భద్రతా ప్రమాణాలకు పాటిస్తూ వస్తోంది.ప్రమాదం సంభవించినప్పుడు డ్రైవర్లకు మెరుగైన రక్షణను అందిస్తూ, భద్రత, విశ్వసనీ యతలకు భారతదేశంలో కొత్త కొలమానాలను ఏర్పాట ు చేసింది. భారతీయ మార్కెట్లో భద్రతపై మరింత అవగాహన పెంపొందించడం చాలా అవసరమని మేము విశ్వసిస్తున్నాము. ఈ అంశాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లడంలో మేము ముందంజలో ఉన్నందుకు గర్విస్తున్నాము" అని పేర్కొన్నారు.

## ఫోన్ పేతో భారత్ కనెక్ట్ భాగస్వామ్యం

జాతీయ పెన్షన్ సిస్టం కు కంట్రిబ్యూషన్లను తన వేదికపైన భారత్ కనెక్ట్ కింద కొత్త సేవింగ్స్ విభాగంగా ఆవిష్కరించామని ఫోన్పే నేడు ప్రకటించింది. ఈ ఆవిష్కరణ ద్వారా లక్షలాదిమంది యూజర్లకు ఫోన్పే ఇప్పుడు నిరంతరాయమైన, సురక్షితమైన, సులభమైన రీతిలో కంట్రిబ్యూషన్లను ఫోన్పే యాప్ ద్వారా వారి ఎన్పిఎస్ అకౌంట్ కు చేసే వీలు కల్పించింది.

వ్యక్తిగత పదవీ విరమణ ప్లానింగ్ కోసం సమర్థవంతమైన పన్ను ఆదా సాధనంగా ఎన్పిఎస్ నిలుస్తోంది. ఈ స్కీమ్ గణనీయమైన రీతిలో పన్నుఆదాను అందించడమే కాక, రిటైర్మెంట్ కార్పస్గా ఒక పెద్ద అమౌంట్ను అందుబాటులోకి తీసుకువస్తుంది. తద్వారా యూజర్లు తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితమైనదిగా చేసుకోవడంలో సహాయపడుతుంది. గతంలో, యూజర్లు తమ ఎన్పిఎస్ అకౌంట్లకు కంట్రిబ్యూషన్లను పిఎఫ్ఆర్డిఏ, ఎన్ఎస్డిఎల్, కామ్స్, కెఫిన్టెక్, బ్యాంక్ల ద్వారా మాత్రమే చేసేవారు. అయినప్పటికీ, ఈ ఫీచర్ ఆవిష్కరణ ద్వారా యూజర్లు సౌకర్యవంతంగా ఫోన్పే యాప్ను ఉపయోగించి కంట్రిబ్యూట్ చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇది డిజిటల్ పేమెంట్ల ప్రయోజనాలను సులభంగా అందుకుని మరిన్ని వర్గాలు ఈ మార్గాన పయనించేందుకు వీలు కల్పిస్తుంది.

ఈ ఆవిష్కరణ సందర్భంగా, ఎన్పిసిఎల్ భారత్ బిల్ పే లిమిటెడ్ సిఈఓనూపుర్ చతుర్వేది మాట్లాడుతూ, "ఎన్పిఎస్ విభాగాన్ని భారత్ కనెక్ట్ వేదికలో కలపడం ద్వారా, వ్యక్తులు తమ పదవీ విరమణ ప్లానింగ్ను సాఫీగా చేసుకునేలా తమ పెట్టుబడులను నిర్వహించడానికి వీలు కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగు కానుంది. ఈ ముందడుగు ద్వారా, ఫోన్పే యూజర్లు ఇప్పుడు యాప్ ద్వారా నేరుగా తమ ఎన్పిఎస్ అకౌంట్లకు ఎలాంటి గట్టి ప్రయత్నం చేయకనే కంట్రిబ్యూట్ చేయవచ్చు. ఈ చొరవ భారతదేశం నలుమూలలా ఉన్న పౌరులకు మరింత యాక్సెస్ లభింపజేసి, వారిని కలుపుకుని పోయేలా చేయాలన్న మా సంకల్పాన్ని మరింత దృఢంగా చేసింది" అని అన్నారు.


## పండుగ సీజన్లో హీరో మోటోకార్ప్ 16 లక్షల యూనిట్ల రిటైల్ అమ్మకాలు




దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో, హీరో మోటోకార్ప్ ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఉంది. 100 సిసి మార్కెట్ కంపెనీ ఆకట్టుకునే విక్రయాల రికార్డుకు ఘనమైన సహకారం అందించినప్పటికీ, 125సిసి మోటార్సైక్ విభాగం-ఎక్స్ట్రీమ్ 125 ఆర్తో-ప్రధాన వృద్ధి చోదకంగా ఉద్భవించింది.హీరో మోటోకార్ప్ ఎలక్ట్రిక్ వాహన బ్రాండ్, 11,600 రిటైల్ అమ్మకాలను సాధిం చడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. విడా నెట్వర్క్ యొక్క కొనసాగుతున్న విస్తరణ, హీరో ప్రీమియా మరియు హీరో 2.0 అవుట్లెట్లను ప్రభావి తం చేయడంతో పాటు, టాప్ 30 పట్టణాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సానుకూల ఫలితాలను అందిస్తోంది. రాబోయే పోర్ట్ఫోలియో విస్తరణ బ్రాండ్కు మరింత ఊపునిచ్చేలా రూపొందించబడింది. హీరో మోటోకార్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిరంజన్ గుప్తా, ,మాట్లాడుతూ, "వరుసగా రెండవ సంవత్సరం మేము మా అత్యధిక పండుగ రిటైల్ అమ్మకాలను సాధించాము, ఇది భారతదేశంలో ఇష్టపడే బ్రాండ్గా హీరో మోటోకార్ప్ యొక్క స్థానానికి నిదర్శనం. మా మిలియన్ల మంది వినియోగదారుల దృఢ విశ్వాసానికి మేము అభినందిస్తున్నాము. సెలవు సీజన్ రెండవ భాగంలో గ్రామీణ విక్రయాలు పట్టణ విక్రయాలను అధిగమించడంతో దేశంలోని చాలా భాగం బలమైన వృద్ధిని మరియు ఊపందుకుంది. మేము మిగిలిన సంవత్సరంలో ఆశాజనకంగా ఉన్నాము మరియు ఊపందుకోవడం కొనసాగుతుందని విశ్వసిస్తున్నామన్నారు.

## మనాలిలో మహీంద్రా వైట్ మెడోస్ వింటర్ మ్యాజిక్ క్లబ్

హిమాలయాల నడిబొడ్డున నెలకొని ఉన్న మనాలిలోని క్లబ్ మహీంద్రా వైట్ మెడోస్ కుటుంబాలు, జంటలు మరియు సాహస ఔత్సాహికుల కోసం ఒక అందమైన రిట్రీ ట్ను అందిస్తుంది. విస్మయపరిచే మంచుతో కప్పబడిన శిఖరాలు మరియు పచ్చని లోయలతో చుట్టుముట్టబడిన ఈ సుందరమైన హిల్ స్టేషన్ మరపురాని విశ్రాంతి మరియు ఉత్సాహాన్ని మిళితం చేస్తుంది, ఇది వేగవంతమైన నగర జీవితం నుండి సంపూర్ణంగా తప్పించుకునేలా చేస్తుంది. మీరు ప్రశాంతత కోసం చూస్తున్నారా లేదా ఉత్కంఠభరితమైన సాహసం కోసం చూస్తున్నారా, మనాలి ప్రతి సీజన్లో ఏదో ఒక ప్రత్యేకతను అందిస్తుంది.



రిసార్ట్లో 58 సొగసైన డిజైన్ గదులు ఉన్నాయి, ఇందులో హెూటల్ యూనిట్లు స్టూడియో అపార్ట్మెంట్లు ఉన్నాయి. ప్రతి గది ఆధునిక సౌకర్యాలతో కూడిన కుటీర-శైలి అలంకరణ యొక్క మనోహరమైన సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తుంది, అన్నీ హిమాల యాల అద్భుతమైన నేపథ్యానికి వ్యతిరేకంగా సెట్ చేయబడ్డాయి. రిసార్ట్లో భోజనం చేయడం ప్రతి రుచికి సరిపోయే ఎంపికలతో కూడిన పాక ఆనందం. బహుళ వంట కాల రెస్టారెంట్, రెడ్ రూఫ్, రెయిన్బో ట్రౌట్, హిమాచలీ థాలీ, గుజరాతీ థాలీ వంటి వివిధ రకాల అంతర్జాతీయ మరియు స్థానిక వంటకాలను అందిస్తుంది, అయితే ఛాన్సలర్ మనాలి యొక్క అత్యంత ప్రసిద్ధ లాంజ్ బార్, శీఘ్ర కాటు లేదా సాధారణ భోజనం కోసం సరైన సెట్టింగ్ను అందిస్తుంది. ప్రతి శుక్రవారం, రిసార్ట్ సాంప్రదాయ హిమాచలి ధామ్ భోజనాన్ని నిర్వహిస్తుంది, ఇది అద్భుతమైన నాటి జానపద నృత్యంతో పాటు నేలపై ఆహారాన్ని అందించే లీనమయ్యే భోజన అనుభవం. వినోదం యొక్క సాయంత్రం కోసం, రెడ్ రూఫ్ ప్రత్యక్ష గానం మరియు కచేరీ ని కలిగి ఉంటుంది, ఇది ప్రశాంతమైన వాతావరణానికి సజీవ స్పర్శను జోడిస్తుంది. శృంగారభరితమైన విహారయాత్ర కోరుకునే జంటల కోసం, హనీమూన్ గ్లాస్ కాటేజ్ లేదా ప్రైవేట్ క్యాండిల్లైట్ డిన్నర్ వారి బసకు మంత్రముగ్ధులను మరియు మరపురాని స్పర్శను జోడిస్తుంది.

## హెచ్ఎస్బిసి ఇండియాతో జేఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ భాగస్వామం

తమ డీలర్ నెట్ వర్క్ కోసం సమగ్రమైన ఛానల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలు కేటాయించడానికి హెచ్ఎస్ బీసీ ఇండియాతోవ్యూహాత్మకమైన భాగస్వామ్యాన్ని జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ప్రకటించింది. ఈ సహకారం జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా డీలర్లు పోటీయుత షరతులతో సమగ్రమైన డీలర్ ఫైనాన్సింగ్ పరిష్కారాన్ని అందిస్తోంది. హెచ్ఎస్ బీసీ ఇండియా వారి నైపుణ్య ప్రయోజనం పొందడం జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ డీలర్ నెట్ వర్క్ కోసం పని మూలధనాన్నిసులభంగాపొందగలిగే సదుపాయం కల్పిస్తుంది. వివిధ రకాల మరియు అనుకూలమైన ఫైనాన్సింగ్ ఆప్షన్స్తో, ఈ సహకారం కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచుతుంది, వ్యాపార సుస్థిరతను ప్రోత్సహిస్తుంది మరియు డీలర్ భాగస్వాముల కోసం దీర్ఘకాలం వృద్ధి అవకాశాలను ప్రోత్సహిస్తుంది.




భాగస్వామంపై సతీందర్ సింగ్ బాజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఇలా అన్నారు, "మా డీలర్ భాగస్వాములకు సాధికారత కల్పించడంలో హెచ్ఎస్ బీసీతో మా సహకారం గణనీయమైన చర్యగా నిలిచింది. మా డీలర్ భాగస్వాములకు ఉత్తమమైన వన రులు మరియు మద్దతు కేటాయించి, తద్వారా పరస్పర విజయాన్ని ప్రోత్సహించడానికి మా కొనసా గుతున్న ప్రయత్నాలకు ఈ వ్యూహాత్మకమైన భాగస్వామం ఒక నిరూపణ. భారతదేశంలో హెచ్ఎస్ బీసీ వారి అంతర్జాతీయ నైపుణ్యం మరియు శక్తివంతమైన భౌగోళిక ఉనికి మా అభివృద్ధి ప్రయాణంలో ఒక ఆదర్శవంతమైన భాగస్వామిని చేసింది."

గౌరవ్ సహగల్, కంట్రీ హెడ్ బిజినెస్ బ్యాంకింగ్, హెచ్ ఎస్ బీసీ ఇండియా ఇలా అన్నారు, "అన్ని ముఖ్యమైన ఛానల్ భాగస్వాముల కోసం ఆర్థిక పరిష్కారాలు అందచేయడంలో జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాతో మా భాగస్వామం ఒక వ్యూహాత్మకమైన చర్యను సూచిస్తోంది. ఫైనాన్సింగ్ కు నిరంతర యాక్సెస్ ను కలిగించి మరియు మార్కెడ్ డిమాండ్లకు మరింత ప్రభావవంతంగా ప్రతిస్పందించడానికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహించడమే మా లక్ష్యం. జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియాతో మా దీర్ఘకాల సంబంధాన్ని మరింత శక్తివంతం చేయడానికి ఇది మరొక మైలురాయన్నారు.

## ఎంటర్ప్రైజ్ గ్రోత్ అవార్డ్స్ 2024 ఎంట్రీలను ఆహ్వానిస్తోన్న డెలాయిట్ ఇండియా

న్యూఢిల్లీ : ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ దేశంలోని అసాధారణమైన కుటుంబ యాజమాన్య వ్యాపారాలు, యునికార్న్లు మరియు సూనికార్న్లు అందిస్తున్న తోడ్పాటును గుర్తించే లక్ష్యంతో డెలాయిట్ ఇండియా ఇప్పుడు ఎంటర్ప్రైజ్ గ్రోత్ అవార్డ్స్ 2024 (ఈజిఏ 2024) మొదటి ఎడిషన్ను ప్రారంభించింది. ఈ ప్రాంతీయ అవార్డులు కోసం దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి, అత్యుత్తమ నాయకత్వం, ముందుచూపు మరియు వృద్ధిని ప్రదర్శించే మరియు తమ స్థానిక కమ్యూనిటీల అభివృద్ధికి గణనీయమైన సహకారాన్ని అందించే కంపెనీలను ఈ అవార్డులు గుర్తించనున్నాయి. ఈ అవార్డుల ప్రక్రియ ఆర్థిక పనితీరు, ఆవిష్కరణ మరియు సామాజిక ప్రభావం వంటి కీలక ప్రమాణాల ఆధారంగా కంపెనీలను జాగ్రత్తగా మూల్యాంకనం చేస్తుంది. కుటుంబ వ్యాపారాలు ఈ అవార్డుల కోసం పాల్గొనడానికి కావాల్సిన అర్హతలలో , గణనీయ ప్రమోటర్ యాజమాన్యంతో (26 శాతానికి పైగా) రూ.




1,000 కోట్ల నుండి రూ. 5,000 కోట్ల మధ్య విక్రయాల టర్నోవర్ను కలిగి ఉండటం ప్రధానమైనది. యుఎస్ $500 మిలియన్ మరియు యుఎస్ $1 బిలియన్ మధ్య విలువ కలిగిన స్టార్టప్లు కూడా దరఖాస్తు చేసుకోవడానికి ఆహ్వానించబడుతున్నారు. ప్రతి కంపెనీ యొక్క వృద్ధి ప్రయాణం మరియు కమ్యూనిటీలకు వారు అందించిన సహకారాన్ని అంచనా వేయడానికి ఈ అవార్డులు గత మూడు సంవత్సరాల ఆర్థిక రికార్డులను కూడా సమీక్షిస్తాయి."కుటుంబ యాజమాన్యంలోని వ్యాపారాలు, అభివృద్ధి చెందుతున్న వృద్ధి సంస్థలు, భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి యునికార్న్లు - సూనికార్న్లు మన ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవి, అయిన అవి పొందాల్సిన గుర్తింపును పొందడం లేదు. ఈ కంపెనీలు ప్రాంతీయ అభివృద్ధి జాతీయ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయి, ఉద్యోగ కల్పన, ఆవిష్కరణ మరియు ఆర్థిక వృద్ధికి గణనీయంగా తోడ్పడుతున్నాయి. ఈజిఏ ను ప్రారంభించడం ద్వారా, పరిశ్రమలో తరచుగా పట్టించుకోని ఈ ఛాంపియన్లను గుర్తించడం, వారికి తగిన గుర్తింపును అందించడం మా లక్ష్యం. వారి విజయాలను వేడుక చేయటం ద్వారా, భారతదేశం అంతటా అధిక-వృద్ధి చెందుతున్న కంపెనీల డైనమిక్ నెట్వర్కు ప్రోత్సహించడానికి మేము ప్రయత్నిస్తున్నాము, అర్హత కలిగిన కంపెనీలన్నీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నాము" అని డెలాయిట్ ప్రైవేట్, డెలాయిట్ ఇండియా భాగస్వామి మరియు లీడర్ కె ఆర్ శేఖర్ అన్నారు.

## పుణేలో మొదలైన అభయ్ ప్రభవన మ్యూజియం




జైన తత్వశాస్త్రం మరియు భారతీయ వారసత్వం యొక్క గొప్పదనాన్ని ప్రతిబింబిస్తూ అభయ్ ప్రభవన మ్యూజియాన్ని పుణెలో నెలకొల్పారు. ప్రస్తుతం ఈ మ్యూజియాన్ని 'మ్యూజియం ఆఫ్ ఐడియాస్'గా అభివర్ణిస్తున్నారు. ఈ అభయ్ ప్రభవన మ్యూజియాన్ని అమర్ ప్రేరణ ట్రస్ట్ ఛైర్మన్ అభయ్ ఫిరోదియా స్థాపించారు. ఈ మ్యూజియానికి ఆయనే వ్యవస్థాపకుడు కూడా. ఈ మ్యూజియం ఏర్పాటు ద్వారా భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడంలో ప్రచారం చేయడంలో ఒక కీలకమైన మైలురాయిని ఇది సూచిస్తుంది. ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఎంతోమంది ప్రముఖులు, సాహితీవేత్తలు, చరిత్రకారులు హాజరయ్యారు. భారతీయ వ్యవస్థలో జైన మత విలువలు చూపిన ఔచిత్యం గురించి లోతైన అవగాహన కల్పించడమే ఈ మ్యూజియం ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు, కేంద్ర మంత్రి గ్వాలియర్ మహారాజా అయినటువంటి జ్యోతిరాదిత్య సింధియా హాజరయ్యారు. హేగ్లోని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ న్యాయమూర్తి దల్వీర్ భండారీ ఈ వేడుకకు అధ్యక్షత వహించారు. వీరితో పాటు మేవార్ మహారాజు కుమార్ లక్ష్యరాజ్ సింగ్ గారు, బీఎమ్వీఎస్ఎస్ వ్యవస్థా పకులు పద్మ భూషణ్ డీఆర్ మెహతా గాంధేయ వాది పద్మభూషణ్ అన్నా హజారే గౌరవ అతిథులుగా హాజరయ్యారు. మరోవైపు కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) శ్రీమతి మేనకా గాంధీ కార్యక్రమంలో పాల్గొన్నా రు. రాజకీయ ప్రముఖులతో పాటు ఆధ్యాత్మిక వేత్తలు కూడా హాజరై ఈ కార్యక్ర మాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. పద్మశ్రీ గురుదేవశ్రీ రాకేష్ జీ గారు (ధరంపూర్), పద్మశ్రీ ఆచార్య చందనా జీ మహారాజ్ (వీరయతన్) గారు హాజరై తమ శుభాభినందనలు అందచేశారు.

## దుబాయ్ ఫిట్ నెస్ ఛాలెంజ్




దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దుబాయ్ ఫిట్నెస్ ఛాలెంజ్ ( డి పురాణ మొదటి వారం ప్రణాళికతో ప్రారంభమవుతుంది, ఇది అందరికీ వినోదం, ఫిట్నెస్ మరియు కమ్యూనిటీ అనుభవాలతో నిండి ఉంది.ఉచిత, 30-రోజుల ఆరోగ్యం మరియు ఫిట్నెస్ యాక్టివేషన్, ఇతరత్రా లేని విధంగా, 30 రోజుల పాటు ప్రతిరోజూ కేవలం 30 నిమిషాల వ్యాయామానికి కట్టుబడి ఉండమని %ణఖీజ% మిమ్మల్ని సవాలు చేస్తుంది, మొత్తం హెూస్ట్ కార్యకలాపాలు, మెగా మాస్ పార్టిసిపేషన్ ఈవెంట్లు, ఫిట్నెస్ గ్రామాలు మరియు కమ్యూనిటీ హబ్లు వరుసలో ఉన్నాయి. మీకు అడుగడుగునా మద్దతు ఇవ్వడానికి. నవంబర్ 24, ఆదివారం వరకు అమలులో ఉంది, మీ ఆరోగ్యం మరియు వెల్నెస్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మరియు ఫిట్నెస్ను మీ రోజువారీ అలవాటుగా మార్చుకోవడానికి ఈ అవకాశాన్ని కోల్పోకండి. ఛాలెంజ్లో ప్రతిరోజూ సందడి చేసే కార్యకలాపాలు, కైట్ బీచ్, జబీల్ పార్క్ మరియు అల్ వర్కా పార్క్లోని 30 - 30 ఫిట్నెస్ గ్రామాలు అందరికీ నాన్స్టాప్ క్లాసులు మరియు వర్కౌట్లను అందిస్తాయి.

## కెఎల్హెచ్ బాచుపల్లి క్యాంపస్ సమాజ సేవ




కెఎల్హెచ్ బాచుపల్లి క్యాంపస్లోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్ ) యూనిట్ బౌరంపేట మరియు బాచుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి హెచ్ ఎస్ )లో వరుసగా పలు ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించింది. సమాజ సంక్షేమం మరియు ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను ఇటీవల సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని చేసిన రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా నిర్వహించారు. 200 మందికి పైగా పాఠశాల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఐక్యతా ప్రతిజ్ఞతో ప్రారంభమైంది, యువకులలో జాతీయ సమగ్రత మరియు సంఘీభావాన్ని ఇది కలిగించింది. ఈ ప్రతిజ్ఞను అనుసరించి, చైల్డ్ పర్సనల్ హైజీన్ ప్రోగ్రామ్ విద్యార్థులకు అవసరమైన పరిశుభ్రత పద్ధతులపై అవగాహన కల్పించింది. కెఎల్హెచ్ వాలంటీర్ల నేతృత్వంలోని ప్రభావ శీల కార్యక్రమం, కెఎల్హెచ్ మరియు పాఠ శాల విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వ్యక్తిగత ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డా. జి. పార్థ సారథి వర్మ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రయత్నాలకు తన అభినందనలు తెలియజేశారు, "మా విద్యార్థులను సమాజ సేవలో నిమగ్నం చేయడం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా సామాజిక భావనను కూడా కలిగిస్తుంది. ఈ తరహా కార్యక్రమాలు మా సంపూర్ణ విద్య లక్ష్యంలో అంతర్భాగమైనవి" అని అన్నారు.

## మెరుగైన ఆర్థిక ఎంపిక - బంధన్ మ్యూచువల్ ఫండ్




హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తన తాజా వీడియో క్యాంపెయిన్తో పండుగ సీజన్ ఖర్చుపై సరికొత్త టేక్ను ఆవిష్కరించింది, వినియోగదారులను హఠాత్తుగా కొనుగోలు చేయడం నుండి బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రణాళికకు మారేలా ప్రోత్సహిస్తుంది. అనేక బ్రాండ్లు పండుగ సీజన్లో పెట్టుబడి పెట్టడంపై దృష్టి సారిస్తుండగా, బంధన్ మ్యూచువల్ ఫండ్ పండుగల అనంతర ప్రతిబింబాలను లక్ష్యంగా చేసుకుంటూ వేరే మార్గాన్ని తీసుకుంటుంది-పండుగ విక్రయాల సమయంలో వినియోగదారులు తరచుగా కొనుగోళ్లను తిరిగి అంచనా వేస్తారు.

బంధన్ ఏఎంసి షేర్లు, సిఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ "పండుగ సీజన్లో తరచుగా వినియోగదారీ తరంగాలతో కూడి ఉంటుంది, ఇక్కడ అమ్మకాలు మరియు తగ్గింపులు అనేక వస్తువులను 'తప్పక కలిగి ఉండాలి' లేదా 'అవసరమైనవి'గా భావించేలా చేస్తాయి తక్షణ సంతృప్తికి మించి ఆలోచించడం మరియు వారి ఆర్థిక ఎంపికల ప్రభావాన్ని పరిగణించడం. పండుగ కొనుగోళ్ల దుమ్ము రేపుతుండగా, తెలివైన పెట్టుబడి కాలక్రమేణా విలువను పెంచుతూనే ఉంటుందని ప్రచార వీడియో హైలైట్ చేస్తుంది. మా సందేశం, 'ఇన్వెస్ట్ కర్తే రహెూ. బఢ్తే రహెూ' అనేది బంధన్ మ్యూచువల్ ఫండ్ యొక్క నిరంతర వృద్ధి మరియు అభ్యాసం యొక్క ప్రధాన తత్వశాస్త్రంతో సమలేఖనం అవుతుంది. బాధ్యతాయుతమైన ఆర్థిక అలవాట్లు వ్యక్తులు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి శక్తినిస్తాయని మేము నమ్ముతున్నామన్నారు.

● తొలి ఫలితం వెల్లడి ● న్యూ హ్యాంప్ షైర్ లో మొత్తం ఆరు ఓట్లు
● చెరి మూడు ఓట్లు దక్కించుకున్న ట్రంప్, కమలా హారిస్

# అమెరికాలో కొనసాగుతున్న ఎన్నికల పోలింగ్




వాషింగ్టన్:అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే భారీగా ముందస్తు ఓటింగ్ కూడా నమోదైన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ల మధ్య గట్టి పోటీ నెలకొంది. అన్ని సర్వేల్లో.. ప్రచారాల్లో హోరా హోరీ పోరు జరుగుతున్నట్లు వెల్లడి కావడంతో అమెరికా అమెరికా ప్రజలు ఈసారి ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారని ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. అయితే సర్వే సంస్థలు కూడా ట్రంప్, హారిస్ల మధ్య హోరా హోరీ పోటీ ఉందని.. పలు రకాల అంచనాలను వెలురించాయి. ఈ క్రమంలోనే న్యూ హ్యాంప్షైర్ రాష్ట్రంలోని డిక్స్విల్లే నాచ్ లో తొలి ఫలితం వెల్లడైంది. అక్కడ మొత్తం ఆరుగురు ఓటర్లు ఉండగా.. కమలా హ్యారిస్ కు, డొనాల్డ్ ట్రంప్ నకు మూడు ఓట్ల చొప్పున పోల్ అయ్యాయి. కాగా, న్యూ హ్యాంప్షైర్ ప్రాంతంలో స్థానిక ఎన్నికల నింబంధన ప్రకారం.. అక్కడ అర్ధరాత్రి పోలింగ్ ప్రారంభమైంది. 2020లో డిక్స్విల్లె నాచ్ ఓటర్లు జో బైడెన్కే జై కొట్టారు. భారత కాల మానం ప్రకారం సాయంత్రం 4.30కు ప్రారంభమైన అమెరికా పోలింగ్.. బుధవారం ఉదయం 11.30 వరకు కొనసాగనుంది. ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అనేక ప్రాంతాల్లో వారం రోజుల ముందు నుంచి ముందస్తు ఓటింగ్ కు అవకాశం కల్పించే సంప్రదాయాన్ని కొనసాగించింది అమెరికా. అధ్యక్షుడు జో బైడెన్ సైతం ముందస్తుగానే ఓటేశారు.

# 25 నుంచి శీతాకాల పార్లమెంటు సమావేశాలు

● మోడీ మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టాక తొలి శీతాకాల సమావేశాలు ● జూన్ 24 నుంచి 8 రోజులపాటు జరిగిన తొలి సమావేశాలు ● రెండోసారి జులై 22 నుంచి బడ్జెట్ సమావేశాలు ● కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ శకంలో ప్రస్తుతం మూడోసారి సమావేశాలు ● డిసెంబర్ 20 వరకు కొనసాగనున్న శీతాకాల సమావేశాలు




ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. నవంబర్ 25 నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. డిసెంబర్ 20 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు పార్లమెంట్ ఉభయసభలను సమావేశపరచాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబర్ 26 నాటికి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆ రోజు పార్లమెంట్ ఉభయసభ ప్రత్యేక సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కిరణ్ రిజుజు తెలిపారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టిసారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్లో ఈ కార్యక్రమాన్ని జరుపుకునేందుకు ఎంపీలంతా హాజరవుతారు. వక్ఫ్ బిల్లుతో పాటు, "వన్ నేషన్ వన్ ఎలక్షన్" వంటి బిల్లుల్ని ఈ సెషన్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.ఇప్పటికే వక్ఫ్ బిల్లుపై పార్లమెంటరీ జాయింట్ కమిటీ(జేపీసీ) చర్చించింది.

**తొలి సమావేశాల్లో పట్టు నిరూపణ**

లోక్సభ ఎన్నికల్లో ఏ పార్టీకి సాధారణ మెజార్టీ దక్కకపోవడంతో దేశంలో మళ్లీ సంకీర్ణ శకం మొదలైంది. మొత్తం 543 స్థానాలున్న లోక్సభలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సాధారణ మెజార్టీ 272. ఎన్డీయే కూటమిగా 293 సీట్లు గెలిచినా.. బీజేపీకి సొంతంగా 240 స్థానాలు మాత్రమే వచ్చింది. దీంతో అతిపెద్ద సవాల్ గా మారిన లోక్సభ స్పీకర్ ఎంపిక ను ప్రధాని మోడీ విజయవంతంగా నిర్వహించి సత్తా చాటుకున్నారు. బీజేపీకి పూర్తి మెజార్టీతో లేకపోవడంతో ఎన్డీయేలోని టీడీపీ, జేడీయూ వంటి మిత్రుల మద్దతు కీలకంగా మారింది. స్పీకర్ పదవిని ఈ రెండు పార్టీలూ డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. బాలా రిష్టాలన్నీ అధిగమించి కేంద్రంలో మరోసారి సంకీర్ణ శకానికి ప్రధాని మోడీ శ్రీకారం చుట్టారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కారు వరుసగా మూడోసారి కొలువుదీరింది. 71 మందితో పూర్తిస్థాయి క్యాబినెట్ను ఏర్పాటుచేసిన మోదీ.. మంత్రులకు శాఖలను కేటాయించారు. లోక్ సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోయినా.. మిత్ర పక్షాలతో కలసి సర్కార్ ను ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో ఇదివరకటి కంటే కీలకంగా వ్యవహరించి దేశ ఖ్యాతిని ఇనుమడింప చేశారు. రష్యాతోపాటు.. అమెరికా.. చైనా కూడా.. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే శక్తి ప్రధాని మోడీకే ఉందని బహిరంగ ప్రకటనలు చేశారు. అలాగే తాజాగా ఇజ్రాయెల్ దాడులతో భారీగా దెబ్బతిన్న ఇరాన్ సైతం.. తమకు అండగా నిలవాలని భారత్ కు ప్రత్యేక ప్రతినిధిని పంపి మోడీ ముందు సాగిలపపడం కేంద్రంలో మోడీ స్థానాన్ని సుస్థిరం చేసింది. ఇదివరకు 2సార్లు మోడీ సారధ్యంలో బీజేపీకి ఫుల్ మెజార్టీ ఉంది. అందువల్ల కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ బిల్లు పెట్టినా పాసైపోయేది. ఇప్పుడు ఎన్డీయే కూటమి ఒప్పుకుంటే తప్ప పాస్ కావు. మరోవైపు బలం పుంజుకున్న కాంగ్రెస్.. 2029 లక్ష్యంగా అడుగులు వేస్తోంది. అందువల్ల ప్రతీ విషయంలో పోరాటాలను ఎంచుకుంటోంది. లోక్సభలో ప్రొటెం స్పీకర్ విషయంలో కూడా వాదనకు దిగిన ఆ పార్టీ.. సీనియర్ సభ్యుడైన కే సురేష్ని కాకుండా.. బీజేపీ తమ పార్టీ ఎంపీని ఎంపిక చెయ్యడమేంటని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# డిసెంబర్లో ప్రోబా-3 లాంచ్

**సూర్యుడికి సంబంధించిన మిస్టరీలపై పరిశోధన**



ఢిల్లీ : ఇస్రో(ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గానైజేషన్) డిసెంబర్లో యూరోపియన్ యూనియన్స్ ప్రోబా 3ను లాంచ్ చేయనున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మంగళవారం తెలిపారు. న్యూఢిల్లీలో ఇండియన్ స్పేస్ కాంక్లేవ్ 3.0లో ఆయన మాట్లాడారు. ఇండియాకు చెందిన స్పేస్ సైంటిస్టులు యూరోప్తో కలిసి సూర్యుడికి సంబంధించిన మిస్టరీలను కనుగొంటారని పేర్కొన్నారు. ప్రోబా-3 పీఎస్ఎల్వీతో లాంచ్ చేయబడుతుందని.. ఇస్రో దీన్ని ఆపరేట్ చేయనున్నట్లు తెలిపారు. సూర్యుడి సోలార్ రిమ్ వద్ద ఉన్న మందమైన కొరోనాను ఈ ప్రయోగం స్టడీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. శ్రీహరి కోట నుంచి అంతరిక్షానికి డిసెంబర్లో ప్రోబా-3ను పంపనున్నామన్నారు. ఇస్రో, యూరోపియన్ యూనియన్ స్పేస్ సైంటిస్టులు ఉమ్మడిగా సూర్యుడి వద్ద ఉన్న వాతావరణాన్ని స్టడీ చేస్తారని తెలిపారు. ప్రోబా-3 రెండు శాటిలైట్లతో పనిచేస్తూ 144 మీటర్ల సోలార్ కొరొనాగ్రాఫ్ను ఉత్పన్నం చేయనున్నాయి. దీంతో సూర్యుడి సోలార్ డిస్క్ నుంచి వెలువడే కాంతి సమయంలో కొరొనాను స్టడీ చేయవచ్చన్నారు. వచ్చే కొన్నేళ్లలో గ్లోబల్ స్పేస్ ఎకనమీకి భారత్ తన సహకారాన్ని 2 శాతం నుంచి 10 శాతానికి పెంచున్నందని ఆయన తెలిపారు.

# ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

**మహిళా రిజర్వేషన్లకు మధ్యప్రదేశ్ కేబినెట్ ఆమోదం**




భోపాల్:మహిళా రిజర్వేషన్లపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నమెంట్ ఉద్యోగాల్లో మహిళలకు 35శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు పేర్కొంది. సీఎం మోహన్ యాదవ్ అధ్వర్యంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సివిల్ సర్వీస్ రిక్రూట్మెంట్తో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు ఈ రిజర్వేషన్ వర్తిస్తుందని వెల్లడించింది. సమావేశం అనంతరం ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్లా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్ని సర్వీసుల్లో మహిళల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతున్నట్టు స్పష్టం చేశారు. అంతేగాక రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి గతంలో 40 ఏళ్లుగా ఉన్న వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచడం సహా కేబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, ప్రస్తుతం మహిళలకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలవుతోంది.

ఝార్ఖండ్లో బీజేపీ అధికారంలోకి వస్తే

# రాష్ట్ర అభివృద్ధి సరికొత్త శిఖరాలకు

● ఇండియా కూటమి చిచ్చుబుడ్డిలా తస్సుమనడం ఖాయం ● మేం రాకెట్లా దూసుకెళ్తాం ● జేఎంఎం మునిగిపోతున్న నావ
● హతియా ఎన్నికల ర్యాలీలో రాజ్ నాథ్ సింగ్



రాంచీ: ఝార్ఖండ్లో అధికారంలో ఉన్న జేఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమి టపాసులా పేలితే.. భాజపా శక్తిమంతమైన రాకెట్లా దూసుకెళ్తూ రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని అన్నారు. హతియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ..సోరెన్ ప్రతిపాదకుడు మండల్ ముర్ము భాజపాలో చేరిన విషయంపై మాట్లాడుతూ జేఎంఎం మునిగిపోతున్న నావ అని తెలుసు కాబట్టే అతడు తమ పార్టీలో చేరారని అన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారో స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీలను అణచివేస్తూ..వారి ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. చొరబాటుదారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆదివాసీ జనాభా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భాజపాకు అధికారం ఇస్తే ఝార్ఖండ్ అభివృద్ధి చెందిన రాష్ట్రాల వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు. 2027 నాటికి అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని రాజ్నాథ్ సింగ్ అన్నారు.అసెంబ్లీకి నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి.

# కర్ణాటకలో ఔరంగజేబు పోస్టర్ కలకలం

**స్థానికంగా ఉద్రిక్తత పెంచిన ఘటన**





బెంగళూరు: కర్ణాటకలో మరోసారి ఔరంగజేబ్ పోస్టర్లు కలకలం రేపాయి. బెలగావిలో షాహు నగర్ ప్రాంతంలో ఔరంగజేబ్ పోస్టర్లను గుర్తుతెలియని వ్యక్తులు పెట్టడం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఔరంగజేబ్ని "సుల్తాన్-ఏ-హింద్", "అఖండ భారత్ నిజమైన స్థాపకుడు" అని అభివర్ణించే పోస్టర్లనున ఆయన జయంతి సందర్భంగా ఉంచారు. అయితే, ఈ పోస్టర్లు స్థానికంగా ఉద్రిక్తత కలిగించాయి. స్థానికుల నిరసన మధ్య బ్యానర్లను తీసివేసి, ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత పెంచారు. స్థానికులు బ్యానర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు, మత ఘర్షణలను రెచ్చగొట్టే ప్రయత్నంగా భావించినందుకు బాధ్యులపై త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, బ్యానర్లను తీసివేయడంపై మరో వర్గానికి చెందిన యువకులు సోషల్ మీడియా ద్వారా విమర్శలు చేశారు. పక్కనే ఉన్న హిందూ జాతీయవాద నేత వీర్ సావర్కర్ బ్యానర్ని తాకకుండా, ఔరంగజేబ్ బ్యానర్లను తీసేయడం ఏంటని ప్రశ్నించారు. తమ బ్యానర్లను తీసేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బెలగావిలోని లా అండ్ ఆర్డర్ డిప్యూటీ కమీషనర్ రోహన్ జగదీష్ పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించడానికి ఒక ప్రకటన విడుదల చేశారు. "నవంబర్ 3 ఔరంగజేబ్ పుట్టిన రోజున కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా పబ్లిక్ ఆస్తులపై పోస్టర్లు అంటించారు. కార్పొరేషన్ వీటిని తొలగించింది" అని పేర్కొన్నారు.

వాజ్ పేయి బతికి ఉంటే

# జమ్మూ కశ్మీర్ యూటీ అయ్యేది కాదు

● అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన ● ఆరేళ్ల తర్వాత తొలిసారిగా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు
● సమావేశాల ముగింపు సభలో సీఎం సీఎం ఒమర్ అబ్దుల్లా భావోద్వేగ ప్రసంగం



శ్రీనగర్: దాదాపుగా ఆరేళ్ల తర్వాత తొలిసారిగా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు ఇటీవల మొదలయ్యాయి. ఈ రోజు అసెంబ్లీ ముగింపులో సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. అటల్ బిహారీ వాజ్పేయి రోడ్మ్యాప్ను అనుసరించినట్లయితే, రాష్ట్రం ఎన్నటికీ కేంద్ర పాలిత ప్రాంతంగా మారేది కాదని అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 2000లో వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జమ్మూ కాశ్మీర్కి ఎక్కువ స్వయంప్రతిపత్తి కోసం అసెంబ్లీ తీర్మానాన్ని అమోదించినప్పుడు న్యూఢిల్లీ దీనిని తీవ్రంగా వ్యతిరేకించిందని, అయితే వాజ్పేయి తన తప్పుని తెలుసుకుని, చర్చల కోసం అప్పటి న్యాయమంత్రిని నియమించారని అన్నారు. అయితే, అతను మరణించారని అన్నారు. జమ్మూ కాశ్మీర్లో విభజించిన ప్రాంతాల ప్రజలను కలిపేందుకు వాజ్పేయి రోడ్లను తెరిచారని గుర్తు చేశారు. కానీ దురదృష్టవశాత్తు, వాజ్పేయి చూపిన మార్గాన్ని మరియు రోడ్మ్యాప్ను మధ్యలోనే వదిలేసి, ప్రజలను కలిపే బదులు, దూరాలు సృష్టించబడుతున్నాయి%''% జమ్మూ కాశ్మీర్పై వాజ్పేయి రోడ్మ్యాప్ను అమలు చేసి, అనుసరించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. వాజ్పేయి గొప్ప దార్శనికుడని, లాహోర్ బస్సును ప్రారంభించి మినార్-ఏ %-% పాకిస్తాన్ వెళ్లిన మహోన్నత వ్యక్తి అని ఒమర్ అబ్దుల్లా కీర్తించారు. 'ఇన్సానియత్, (మానవత్వం), జంహూరియత్ (ప్రజాస్వామ్యం) మరియు కాశ్మీరియత్ (కాశ్మీరీ ప్రజల గుర్తింపు)' అనే అతని నినాదం అతడి రాజనీతిజ్ఞతను ప్రతిబింబిస్తుందని, బహుశా ఈ నినాదాన్ని లేవనెత్తిన మొదటి, చివరి నాయకుడు అతనే అని అన్నారు.

# వికీపీడియాకు కేంద్రం నోటీసులు




ఢిల్లీ: ఆన్లైన్లో ఉచితంగా లభించే ఎన్సైక్లోపీడియా వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. వికీపీడియాలో లభించే సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందన్న ఆరోపణలపై ఈ నోటీసులు పంపింది. వికీపీడియాలో వివిధ విషయాలకు సంబంధించిన సమాచారంలో పక్షపాత ధోరణి ఉంటుందని పలువురి నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో వీటిపై కేంద్రం తాజాగా చర్యలు చేపట్టింది. ప్రజలకు సమాచారం అందించే విషయంలో తమను ప్రచురణకర్తలుగా కాకుండా మధ్యవర్తులుగానే పరిగణించాలని వికీపీడియా యాజమాన్యం వినిపిస్తున్న వాదనలను కేంద్రం తప్పుబట్టింది. ఆన్లైన్ ఫ్రీ ఎన్సైక్లోపీడియాలోనే వ్యాసాలు ప్రచురితం అవుతున్నందువల్ల దానిని సమాచార వారధిగా కాకుండా.. పబ్లిషర్గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీలలోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. కాగా దీనిపై వికీపీడియా ఇచ్చే సమాధానం ఆధారంగా కేంద్రం చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం భారత్లో ఈ సంస్థ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. తప్పుడు, గౌరవానికి భంగం కలిగించేలా కంటెంట్ను ప్రచురిస్తోందంటూ ఆరోపణలు ఉన్నాయి. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐ వేసిన దావా విషయంలో దిల్లీ హైకోర్టు గతంలో వికీపీడియాపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎవరైనా ఎడిట్ చేసుకొనే సదుపాయం 'ప్రమాదకరం' అని పేర్కొంది. అయితే, చట్టపరమైన మార్గదర్శకాలను అనుసరించే కంటెంట్ క్రియేట్ చేయాలన్న నిబంధన ఉందని వికీపీడియా సమాధానం ఇచ్చింది. ఈక్రమంలోనే కేంద్రం నుంచి వికీపీడియాకు నోటీసులు అందడం గమనార్హం.

# ఇష్టానుసారం ఆస్తుల స్వాధీనం కుదరదు

● అన్నీ స్వాధీనం చేసుకుంటామంటే కుదరదు ● ఉమ్మడి ప్రయోజనం కోసం స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు ● హడావుడి నిర్ణయాలతో ప్రజలు నష్టపోవడానికి వీల్లేదు ● ముందుగా తెలియజేసి, తగినంత సమయం ఇచ్చి పునరావాసం కల్పించాలి
● ప్రైవేట్ ఆస్తుల స్వాధీనంపై సుప్రీంకోర్టు తీర్పు



ఢిల్లీ: ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా? అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడింది. "1950ల్లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయీకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. "చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదు" అని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# కేంద్ర మంత్రి కుమారస్వామిపై కేసు

● కుమారుడు నిఖిల్, జేడీ(ఎస్) ఎమ్మెల్యేపై ఎఫ్ఐఆర్ ● సీఎంగా ఉన్న టైంలో బళ్లారిలో 550 ఎకరాల మైనింగ్ అక్రమంగా లీజుకు ఇచ్చారని ఆరోపణలు ● కేసు విచారిస్తున్న అడిషనల్ డీజీపీని అడ్డుకుని బెదిరించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు



బెంగళూరు: కేంద్ర మంత్రి హెచ్డీ కుమారస్వామిపై కేసు నమోదైంది. ఆయనతో పాటు, ఆయన కుమారుడు నిఖిల్ కుమారస్వామి, జేడీ(ఎస్) ఎమ్మెల్యే సురేష్ బాబుపై ఎఫ్ఐఆర్ నమోదైంది. తనను బెదిరించారని సీనియర్ అధికారి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం చంద్రశేఖర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నవంబర్ 4న బెంగళూరులోని సంజయ్ నగర్ పోలీస్ స్టేషన్లో చంద్రశేఖరన్ ఫిర్యాదు చేయడంతో.. అధికారులు కేసు నమోదు చేశారు. కుమారస్వామి నిందితుడిగా ఉన్న స్కాం కేసు దర్యాప్తు చేసే ప్రత్యేక దర్యాప్తు బృందానికి చంద్రశేఖర్ నేతృత్వం వహిస్తున్నారు. 2006 నుంచి 2008 వరకు కుమారస్వామి కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చట్టాన్ని ఉల్లంఘించి బళ్లారి జిల్లాలోని సాయి వెంకటేశ్వర మినరల్స్ కి 550 ఎకరాల మైనింగ్ అక్రమంగా లీజుకు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుపైనే చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కేసు దర్యాప్తు చేపట్టకుండా కుమారస్వామి బెదిరించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై, తన కుటుంబంపై కుమారస్వామి బెదిరింపు వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా కుమారస్వామిపై ప్రాసిక్యూషన్ కు అనుమతి కోరుతూ గతంలో గవర్నర్ కు కర్ణాటక ప్రభుత్వం లేఖ రాసినట్లు తెలిపారు. తనను భయపెట్టేందుకే కుమారస్వామి, ఆయన కుమారుడు నిఖిల్ తనపై ఆరోపణలు చేశారని ఏడీజీపీ ఆరోపించారు. కర్ణాటక కేడర్ అధికారిగా కొనసాగేందుకు తాను నకిలీ మెడికల్ రికార్డులు సంపాదించినట్లు వారు ఆరోపణలు చేశారన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పందించారు. ఆ ఫిర్యాదు "హాస్యాస్పదమైనది, ప్రమాదకమైనది" అని అన్నారు

# 3 రాష్ట్రాలో సీబీఐ దాడులు

● భారీగా నగదు, కేజీ బంగారం స్వాధీనం ● ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు సీజ్ ● అక్రమ మైనింగ్ చేసి విదేశాల్లో అమ్ముతున్నట్లు ఆరోపణలు
● 16ప్రాంతాల్లో సోదాలు




ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల వేళ జార?ండ్లో సీబీఐ దాడులు కలకలం రేపాయి. రాష్ట్రంలో జరిగిన రూ.1200 కోట్ల అక్రమ మైనింగ్ స్కామ్కు సంబంధించిన కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మంగళవారం దాడులు నిర్వహించింది. జార?ండ్, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది. జార?ండ్లోని సాహిబ్గంజ్, పాకూర్, రాజ్మహల్ జిల్లాలతో పాటు కోల్కతా, పాట్నాల్లో దాడులు చేసింది. ఈ తనిఖీల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి రూ.50 లక్షల నగదు, ఒక కేజీ బంగారం, కిలో వెండి, పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో సంబంధమున్న అనుమానితులు, వారి సన్నిహితుల ఇళ్లల్లో సోదాలు జరిగినట్టు తెలుస్తోంది. జార?ండ్లో ప్రసిద్ధి చెందిన నింబు పహాడ్ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఇక్కడ ఉన్న విలువైన రాళ్లను అనుమతి లేకుండా వెలికితీసి అంతర్జాతీయ మార్కెట్లో విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జార?ండ్ హైకోర్టు ఆదేశాల మేరకు 2023 నవంబర్ 23న సీబీఐ కేసు నమోదు చేసింది. సీఎం హేమంత్ సోరెన్కు సన్నిహితుడైన పంకజ్ మిశ్రాను నిందితుడిగా చేర్చింది. ఈ కేసును సీబీఐతో పాటు ఈడీ కూడా విచారిస్తోంది. పంకజ్ మిశ్రా విచారించిన ఈడీ గతంలోనే ఆయనను అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# అసమ్మతి నేతలపై ఉద్ధవ్ వర్గం వేటు

ముంబయి: మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన (యూబీటీ) పార్టీ తమ అసమ్మతి నేతలపై వేటువేసింది. నామినేషన్లను ఉపసంహరించుకోకపోవడం వల్లే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు దాఖలు చేసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. ఈక్రమంలో పార్టీ నుంచి టికెట్ అందని నేతలు ఆయా నియోజకవర్గాల నుంచి స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈక్రమంలో వాటిని ఉపసంహరించుకోవాలని పార్టీ ఆదేశించింది.

# యూపీ మదర్సా చట్టం రాజ్యాంగబద్ధమే

**అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసిన సుప్రీంకోర్టు**



ఢిల్లీ: ఉత్తర్రదేశ్లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభించింది. యూపీ మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని మంగళవారం సుప్రీంకోర్టు కీలకతీర్పు వెలువరించింది. ఈ చట్టాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం.. గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఉత్తరప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యంగ విరుద్ధమంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16వేల మదర్సాల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి.



# నాంపల్లి క్రిమినల్ కోర్టులో దీపాదాస్ మున్షీ పిటిషన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనపై చేసిన అవినీతి ఆరోపణలపై ఏఐసీసీ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఏఐసీసీ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి ఇవాళ మంగళవారం నాంపల్లి క్రిమినల్ కోర్టుకు హాజరయ్యారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల విషయంలో ఆమె పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్పై మంగళవారం నాంపల్లి కోర్టు విచారణ జరువుతోంది. ఈ నేపథ్యంలో దీపాదాస్ మున్షి కోర్టుకు హాజరయ్యారు. ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు మాజీ ఎంపీలు కార్యకర్తలు, నాంపల్లి కోర్టుకు వచ్చారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై దీపాదాస్ మున్షి పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్పై ఇవాళ నాంపల్లి కోర్టు విచారణ చేస్తోంది. అయితే పలుమార్లు కోర్టుకు బీజేపీ నేత ప్రభాకర్ దుమ్మా కొట్టారు. ప్రభాకర్ చేసిన ఆరోపణలకు ఆధారాలతో కోర్టుకు ఇవాళ హాజరవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయడంతో నాంపల్లి కోర్టులో బీజేపీ నేత ప్రభాకర్ హాజరయ్యారు. అయితే ఈకేసును డిసెంబర్ 5వ తేదీకి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. తెలంగాణ రాజకీయాలు రోజురోజుకూ రసవత్తరంగా మారుతున్నాయి. బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనపై చేసిన అవినీతి ఆరోపణలపై ఏఐసీసీ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ నాంపల్లి కోర్టు ను ఆశ్రయించారు. తాను 'క్విడ్ ప్రో కో'కు పాల్పడ్డానంటూ గతంలో ప్రభాకర్ చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే.

# త్వరలో మామునూరు ఎయిర్ పోర్ట్ కల సాకారం

● వరంగల్ ప్రజల చిరకాలవాంఛ ఎయిర్ పోర్ట్ ● ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా చర్యలు ● సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తానన్న మంత్రి సురేఖ



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి: వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అంగీకరించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని అన్నారు. మంగళవారం మర్రిచెన్నా రెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి పై కూలంకషంగా చర్చించారు. మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్), అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్, భద్రకాళి దేవాలయ మాఢవీధుల పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, కూడా పరిధి విస్తరణ, జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ తదితర అంశాల మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, రోడ్లు , భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, వరంగల్ నగర పురోభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్ట్ కు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇప్పటికే జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్యాసింజర్ సర్వీసులతో పాటు కార్గో సేవలు అందించే దిశగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని మంత్రి సురేఖ చెప్పారు. ఇందుకు అవసరమైన భూసేకరణకు పై మంత్రులు చర్చించారు. కార్గో సర్వీసులు అందుబాటులోకి వస్తే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఉత్పత్తుల రవాణాకు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తల రాకపోకలకు ఉపయుక్తంగా వుండి వరంగల్ నగర పురోగతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్ను తమ ప్రభుత్వం కొలిక్కి తెచ్చి చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ తెలిపారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ ను వేగంగా అమలుచేసేలా ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి సురేఖ, వరంగల్ ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ను ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలనీ, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను నిర్దేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పనులు కట్టుదిట్టంగా చేపట్టాలని, వీటికి అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు మార్గనిర్దశనం చేశారు. 41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మొదటి దశలో 20 కి.మీలు, రెండవ దశలో 10 కి.మీలు, మూడవ దశలో 9 కి.మీల రోడ్డు పనులు చేపట్టేలా ప్రణాళికను అమలు చేయాలని మంత్రులు సూచించారు.

ఇందుకు 911 ఎకరాల భూసేకరణ చేయాల్సి వుందని అధికారులు తెలిపారు. భద్రకాళీ దేవాలయానికి అనుబంధంగా వున్న భద్రకాళి చెరువు పూడికతీత పనులను వెనువెంటనే ప్రారంభించాలని మంత్రులు అధికారులకు సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డిపిఆర్ ను వెంటనే సిద్ధం చేసి, వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.

## ఇక హెల్మెట్ లేకుండా
# బయటకు వస్తే మోతే

● హైదరాబాద్‌లో ఇక నుంచి హెల్మెట్ తప్పనిసరి
● వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు
● నేటి నుంచే హెల్మెట్ తప్పనిసరి చేస్తూ నిబంధనలు అమలు
● హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే రూ.200లకు వాహన జరిమానా పెంపు
● రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే రూ.2 వేలకు వాహన జరిమానా పెంపు
● హైదరాబాద్ నగరంలో రోడ్డు ప్రమాదాలపై ఇప్పటికే హైకోర్ట్ సీరియస్



తెలంగాణ బ్యూరో,ప్రతినిధి :హెల్మెట్ లేకుండా, రాంగ్ సైడ్ డ్రైవింగ్కు వ్యతిరేకంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నుంచి భారీ స్పెషల్ డ్రైవ్ను ప్రారంభించనున్నారు. హెల్మెట్ లేకుండా, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల గత మూడు రోజుల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళతో సహా ముగ్గురు మరణించారని అదనపు పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) పి విశ్వ ప్రసాద్ తెలిపారు. అలాగే, ఈ మూడు కేసుల్లోనూ బాధితులు రక్షణ కవచం అంటే ఐఎస్ఐ స్టాండర్డ్ హెల్మెట్ ధరించలేదని ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదాలలో మరణించే సాధారణ , అత్యంత దుర్బలమైన రహదారి వినియోగదారులు మోటార్సైకిలిస్టులు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో తలకు గాయం మాత్రమే అత్యంత సాధారణ ప్రాణాంతక గాయమని అధికారి తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 215 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి, అందులో 100 మంది బాధితులు ద్విచక్ర వాహనదారులు , వారి మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్ల సంభవించాయి, ఇది మొత్తం మరణాలలో 46 శాతం. హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయం అయ్యే ప్రమాదం 70 శాతం , మరణాల ప్రమాదాన్ని 40 శాతం తగ్గిస్తుంది , హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాపాయ ప్రమాదాలు మూడు రెట్లు పెరుగుతాయని విశ్వ ప్రసాద్ చెప్పారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, హెల్మెట్ నిబంధనలు 100 శాతం పాటించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నుంచి స్పెషల్ డ్రైవ్ను ప్రారంభిస్తున్నట్లు అధికారి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు, భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు అనేక ట్రాఫిక్ ఎడ్యుకేషన్, అవగాహన శిబిరాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

మోటారు వాహన చట్టం, 1988 ప్రకారం హెల్మెట్ ధరించని , రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఉల్లంఘనలకు సెక్షన్లు , జరిమానాలు: హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టంలోని సెక్షన్ 129/177 ప్రకారం ఉల్లంఘన హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం ద్వారా రూ.200 జరిమానా విధిస్తారు.

ఎంవి చట్టంలోని సెక్షన్ 119/177 , 184 ప్రకారం రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం శిక్షార్హమైనది ఇది రూ. 2000 జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్

మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం 3 నెలల పాటు లైసెన్స్ సస్పెన్షన్.

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమైన ప్రయాణికులు ట్రాఫిక్ ఉల్లంఘనల గురించి తెలియజేయవలసిందిగా అభ్యర్థించారు. వారు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్బుక్, ఎక్స్ (ట్విట్టర్), ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626 ద్వారా చేరుకోవచ్చు.

## ఫుడ్ పాయిజన్ ఘటనపై
# రాజకీయాలు తగదు

● మెరుగైన చికిత్స అందిస్తున్నాం ● ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఆపాలి ● బీఆర్ఎస్ హయాంలో వందలాది కేసులు ● సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా వేలాది మంది విద్యార్థులకు అస్వస్థత ● హైకోర్టు విచారణ చేసేంత స్థాయిలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు ● అప్పుడు ఒక్కరిని కూడా సందర్శించని బీఆర్ఎస్ నేతలు ● హరీష్ రావు ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు చేయడం మానుకోవాలని పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హితవు పలికారు. ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యబారిన పడిన విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదన్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించారు. ఫుడ్ పాయిజన్ ఘటన జరిగిన వెంటనే.. తమ ప్రభుత్వం తక్షణం స్పందించిందని మంత్రి సీతక్క తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించిందని మంత్రి సీతక్క గుర్తు చేసారు. తానే స్వయంగా ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా లతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఏలాంటి అపాయం జరక్కుండా తగు చర్యలు చేపట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ మేరకు మహారాష్ట్ర పర్యటనలో ఉన్నసీతక్క పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా హెల్త్ మానిటరింగ్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఘటన జరిగిన క్షణం నుంచి ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా దగ్గరుండి మరీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ సూపరిండెంట్ సత్యనారాయణ, డాక్టర్లతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మానిటర్ చేసినట్లు సీతక్క తెలిపారు. స్వయంగా సీఎం గారి కార్యాలయం సైతం నిరంతరం విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటూనే ఉందని...మంచిర్యాల మాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స అందించి..మరింత మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ను తరలించినట్లు తెలిపారు. విద్యార్థినుల వైద్య ఖర్చులతో పాటు రహదారి ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 5 లక్షల మేర బిల్లులను చెల్లించినట్లు చెప్పారు. వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తున్నట్లు తెలిపారు. తన వంతు భాధ్యతగా స్థానిక ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గారు బాధితులకు ఆర్థిక సహాయం చేసి ఉండవచ్చున్నారు.

సోమవారం నాడు నిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను విసిట్ చేయాలని తాను భావించినా..విద్యార్థులు ఐసీయూలో చికిత్స పొందుతున్నందున చూడటానికి వీలు కాలేదని తెలిపారు. నిమ్స్ సూపరిండెంట్ సత్యనారాయణ తో సోమవారం మధ్యాహ్నం తాను ఫోన్లో మాట్లాడి నిమ్స్ కు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిస్తే..విద్యార్థినులు ఐసీయూలో చికిత్స పొందుతున్నందున....ఐసీయూలోకి వెల్లడం వల్ల ఇన్ఫెక్షన్ సోకుతుందని..అందుకే సందర్శన మరో రోజుకు వాయిదా వేసుకోవాలని సూపరిండెంట్ సత్యనారాయణ విజ్ఞప్తి చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. విద్యార్థులు కోలుకుంటున్నారని...ఏలాంటి ఆందోళన అవసరం లేదని డాక్టర్లు చెప్పడంతో...సందర్శనను వాయిదా వేసుకున్నట్లు సీతక్క తెలిపారు. అధికారులు విద్యార్థినుల ఆరోగ్యాన్ని, అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. స్టుడెంట్స్ కి మెరుగైన వైద్యం అందేలా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నా ఫుడ్ పాయిజన్ ఘటనపై హరీష్ రావు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం, తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రమాధాలుజరిగినా ప్రజలకు పరమార్శించి భరోసా కల్పించని బీఆర్ఎస్ పెద్దలు, అధికారం కోల్పోగానే ప్రజలపై ప్రేమ కురిపిస్తున్నారని మండి పడ్డారు.బీఆర్ఎస్ హయంలో వందల ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగి వేలాది మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా బీఆర్ఎస్ పట్టించుకోలేదని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై ఏకంగా హైకోర్టు విచారణ జరిపిందని సీతక్క గుర్తు చేసారు. గత ప్రభుత్వ హయంలో సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా జరిగిన పలు ఫుడ్ పాయిజన్ కేసుల వివరాలను సీతక్క విడుదల చేసారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాజకీయాలు చేసి పిల్లలను, పేరెంట్స్ ను భయ భ్రాంతులకు గురి చేయొద్దని మంత్రి సీతక్క విపక్షాలకు హితవు పలికారు.

# నేడే మెగా డీఎస్సీ నోటిఫికేషన్

● ఈసారి ఆల్‌లైన్ పరీక్షలకు సరికొత్త ప్లాన్
● వ్యూహాత్మకంగా డీఎస్సీ పోస్టుల నియామకాలకు సిద్ధమైన విద్యాశాఖ
● విడుదలైన తర్వాత అదే రోజు నుంచి దరఖాస్తులను కూడా స్వీకరణ



అమరావతి ,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరికొన్ని గంటల్లో విడుదల కానుంది. టెట్ ఫలితాలను సోమవారం విడుదల చేసిన విద్యాశాఖ ఇక మెగా డీఎస్సీ ప్రకటనకు సన్నద్ధమవుతుంది. బుధవారం (నవంబర్ 6వ తేదీన) మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా రేపటి నుంచే ప్రారంభం కానుంది. మొత్తం నెల రోజుల పాటు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిసెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు సమయం ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక డీఎస్సీ పరీక్షలు ఆన్లైన్ విధానంలో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

దాదావు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటన విడుదలకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మొత్తం పోస్టుల్లో ఎస్జీటీ 6371 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు 7725 పోస్టులు, టీజీటీ 1781 పోస్టులు, పీజీటీ 286 పోస్టులు, ప్రిన్సిపల్ 52 పోస్టులు, పీఈటీ 132 వరకు పోస్టులు ఉండనున్నాయి. రేపు వెలువడనున్న నోటిఫికేషన్లో ఈ పోస్టుల సంఖ్య కూడా మారే ఛాన్స్ లేకపోలేదు. కర్నూలు జిల్లాలో ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా ఉన్నాయి. అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్నాయి.

అయితే టెట్ పరీక్షల మాదిరిగానే డీఎస్సీ పరీక్షలు కూడా ఆన్లైన్లో నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో అనేక విడతల్లో పరీక్షలు నిర్వహించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఎస్జీటీ పోస్టులకు పోటీ పడేవారు అధికంగా ఉండటంతో ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష నిర్వహణకు వారం రోజుల సమయం పడుతున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. దీంతో పరీక్షల ఫలితాలను నార్మలైజేషన్ చేసి విడుదల చేయాల్సి వస్తుంది. ఈ సమస్య లేకుండా ఉండేందుకు రెండు, మూడు జిల్లాలకు ఒకేసారి పరీక్ష నిర్వహిస్తే ఎలా ఉంటుందని కోణంలో విద్యా శాఖ యోచిస్తోంది. ఇది ఎంత వరకు సత్ఫలితాలను ఇస్తుందనే దానిపై కూడా ఆరా తీస్తున్నారు. మొత్తానికి విద్యాశాఖ డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సరికొత్త ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాలంటే వెయిట్ చేయాల్సిందే..!

# సీఎం చంద్రబాబును కలిసిన మందకృష్ణ మాదిగ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన మందకృష్ణ పలు అంశాలపై సీఎంకు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుతో పాటు వివిధ అంశాలపై సీఎంతో చర్చించారు. మందకృష్ణ తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు.

# తక్కువ సమయంలో శ్రీవారి దర్శనం

● కొత్త మార్గాల కోసం ప్రణాళిక రూపొందిస్తున్న ప్రభుత్వం ● నారాయణగిరి షెడ్ల వద్ద సర్వీస్ లైన్ (ప్రత్యేక లైన్) ● సాధారణ భక్తులకు గంటన్నర సమయం ఆదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి మాత్రమే కాదు విదేశాల నుండి కూడా భక్తులు వస్తారు. సంపన్నుల నుండి రోజువారీ వ్యక్తుల వరకు స్వామి వారి భక్తులు తిరుమలను సందర్శిస్తారు . అందరికీ వెంకన్న దర్శన భాగ్యం తక్కువ సమయంలో ఇబ్బంది లేకుండా కలిగించటం కోసం టీటీడీ కొత్త మార్గాలను ఆలోచిస్తోంది. తక్కువ సమయంలో భక్తులకు ఇబ్బంది లేని దర్శనం కోసం ప్లాన్ చేస్తుంది.

స్వామి దర్శనం జాప్యం కాకుండా టీటీడీ దృష్టి తాజాగా కేవలం రెండు రోజుల్లోనే 1,72,565 మంది శ్రీవారి దర్శన భాగ్యం కల్పించింది టీటీడీ. ప్రత్యేక సమయాల్లో ఎక్కువ మంది స్వామి దర్శనానికి వస్తారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో చాలా మంది శ్రీవారి భక్తులు వస్తున్న క్రమంలో, వారందరి దర్శనానికి వీలు కల్పించామని టీటీడీ తెలిపింది. గత వారాంతంలో, 172,565 మంది శ్రీవారి దర్శనానికి వచ్చారు . శనివారం 88,076 మంది మరియు ఆదివారం 84,489 మంది స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

అందుబాటులోకి సర్వీస్ లైన్ ఆలయానికి వచ్చేవారి కోసం నారాయణగిరి షెడ్ల వద్ద సర్వీస్ లైన్ పేరుతో ప్రత్యేక లైన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక లైన్ వారికి తక్కువ సమయంలో స్వామివారి దర్శనానికి వీలు కల్పిస్తుంది. సాధారణ క్యూ లైన్లలో భక్తుల రద్దీ ఉన్నప్పుడు ఈ సర్వీస్ లైన్ను ఉపయోగించవచ్చు.

ఈ సర్వీస్ లైన్ ద్వారా ఎక్కువసేపు క్యూలో నిరీక్షించాల్సిన అవసరం లేకుండా స్వామిని దర్శించుకునే అదృష్టం కలుగుతుంది. సామాన్య భక్తుల దర్శనం కోసం ఈ నిర్ణయాలు వారాంతాలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం వారాంతపు రోజుల్లో ప్రోటోకాల్ మినహా సిఫారసు లేఖలను అనుమతించకపోవడం, శ్రీవాణి ట్రస్ట్ కింద టికెట్ల జారీని పరిమితం చేయడం లాంటి ముఖ్య నిర్ణయాల ద్వారా సామాన్య భక్తులకు అదనంగా గంటన్నర నుంచి రెండు గంటల పాటు సమయం కలిసి రావటంతో ఎక్కువమంది దర్శనం చేసుకునే అవకాశం ఏర్పడింది.

టీటీడీ నిర్ణయాలతో వేలాది భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం టీటీడీ తాజా చర్యలతో సాధారణ సందర్శకులకు శ్రీవారిని దర్శనం చేసుకోవటానికి గంటన్నర నుండి రెండు గంటల సమయం కలిసొస్తుంది. ప్రతి గంటకు 4500 నుంచి 5000 మందికి శ్రీవారి దర్శన భాగ్యం కలుగుతోంది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లతో పాటు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాక భక్తులు ఆలయం బయట కిలోమీటర్ల కొద్ది క్యూ లైన్ లో నడవాల్సిన పని లేకుండా సర్వీస్ లైన్ ను అందుబాటులోకి తెచ్చి టీటీడీ తదనుగుణంగా ఏర్పాట్లు చేసింది.

# జనవరిలో కొత్త అక్రిడిటేషన్లు ఇస్తాం

● అక్రిడేషన్ల పాత జీవోను సవరించి కొత్త జీవో ఇస్తాం ● ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరిస్తాం ● ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంతో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి




బాపట్ల, నవంబర్ 05: రాష్ట్రంలోని జర్నలిస్టులకు జనవరిలో కొత్త అక్రిడేషన్లు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంగళవారం బాపట్లకు వచ్చిన ఆయనను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృఎందం కలిసింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్ని అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షుడు , తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఫోన్ లో మంత్రి తో మాట్లాడుతూ అనేక అంశాలను వివరించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే నేతలతో మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడేషన్లు కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని, గత ప్రభుత్వం అక్రిడేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో ను మార్పు చేస్తామని చెప్పారు. అందుకోసం కొత్త నిబంధనలకు సంభందించి నివేదిక తయారు చేస్తున్నామని, అందరితో మాట్లాడి త్వరలో ఫైనల్ చేస్తామని చెప్పారు. అర్హులందరికీ అక్రిడేషన్లు ఇచ్చే విధంగా ముందుకు వెళ్తామన్నారు. అలాగే జర్నలిస్టుల కోసం పని చేసే సంఘాలకు కూడా అక్రిడేషన్ కమిటీల్లో ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఇంటి స్థలం తో పాటు.. ఇళ్లు నిర్మించి ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా 2018 లో సీఎం హోదాలో చంద్రబాబు జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు నిధి కేటాయించడంతో పాటు గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టిన విషయాన్ని ఐవీ సుబ్బారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. దీనిపై పూర్తి స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించి వైసీపీ ప్రభుత్వం ఆపివేసిన జర్నలిస్టుల ప్రమాద భీమా పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి నిధులు ఇబ్బంది అయితే సొంతంగా నిధులు సమకూర్చి అయినా ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించి తీరుతామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రిని కలసిన వారిలో ఐవీ సుబ్బారావు తో పాటు జాతీయ సమితి సభ్యులు సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు,బాపట్ల జిల్లా అధ్యక్షులు రాంబాబు బాపట్ల జిల్లా యూనియన్ నాయకులు శ్రీనివాస రావు స్థానిక జర్నలిస్టులు ఉన్నారు.

# శ్వేత భవనం దక్కేదెవరికి?



- అగ్రరాజ్యం అమెరికా అధిపతి ఎవరు..?
- నువ్వా నేనా? అన్నట్లు డొనాల్డ్ ట్రంప్ - కమలా హారీస్‌ల మధ్య పోరు
- అమెరికా ఎన్నికలు ప్రపంచం అంతా ఉత్కంఠం



**అగ్రరాజ్యం అమెరికా ఎన్నికల ప్రచారం ముగిసింది. దీంతో న్యూహాంప్‌షైర్‌తో పాటు పలు ప్రాంతాల్లో అర్ధ రాత్రి నుంచే పోలింగ్ ప్రారంభమైంది. ఈ క్రమంలోనే ఎగ్జిట్ పోల్స్ తమ ఫైనల్ సర్వేలను వెల్లడించాయి. మొదటినుంచి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యంలో ఉన్నట్లు చెప్పినప్పటికీ.. అన్యూహ్యంగా పోలింగ్‌కు ఒక రోజు ముందు కమలా హారీస్ ముందంజలో ఉండబోతున్నట్లు అంచనాలు వెల్లడించాయి. అయితే ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఈ పోలింగ్‌లో నువ్వా నేనా అన్నతీరుగా పరిస్థితులు ఉన్నట్టు కనిపిస్తోందని రాజకీయ పరిశీలకుల అంచనా... మరిన్ని వివరాలలోకి వెళితే....**



అమెరికా ఎన్నికలు.. కమలా హారీస్, డోనాల్డ్ ట్రంప్ మధ్య హెూరాహెూరీ పోరుతో అమెరికా ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి, ఇంతకీ. అమెరికా అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేదెవరు..? అనేది చూస్తే, ఇద్దరిలో ఎవరు గెలుస్తారో ఎవరూ కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది. అయితే.. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో చాలావరకు రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల్లో ఏదో ఒకదానికి స్పష్టంగా మద్దతిచ్చేవే కావడంతో వాటిని సేఫ్ స్టేట్స్‌గా పిలుస్తారు. ప్రతి అధ్యక్ష ఎన్నికల్లోనూ సదరు రాష్ట్రాలను ఆయా పార్టీలే గెలుచుకుంటాయి. ఎటూ తేల్చుకోని ఓటర్లు ఎక్కువగా ఉండే కొన్ని రాష్ట్రాలపై పోటీ ఆధారపడడంతో స్వింగ్ స్టేట్స్‌గా మారాయి. నువ్వా? నేనా? అనేలా పోటీ ఉండే స్వింగ్ స్టేట్స్ అమెరికాలో ఏడున్నాయి. పెన్సిల్వేనియా, విస్కాన్సిన్, మిషిగన్, నార్త్ కరోలినా, జార్జియా, నెవడా, అరిజోనా.. ఈ ఏడు రాష్ట్రాల్లో 93 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. వీటిలో మెజారిటీ ఓట్లను సాధించినవారే అమెరికా అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకుంటారు.అధ్యక్ష పదవికి హెూరాహెూరి ప్రచారం జరిగింది... సర్వేలలో కూడా అంతుచిక్కని స్పష్టత,

## కమలా హారిస్, డోనల్డ్ ట్రంప్, ఇద్దరిలో ఎవరు గెలిస్తే భారత్‌కు ప్రయోజనం..??

అమెరికా ఎన్నికల ఫలితాలు భారత్‌తో సహా మొత్తం ప్రపంచంపై ప్రభావం చూపుతుంటాయి. ప్రపంచంలోని చాలా అంశాలు అమెరికా వైఖరిపై ఆధారపడి ఉంటాయి. భారత్ ఇప్పుడు తన వస్తువులను వీలైనంత త్వరగా విదేశాలకు విక్రయించాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. ట్రంప్ ప్రభుత్వం వస్తే అది పెద్ద అడ్డంకి కావొచ్చు.ట్రంప్ వాణిజ్య విధానం చాలా రక్షణాత్మకమైనది. ఆ అంచనాలను అందుకోవడం భారత్‌కు కఠినంగా ఉండవచ్చు.వలస విధానంలో ట్రంప్ కఠినంగా ఉంటారని, అది కూడా భారత ప్రయోజనాలకు ఇబ్బందిగా మారుతుంది., భారత ప్రభుత్వానికి, వాణిజ్యానికి ఇద్దరితో కొన్ని ప్రయోజనాలు, మరికొన్ని సవాళ్లు ఉన్నాయి, అయితే కమలహరిస్ విజయం సాధిస్తే ఇండియాకు ప్రయోజనంచేకూర్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరియు ప్రపంచ శాంతికి తోడ్పాటుగా శాంతి పరిరక్షణ చెప్పటడం జరుగుతుంది అని విశ్వాసం.. కమల పూర్వీకుల గ్రామంలో ప్రత్యేక పూజలు అధ్యక్ష ఎన్నికలలో భారత సంతతికి చెందిన కమలా హారిస్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు దీంతో ఆమె పూర్వీకుల గ్రామమైన తమిళనాడు లోని తులసేంద్రపురం ఆలయంలో స్థానికులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయం వద్ద 'ది డాటర్ ఆఫ్ ది ల్యాండ్' అంటూ బ్యానర్ ఏర్పాటు చేసి. కమలా హారిస్‌కు మద్దతు తెలియజేయడం జరిగింది, అదే విధంగా యావత్ భారత కమల గెలుపు కోసం ఎదురు చూస్తున్నారు, ప్రపంచ దేశాలలో అగ్రరాజ్యంగా అనుభూతి పొందుతున్న దేశానికి మన మూలాలు ఉన్న వారు అధిపతి కావాలి అని యావత్ భారత దేశం ఎదురుచూస్తుంది... కమలా గెలిస్తే తొలి మహిళా అధ్యక్షురాలిగా అధ్యక్ష పీఠం.. అధిరోహించిన వ్యక్తి అవుతారు..

## అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఓట్లు ఎవరికి?

సుమారు 26లక్షల భారతీయులు ఓట్లు ప్రభావం చూపే అవకాశం ఉంది, భారతీయులకు అమెరికా ఎన్నికల్లో వలసలు, వీసా విధానం ప్రధాన సమస్యలు. వలసలపై ట్రంప్ పాలసీ కూడా పెద్ద సమస్యగా మారింది. బైడెన్ ప్రభుత్వం అక్రమ వలసలను ఆపలేకపోయిందని ట్రంప్ విమర్శించడం జరిగింది. అమెరికాకు వస్తున్న భారతీయుల్లో ఎక్కువ మంది విద్యావంతులే. అయితే, ట్రంప్ అధ్యక్షుడు అయితే, వీసాల విషయంలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది, అని అదే విధంగా అక్కడ ప్రస్తుతం నివాసం ఉంటున్నవారు ఇంకా ఏమైనా కఠిన ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది ఏమో అని సందేహం వ్యక్తంచెయ్యడం జరుగుతుంది...



## ఎలక్టోరల్ కాలేజ్ వ్యవస్థ ఏంటి..?

ఇద్దరి భవితవ్యాన్ని తేల్చేది పాపులర్ ఓట్లు కాదు. ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లు. ఇంతకీ ఈ ఎలక్టోరల్ కాలేజ్ వ్యవస్థ ఏంటి? అధ్య క్షుడిని ఎవరు ఎన్నుకుంటారు? ప్రతి రాష్ట్రంలో జనాభా ఆధారంగా ఎలక్టోరల్ ఓట్లు ఉంటాయి. ప్రతి రాష్ట్రానికి ఇద్దరు సెనేటర్లు చొప్పున 100 మంది సెనేటర్లు కూడా ఉంటారు. రాజధాని వాషింగ్టన్‌లో ముగ్గురు సెనెటర్లు ఉంటారు. అంటే మొత్తం 103 మంది సెనేటర్లు. వీరు కాకుండా జనాభా ప్రాతిపదికన ఎలక్ట్రోరల్ కాలేజీలో ఓటేసేందుకు 435 మంది ప్రతినిధులు ఉంటారు. వీరినే ఎలక్టర్లు అంటారు. ఇవన్నీ కలిసి మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లు. అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమ ఎలక్టర్లను ముందే నిర్ణయిస్తాయి. ప్రజలు ఈ ఎలక్టర్లకే ఓట్లు వేసి గెలిపించుకుంటారు. కాలిఫోర్నియాకు అత్యధికంగా 54, టెక్సాస్‌కు 40 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా.. తక్కువ జనాభా గల వ్యోమింగ్‌కు 3 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి...

## మేజిక్ ఫిగర్ ఎంతంటే.?

అమెరికాలో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లున్నాయి. అందులో 270 ఓట్లు సాధించినవారు అధ్యక్ష పీఠాన్ని అధిరోహిస్తారు. 'విన్నర్ టేక్స్ ఆల్' విధానం ప్రకారం ఒక రాష్ట్రంలోని మెజార్టీ ఓట్లు సాధించిన అభ్యర్థి పార్టీకే అక్కడి మొత్తం ఓట్లు లభిస్తాయి. దీంతో పలు రాష్ట్రాల్లో ట్రంప్, కమల మెజార్టీ దక్కించుకోవడం ఖాయంగా మారింది. అయితే స్వింగ్ స్టేట్స్ (అటూ, ఇటుగా ఉండే) గా పిలవబడే రాష్ట్రాలే అధ్యక్షుడిని డిసైడ్ చేయనున్నాయి. ఈ లెక్కన కమలా హారిస్‌కు 226 ఓట్లు సాధిస్తారు. ట్రంప్‌కు మాత్రం 219 ఓట్లే వస్తాయి. దాంతో.. స్వింగ్ స్టేట్లలోని 93 ఓట్లు అత్యంత కీలకంగా మారాయి. ట్రంప్ గెలవాలంటే ఆ 93లో కనీసం 51 ఓట్లు సాధించాలి. హారిస్‌కు మాత్రం 44 ఓట్లు సరిపోతాయి. అలాగే.. 19 ఎలక్టోరల్ ఓట్లున్న పెన్సిల్వేనియా ఈసారి మొత్తం అమెరికా దృష్టినీ ఆకర్షిస్తోంది. అక్కడ నెగ్గిన అభ్యర్థే అధ్యక్షుడయ్యే అవకాశం 90 శాతం వరకూ ఉండడంతో పెన్సిల్వేనియాలో హారిస్, ట్రంప్ మధ్య హెూరాహెూరీ పోటీ నెలకొంది.

## విజేతను ఎప్పుడు ప్రకటిస్తారు అంటే...

అమెరికాలో బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పోలింగ్ పూర్తయిన రోజు సాయంత్రం నుంచే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. 2020లో ఓట్లను లెక్కించడానికి కొన్ని రోజుల సమయం పట్టింది. అందువల్ల ఫలితాల ప్రకటన ఆలస్యమైంది. ఎలక్టోరల్ కాలేజీకి ఎంపికైన ప్రతినిధులు డిసెంబరు 17న సమావేశమై అమెరికా అధ్యక్షులు ఎవరు అని ఎన్నుకుంటారు... ప్రముఖ పోలింగ్ గురు నేట్ సిల్వర్‌కు చెందిన 'ఫైవ్ థర్టీ ఎయిట్' తన తుది సర్వేను గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత విడుదల చేసినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. దీనిలో నిన్నటి వరకు ట్రంప్ ఆధిక్యంలో ఉన్న చోట కమల పుంజుకొన్నట్లు వెల్లడించింది. ఇక స్వింగ్ స్టేట్స్‌లో పోటీ ఫలితాలను అంచనా వేయలేనంతగా ఉందని పేర్కొంది.

పోలింగ్ గణాంకాలను ఆధారంగా చేసుకుని ఫలితాలపై 80వేల విధానాలుగా పరిశీలనలు చేసి ఈ అంచనాలను వెల్లడించారు. దీనిలో కమల గెలించేందుకు 50.015శాతం అవకాశాలున్నట్లు తేలింది. ట్రంప్‌నకు 49.985 శాతం ఛాన్స్ ఉందని పేర్కొంది. మెజార్టీ స్వల్పంగానే ఉండటంతో తీవ్ర ఉత్కంఠ తప్పని పరిస్థితి నెలకొంది. దిహారిస్ ఎక్స్-ఫోర్బ్స్ నిర్వహించిన సర్వేలో కమల ముందంజలో ఉన్నట్లు తేలింది. ఆమెకు 49శాతం మంది పట్టం కట్టగా ట్రంప్‌నకు 48 శాతం మంది మద్దతు తెలిపారు. ఎన్‌బీఎస్ న్యూస్ తుది పోల్స్‌లో కూడా డెమోక్రట్లు, రిపబ్లికన్ల మధ్య హెూరాహెూరీ పోరు తప్పదని తేలింది. కానీ, అబార్షన్ చట్టాలు, పార్టీ నేతల్లో ఉత్సాహం హారిస్‌కు బలం కాగా.. ఆర్థికవ్యవస్థ, ధరల అంశం ట్రంప్‌నకు అనుకూలంగా మారాయని తెలిపింది. ఇద్దరూ 49శాతం ఓట్లతో నిలవనున్నట్లు పేర్కొంది. ఇక యాహూ న్యూస్-యూగవ్‌లో కూడా ఇద్దరికీ 47శాతం లభించాయి. ఇక పీబీఎస్ న్యూస్-ఎన్‌పీఆర్-మారిస్ట్ సర్వేలో కూడా హారిస్‌కే ఆధిక్యం ఉన్నట్లు పేర్కొంది. ఉపాధ్యక్షురాలు 51శాతం ఓట్లతో ముందంజలో ఉండగా.. ట్రంప్‌నకు 47 శాతం లభించాయి. మార్నింగ్ కన్సల్ట్ తుది సర్వేలో కూడా కమల 49శాతం ఓట్లు సాధించనుందని పేర్కొనగా.. ట్రంప్ 46 శాతంతో సర్దుకోవాల్సి వచ్చింది. ఎకానమిస్ట్-యూగవ్ నిర్వహించిన సర్వేలో మాత్రం హారిస్‌కు 3శాతం ఆధిక్యం లభించింది. ఆమెకు 49శాతం.. ట్రంప్‌నకు 47 శాతం లభించాయి.







**జాజుల దినేష్, 9666238266**

### సర్వేలు ఎవరిమాట వారిదే...

అమెరికా ఎన్నికల్లో తుది ప్రచారం ముగిసింది. న్యూహాంప్‌షైర్ వంటి రాష్ట్రాల్లో అర్ధరాత్రి నుంచే పోలింగ్ మొదలైంది. చాలా సంస్థలు తమ ఫైనల్ సర్వే నివేదికలను వెలువరించాయి.

నిన్నటి వరకు ట్రంప్ ఆధిక్యంలో ఉన్న కొన్ని చోట్ల ఇప్పుడు కమలా హారిస్ మళ్లీ పుంజుకొన్నట్లు చెబుతున్నాయి.





# 2036 ఒలింపిక్స్ భారత్‌లో.. ఐఓఏ లేఖ

ఒలింపిక్స్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సమాయత్తమవుతోంది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు ఆసక్తిగా ఉన్నామని తెలియజేస్తూ ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) లేఖను పంపినట్లు వార్తలు వస్తున్నాయి. అక్టోబర్ 1వ తేదీనే ఈ లేఖను పంపినట్లు జాతీయ మీడియా పేర్కొంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తామని, ఈ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గమని గతంలో ప్రధాని నరేంద్ర మోదీ అన్న విషయం తెలిసిందే. 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం దేశప్రజలంతా ఉత్సాహంగా ఉన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చేస్తాం. ఏ విషయంలోనూ వెనకడుగు వేయం. ఒలింపిక్స్ నిర్వహణ 140 కోట్ల భారతీయుల కల. అలాగే 2029 యూత్ ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం'అని ఓ సమావేశంలో మోదీ అన్నారు. ఇప్పటికే 2028 లాస్ ఏంజిల్స్, 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ వేదికలు ఖరారయ్యాయి. దాంతో అన్ని దేశాల చూపు 2036 ఒలింపిక్స్‌పై పడింది. ఈ ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల రేసులో భారత్ ఉందని ఇండియన్ ఒలింపిక్ కమిటీ గతంలో పేర్కొంది. 2025 ఐఓసీ అధ్యక్ష ఎన్నికల తర్వాత 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేయనున్నారు. బిడ్డింగ్ నిర్వహించకుండా ఆసక్తి ఉన్న దేశాల నుంచి దరఖాస్తులను పరిశీలించి ఐఓసీ నాయకత్వ విభాగం ఆతిథ్య హక్కులను కట్టబెట్టనుంది.

# శతకవీరా సరిలేరు నీకెవ్వరూ








శతకవీరా నీకు వందనం.. ద్విశతకధీరా నీకు అభివందనం..! నీవో పరుగుల యంత్రం.. దాసోహం నీకు మైల్ స్టోన్ మంత్రం..! నీవు ఆడితే ఓ విజయం.. నీవు నిలబడితే ఓ ప్రభంజనం..! వయసుకు మించిన పరిణతి.. శిఖరాన్ని మించిన ఆట.. ప్రపంచాన్ని జయిస్తున్న రికార్డుల వేట..! సారథిగా సరిలేరు నీకెవ్వరూ.. ప్లేయర్‌గా సరిరారు నీకెవ్వరూ..! ఇక నిలువదు ఏ రికార్డు మున్ముందు.. శతకాల అర్ధసెంచరీని మించావు.. క్రికెట్ దేవుడి దరి చేరుతున్నావు..! టన్నుల కొద్ది పరుగుల చేస్తున్నావు.. దిగ్గజాలను కనుమరుగు చేస్తున్నావు..! నీ ఆటను ఇలానే కొనసాగించు.. మమ్మల్ని అలానే అలరించు..! సమకాలీన క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ అంతా ఒకవైపు.. విరాట్ కోహ్లీ ఒక్కడే ఒక వైపు.. ఒకప్పుడు అతని మాటలో మాత్రమే దూకుడెక్కువ అన్న వాళ్లకు బ్యాట్‌తోనే బదులిచ్చాడు. క్రీజులోకి వచ్చి ప్రత్యర్థులకు దడ పుట్టించాడు.. ఎంతలా అంటే 'మనం తప్పు చేయడానికి వీల్లేదు జాగ్రత్త... క్రీజ్‌లో కోహ్లీ ఉన్నాడు..! అని ప్రతి కెప్టెన్ తమ ఆటగాళ్లను హెచ్చరించే అంతా.. ఒకప్పుడు సచిన్.. ఇప్పుడు కోహ్లీ అని అందరూ చెప్పుకునేంతా.. అతి తక్కువ సమయంలోనే అన్ని ఫార్మాట్లలో ఈ తరం చూసిన అత్యుత్తమ ఆటగాడిగా అవతరించాడు. మైదానంలో తిరుగులేని శక్తిగా, భారత క్రికెట్ ముఖచిత్రంగా ఎదిగిన ఈ స్టార్ ప్లేయర్ మంగళవారం(నవంబర్5)తో 36వ ఏట అడుగెడుతున్న సందర్భంగా అతని కెరీర్ విశేషాలు..

**బాల్ బాయ్‌గా :** ఢిల్లీలో భారత్ టెస్టు మ్యాచ్ ఆడుతోంది. బౌండరీ లైన్ వద్ద మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఫీల్డింగ్. గీత అవతల ఉన్న ఓ 10 ఏళ్ల పిల్లాడు ఒక్కసారైనా తనవైపు చూడకపోతాడా అని ఆశతో చేయి ఊపుతూనే ఉన్నాడు. ఆ పిల్లాడి ఉత్సాహం గమనించిన సెహ్వాగ్ ఓ చిరు నవ్వు నవ్వాడు. అంతే ఆ పిల్లాడు పట్టరాని సంతోషంలో మునిగిపోయాడు.

### కోహ్లీకి బర్త్‌డే విషెస్ చెప్పిన
## మహిళా ఫుట్‌బాలర్‌పై ట్రోలింగ్




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నేడు(నవంబర్ 5) 36వ జన్మదినం జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీకి అభిమానులు, మాజీ, సహచర క్రికెటర్లు, సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేస్తున్నారు. కెరీర్‌లో కోహ్లీ మరిన్ని ఘనతలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. అతనికి సంబంధించిన చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లను గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇటలీ మహిళా ఫుట్‌బాలర్ అగటా ఇసాబెల్లా సెంటాస్సో ఎక్స్‌వేదికగా విరాట్ కోహ్లీకి బర్త్‌డే విషెస్ తెలియజేసింది. విరాట్ కోహ్లీని ట్యాగ్ చేస్తూ..'హ్యాపీ బర్త్‌డే.. ఆల్ ది బెస్ట్.. నీ ఇటలీ అభిమాని'అని ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు ఇండియా జెర్సీ ధరించిన తన ఫొటోను జత చేసింది. అయితే ఈ పోస్ట్‌పై భారత అభిమానులు విమర్శలు గుప్పించారు. 'క్రికెట్, కోహ్లీ గురించి ఏమాత్రం తెలియని నువ్వు.. లైక్స్, పాపులారిటీ కోసం ఈ పోస్ట్‌లు పెడుతున్నావ్. బాగుంది'అంటూ విమర్శలు గుప్పించారు. మరికొందరు జుగుప్సాకరమైన రీతిలో ట్రోల్ చేశారు. ఈ ట్రోలింగ్‌కు అగటా ఇసాబెల్లా తనదైన శైలిలో బదులిచ్చింది. విరాట్ కోహ్లీ గురించి పోస్ట్ చేసిన ప్రతీసారి.. కొందరు నెగటివిటీని తీసుకొస్తారని అసహనం వ్యక్తం చేసింది. 'విరాట్ కోహ్లీ, క్రికెట్ గురించి పోస్ట్ చేసిన ప్రతీ సారి కొంతమంది విమర్శలు చేస్తుంటారు. నిజంగా ఇలా ఎందుకు చేస్తారో అర్థం కావడం లేదు. నమస్తే'అని ట్వీట్ చేసింది. విరాట్ కోహ్లీ అంటే నచ్చని ఓ వర్గం ఉదయం నుంచి అతనికి వ్యతిరేకంగా ట్విటర్ వేదికగా ట్రోలింగ్ చేస్తోంది. విరాట్ కోహ్లీ అభిమానులను రెచ్చగొట్టేలా '%జనూఖూ× దీూాజఖ ణూ%'అనే హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేసారు. రోహిత్ శర్మ, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌మని చెప్పుకుంటున్న కొందరు ఆకతాయిలు సోషల్ మీడియా వేదికగా కింగ్ కోహ్లీని టార్గెట్ చేస్తూ ఉదయం నుంచి పోస్ట్‌లు పెట్టారు. ఆర్‌సీబీ ఇంకా ఐపీఎల్ టైటిల్ గెలవలేదనే విషయాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు పేల్చారు. మహిళల టీమ్ మాత్రమే విజేతగా నిలవడంతో.. కోహ్లీకి చీరకట్టిన మార్ఫింగ్ ఫొటోలను షేర్ చేశారు. ధోనీ ముందు కోహ్లీ పిల్ల బచ్చా అని కామెంట్ చేశారు. ఈ ట్రోలింగ్‌ను కోహ్లీ అభిమానులు తిప్పికొట్టారు. ఇటలీ మహిళా ఫుట్‌బాలర్ అగటా ఇసాబెల్లాకు కూడా కోహ్లీ ఫ్యాన్స్ అండగా నిలిచారు.

# పురుషాంగం లేదు.. గర్భాశయం లేదు..!




పారిస్ ఒలింపిక్స్ 2024లో స్వర్ణ పతకం సాధించిన అల్జీరియా మహిళా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ పురుషుడని తేలడం సంచలనంగా మారింది. ఒలింపిక్స్ సమయంలోనే ఇమానె ఖెలిఫ్ మహిళా కాదంటూ ఆమె ప్రత్యర్థులు చేసిన ఆరోపణలను ఒలింపిక్స్ కమిటీ పట్టించుకోలేదు. ఆమెను పోటీలకు అనుమతించడంతో విజేతగా నిలిచి స్వర్ణం సాధించింది. ఆమె బంగారు పతకం గెలిచినా.. ఇమానె జెండర్‌పై సందేహాలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇమానె ఖెలిఫ్ లింగ్ గుర్తింపునకు సంబంధించిన మెడికల్ రిపోర్ట్ లీకవ్వడం.. అందులో ఆమె మహిళ కాదని తేలడం క్రీడా వర్గాలను షాక్‌కు గురి చేసింది. ఇమాన్ ఖెలిఫ్‌కు పురుషుల తరహా శరీరాకృతితో పాటు క్లినికల్ లక్షణాలు ఉన్నాయని ఆ రిపోర్ట్‌లో స్పష్టమైంది. ఈ నివేదికను ఓ ఫ్రెంచ్ జర్నలిస్ట్ బయటపెట్టాడు.

ఇమాన్ ఖెలిఫాకు గర్భాశయం కూడా లేదని, పురుషుల్లో ఉండే క్రోమోజోమ్స్ ఉన్నాయని ఆ మెడికల్ రిపోర్ట్‌లో స్పష్టమైంది. ఇమాన్ ఖలీఫ్‌కు అంతర్గత వృషణాలు ఉన్నాయని ఆ మెడికల్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అయితే ఇమాన్ ఖలీఫ్‌కు 5-ఆల్ఫా రిడక్టేజ్ లోపం ఉందని, ఈ సమస్య మగవారిలో మాత్రం ఉంటుందని ఆ రిపోర్ట్‌లో ప్రస్తావించారు. ఈ లోపం ఉన్న మగవారికి మీసాలు, గడ్డం ఉండవని పేర్కొన్నారు. ఈ రిపోర్ట్ వెల్లడించిన విషయాలతో తీవ్ర దుమారం రేగుతోంది. ఒలింపిక్ కమిటీపై క్రీడా ప్రేమికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆమె స్వర్ణ పతకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ సైతం ఆమె స్వర్ణాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

పారిస్ ఒలింపిక్స్‌లో చైనాకు చెందిన మహిళా బాక్సర్ యంగ్ లూయిపై 5-0తో గెలిచి ఖెలిఫ్ స్వర్ణం సాధించింది. ఓ బౌట్‌లో 46 సెకన్లలోనే ప్రత్యర్థిని మట్టికరిపించింది. ఆ సమయంలోనే ఖెలిఫ్ మహిళా కాదంటూ పోటీదారులు ఆరోపించారు. కానీ ఒలింపిక్ కమిటీ పట్టించుకోలేదు. వాస్తవానికి వరల్డ్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఇమానె ఖెలిఫ్‌పై 2023లోనే నిషేధం విధించింది. వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనకుండా అనర్హత వేటు వేసింది. వైద్య పరీక్షల్లో అతను పురుషుడని తేలడంతోనే ఈ నిర్ణయం తీసుకుంది. ఆమె ఈ నిర్ణయాన్ని సవాల్ చేయగా.. పారిస్ ఒలింపిక్స్‌కు అనుమతిచ్చారు. అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ కూడా ఖెలిఫ్ మహిళనే అంటూ పేర్కొని ఒలింపిక్స్‌కు అనుమతిచ్చింది. తాజా రిపోర్ట్‌లో పురుషుడని తేలడంతో స్వర్ణపతకం వెనక్కి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

### గంభీర్ సూపర్ కోచింగ్‌తోనే
## ఈ ఘోర పరాజయాలు




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవా స్కర్ విమర్శలు గుప్పిం చాడు. హెడ్ కోచ్‌గా గంభీర్ పనితీరు గురించి టీమిండియా సాధించిన ఫలితాలే మాట్లాడుతాయని అస హనం వ్యక్తం చేశాడు. హెడ్ కోచ్‌గా గంభీర బాధ్యతలు చేపట్టిన 6 నెలల కాలంలోనే భారత్ రెండు ఘోర పరాజయాలు మూటగట్టుకుందని, ఈ ఫలితాలను బట్టే గంభీర్ పనితీరును అర్థం చేసుకోవచ్చన్నాడు. గంభీర్ పర్యవేక్షణలో శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా టీ20 సిరీస్ గెలిచి వన్డే సిరీస్ కోల్పోయింది. సుదీర్ఘ కాలం తర్వాత శ్రీలంక చేతిలో ద్వైపాక్షిక సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో టెస్ట్, టీ20 సిరీస్ గెలిచినా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్‌కు గురైంది. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై టీమిండియా క్లీన్ స్వీప్‌కు గురవ్వడం ఇదే తొలిసారి. ఈ పరాజయం అనంతరం ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గంభీర్ పనితీరుపై గవాస్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'భారత కోచింగ్ టీమ్ గురించి జట్టు సాధించిన ఫలితాలే మాట్లాడుతాయి. శ్రీలంకలో సుదీర్ఘ కాలం తర్వాత టీమిండియా వన్డే సిరీస్ కోల్పోయింది. ఇప్పుడు న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్‌కు గురై ఘోర పరాజయం చవిచూసింది. ఈ ఫలితాలే వారి పని తీరును చెబుతున్నాయ నుకుంటున్నా. ఈ పరాజయాలకు టీమిండియా మేనేజ్‌మెంట్ బాధ్యత తీసు కోవాలి. ప్రతీ జట్టుకు నిర్ణయాలు తీసుకునే టీమ్ ఉంటుంది. ఇందులో కెప్టెన్, వైస్ కెప్టెన్, కోచ్ ఉంటారు. ఈ ముగ్గురు కలిసి జట్టుకు సంబంధించిన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆ నిర్ణయాలు వర్కౌట్ కాకపోతే ఇలాంటి ఫలితాలే ఎదురవుతాయి. ఈ ఓటములకు కూడా టీమిండియా మేనేజ్‌మెంటే తీసుకున్న నిర్ణయాలే కారణమని నేను భావిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమైతే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై కూడా వేటు పడుతోంది. బ్యాటింగ్‌లో సత్తా చాటకపోతే ఈ సీనియర్ ఆటగాళ్లను కూడా పక్కనపెట్టి కుర్రాళ్లతో కూడిన జట్టును ఇంగ్లండ్‌కు పంపిస్తారు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు బీసీసీఐ అధికారులు సైతం టీమిండియా.. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరకపోతే రోహిత్, కోహ్లీల కెరీర్‌లకు ఎండ్ కార్డ్ పడుతుందనే సంకేతాలు ఇచ్చారు. 'భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించకపోతే... సూపర్ సీనియర్స్ అంతా జట్టుకు దూరమవుతారు. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే జట్టుకు ఎంపికవ్వరు. అదే జరిగితే నలుగురు సీనియర్లు సొంత గడ్డపై చివరి టెస్ట్ ఆడినట్లే.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు.



### విరాట్ కోహ్లీ బయోపిక్‌లో
## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్

టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పుట్టిన రోజు సందర్భంగా ఓ ఆసక్తికర న్యూస్ వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ బయోపిక్‌ను నిర్మించేందుకు బాలీవుడ్‌కు చెందిన ఓ బిగ్ ప్రొడక్షన్ హౌస్ ప్లాన్ చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇందులో విరాట్ కోహ్లీ పాత్రను టాలీవుడ్ హీరో, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పోషిస్తారని, అతి త్వరలోనే ఈ బయోపిక్‌కు సంబంధించి అధికారిక ప్రకటన రానుందని సమాచారం. అయితే గతంలోనే ఈ వార్తలు చక్కర్లు కొట్టగా.. రామ్ చరణ్ టీమ్ ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. కోహ్లీ బయోపిక్‌కు సంబంధించి ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేసింది. అయినా ఈ వార్తలకు బ్రేక్ పడటం లేదు. కోహ్లీ బర్త్ డే సందర్భంగా మరోసారి ఈ బయోపిక్ వార్త వైరల్‌గా మారింది.

ఒకవేళ కోహ్లీ బయోపిక్ తీసినా.. తన సతీమణి బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ సాయంతో అతనే తన పాత్రను పోషిస్తాడని, కోహ్లీకి కూడా మంచి యాక్టింగ్ స్కిల్స్ ఉన్నాయని అతని ఫ్యాన్స్ అంటున్నారు. తమ బయోపిక్‌ను అనుష్క శర్మనే నిర్మిస్తుందని, ఇతరులకు ఎందుకు అవకాశం ఇస్తుందని ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన తర్వాతే విరాట్ కోహ్లీ బయోపిక్ వచ్చే అవకాశం ఉంది. మంగళవారం(నవంబర్ 5)తో కోహ్లీ 36వ ఏట అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా కోహ్లీకి సహచర, మాజీ క్రికెటర్లతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ ప్రస్తుతం పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నారు. న్యూజిలాండ్‌తో ఇటీవల ముగిసిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యాడు. 6 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 93 పరుగులే చేశాడు. కోహ్లీ, రోహిత్ వైఫల్యం కారణంగా టీమిండియా మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా వేదికగా జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది.

# పుణెరి పల్టాన్ జోరు

- ఉత్కంఠ పోరులో బెంగళూరు విజయం!




ప్రోకబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) 11వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ పుణెరి పల్టాన్ జోరు కొనసాగుతోంది. ఐదో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో పుణెరి పల్టాన్ 49-30 తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. మ్యాచ్ ఆరంభం నుంచే పుణెరి పల్టాన్ దూకుడు కనబర్చింది. ఫస్టాఫ్‌లో గుజరాత్ జెయింట్స్‌ను రెండు సార్లు ఆలౌట్ చేసి 30-9తో 21 పాయింట్ల ఆధిక్యం సాధించింది. సెకండాఫ్‌లో గుజరాత్ జెయింట్స్ పుంజుకున్నా.. పుణెరి పల్టాన్ పట్టు వదల్లేదు. ఆఖరి వరకు ఆధిక్యం కాపాడుకొని



భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. పుణెరి పల్టార్ తరపున ఆకాశ్ షిండే 11 పాయింట్స్ సాధించగా.. పంకజ్ మోహితే 8 పాయింట్స్ రాబట్టాడు. గుజరాత్ జెయింట్స్ జట్టులో గుమన్ సింగ్ 12 పాయింట్లతో రాణించినా ఫలితం లేకపోయింది. 7 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన పుణెరి పల్టాన్ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

**బెంగళూరుకు రెండో విజయం..**

మరో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ 36-32 తేడాతో తమిళ్ తలైవాస్‌ను ఓడించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ అసాధారణ ప్రదర్శనతో విజయాన్నందుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దాంతో ఫస్టాఫ్ ముగిసే సమయానికి బెంగళూరు బుల్స్ 14-13తో ఒక్క పాయింట్ ఆధిక్యంలో నిలిచింది. తమిళ్ తలైవాస్ రైడింగ్‌లో తడబడటంతో బెంగళూరు పై చేయి సాధించింది.

సెకండాఫ్‌లోనూ ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. అయితే తమిళ్ తలైవాస్ ట్యాక్లింగ్‌లో చేసిన తప్పిదాలు బెంగళూరు విజయానికి కలిసొచ్చాయి. ఎలాంటి తప్పిదం చేయకుండా ఆఖరి వరకు ఓపికగా ఆడిన బెంగళూరు లీగ్‌లో రెండో విజయాన్ని నమోదు చేసింది. బెంగళూరు తరపున అజింక్యా పవర్ 6, సురిందర్ దెహాల్ 5, అక్షిత్ 6 పాయింట్స్‌తో రాణించారు. తమిళ్ తలైవాస్ తరపున నరేందర్ కండోల 6 పాయింట్స్‌తో, సచిన్ 5 పాయింట్స్‌తో రాణించినా ఫలితం లేకపోయింది.

## జూనియర్స్ బ్యాట్మింటన్ ఛాంపియన్‌షిప్

- 2024 వేడుకల్లో పాల్గొన్న క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించాము: మంత్రి వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించామని క్రీడా సంఘాల తోడ్పాటుతో ఇటువంటి మరిన్ని క్రీడా పోటీలు నిర్వహణ జరగడం పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఇండోర్ స్టేడియాలు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని, అమరావతిలో దేశంలోని అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తున్నారని తెలిపారు.

# 'తండేల్' ఎప్పుడు రిలీజ్ చేసినా అది పండగే



యువ సామ్రాట్ నాగ చైతన్య హీరోగా, చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్' విడుదలకు సిద్ధమవుతోంది. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మకమైన గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తుండగా, రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. తండేల్ ఫిబ్రవరి 7, 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. వాలెంటైన్స్ డే కి ముందు సినిమా రిలీజ్ కావడం, సీజన్‌లోని రొమాంటిక్ మూడ్‌ను క్యాపిటలైజ్ చేసుకునే పర్ఫెక్ట్ ఆపర్చునిటీ. రిలీజ్ డేట్ పోస్టర్‌లో లీడ్ పెయిర్ నాగ చైతన్య మరియు, పల్లవి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇది అందమైన సముద్ర నేపథ్యంలో సెట్ చేయబడింది. ఈ పోస్టర్ వారి పాత్రలు మధ్య డీప్ లవ్‌ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందన రావడంతో సినిమాపై భారీ బజ్ ఏర్పడింది. బ్లాక్‌బస్టర్ హిట్ 'లవ్ స్టోరీ' తర్వాత నాగ చైతన్య, సాయిపల్లవి జోడిని మరోసారి తెరపై చూడటానికి అభిమానులు ఎంతగానో ఎదురుచుస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఈ మూవీని రూపొందిస్తున్నారు. లవ్, యాక్షన్, డ్రామా, అడ్రినలిన్ రష్ మూమెంట్స్ బ్లెండ్‌తో ఈ సినిమా అద్భుతంగా వుండబోతోంది.

## హారర్, డివోషనల్ కాన్సెప్ట్‌తో "ఎర్రచీర - ది బిగినింగ్"



బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. డిసెంబర్ 20న "ఎర్రచీర - ది బిగినింగ్" తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. సినిమా గ్లింప్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ - "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమా గ్లింప్స్ ను కార్తీకమాసం పర్వదినం సందర్భంగా ఈ పెద్దల చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. యాక్షన్, మదర్ సెంటిమెంట్‌తో ఈ సినిమాను రూపొందించాను. సినిమాలోని 22 పాత్రలతో పాటు ఎర్రచీర కూడా 23వ పాత్ర పోషిస్తుంది. మొత్తం 45 నిమిషాలు గ్రాఫిక్స్ ఉంటాయి. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నాం. బేబి సాయితేజస్విని నటన మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ కథలో డివోషనల్ టచ్ కూడా ఉంటుంది. డిసెంబర్ 20వ తేదీన తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమాను విడుదల చేయబోతున్నాం. మరిన్ని ప్రెస్ మీట్స్ లో ఇంకా డీటెయిల్డ్ గా మూవీ హైలైట్స్ తెలియజేస్తాను అన్నారు.

## "రెడీ" సినిమాలా "ధూం ధాం"


### - డైరెక్టర్ శ్రీనువైట్ల



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. తాజాగా హైదరాబాద్‌లో "ధూం ధాం" ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ - టాలీవుడ్ లో 20 ఏళ్ల జర్నీ పూర్తి చేసుకున్న మా రామజోగయ్య శాస్త్రికి శుభాకాంక్షలు. "ధూం ధాం" సినిమా సాంగ్స్ చాలా బాగున్నాయి. ఫస్టాఫ్ ప్లెజంట్ గా ఉండి, సెకండాఫ్ హిలేరియస్ గా ఉందని ఈ సినిమాకు వర్క్ చేసిన నా ఫ్రెండ్స్ చెప్పారు. మా రెడీ సినిమా అప్పుడు కూడా సెకండాఫ్ హిలేరియస్‌గా ఉందనే టాక్ బిఫోర్ రిలీజ్ కే వచ్చింది. రెడీ సినిమాలా "ధూం ధాం" కూడా బ్లాక్ బస్టర్ ఎంటర్ టైనర్ కావాలి. అందరినీ మంచితనంతో ఎలా టీమ్ వర్క్ చేయించుకోవాలో రామ్ కుమార్ కి తెలుసు. ఆయన వాళ్ల అబ్బాయి కోసం సినిమాకు సంబంధించిన నాలెడ్జ్ మొత్తం తెలుసుకున్నారు. అలాంటి ఫాదర్ ఉన్నందుకు చేతన్ అదృష్టవంతుడు. చేతన్ కూడా తండ్రి గర్వపడే స్థాయికి వెళ్లాలి. "ధూం ధాం" సినిమాకు మా గోపీ మంచి స్క్రిప్ట్ చేశాడు. సాయి కిషోర్ ప్యాషనేట్ గా రూపొందించాడు. ఈ సినిమా పెద్ద సక్సెస్ అందుకోవాలి అన్నారు.

## శ్రీచక్రం.. 'రహస్యం ఇదం జగత్'

సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి... శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఓ కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తి పాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూని వర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. .నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు కోమల్ ఆర్ భరద్వాజ్ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.



**మీ నేపథ్యం ఏమిటి:**

నాకు చిన్నప్పటి నుంచే నాకు సినిమాలంటే చాలా ఆసక్తి. మా నాన్న స్టేజీ షోలకు రైటర్. అమ్మ కూడా కవితలు రాస్తుంటేవారు. మా ఇంటి వాతావరణం నుంచే నాకు సినిమాలపై ఆస్తక్తి పెరిగింది. చిన్నప్పటి నుంచే నేను దర్శకుడవుతాను అని ఇంట్లో చెప్పేవాడిని. అమెరికా వెళ్లి ఎం.ఎస్ చేశాను. ఇక నా గురించి నేను రియలైజ్ అయిన తరువాత ఫిలిం స్కూల్‌లో జాయిన్ అయ్యాను. ఆ తరువాత చాలా షార్ట్ ఫిలింస్ చేశాను. చాలా అవార్డులు కూడా దక్కాయి. ఇక సినిమా తీయగలను అనే కాన్ఫిడెన్స్ వచ్చిన తరువాత రహస్యం ఇదం జగత్ సినిమా చేశాను.

**సైన్స్ అండ్ మైథలాజికల్‌గా కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీయాలని ఎందుకనిపించింది?**

దర్శకుడిగా ఒక వైవిధ్యమైన కొత్త కథలో రావాలని అనుకున్నాను. ఆ సమయంలోనే ఈ కథ నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఇండియాకు చెందిన శ్రీ చక్రం గురించి అమెరికాలో అన్వేషణ జరిగింది. శ్రీ చక్రం గురించి తవ్వకాలు జరిగిన ప్రదేశం నేను వుండే ప్లేస్‌కు చాలా దగ్గరగా వుంటుంది. శ్రీ చక్రం కోసం జరిగిన అన్వేషణ. నన్ను బాగా ఇన్‌స్పైయిర్ చేసింది. ఈ కథను ఇంట్రెస్టింగ్ చెప్పొచ్చు అనిపించింది. మన కథను, మన పురాణాల కథను తీసుకుని ఫిక్షన్‌ను యాడ్ చేసి లార్జన్‌దేన్ లైఫ్ కథ చెప్పాలి అనుకోని చెప్పాను.వామ్ హోల్ కాన్సెప్ట్‌తో ఇతర లోకాలకు ట్రావెల్ కావొచ్చు. సైన్స్ ప్రకారం వామ్‌హోల్స్‌తో ట్రావెల్ చేస్తే ఇంకో టైమ్‌లోకి వెళతాం అని చెప్పే కథ ఇది.

**ఈ కథలో వున్న ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏమిటి?**

ఈ కథలో ఆడియన్స్ బాగా థ్రిల్‌గా ఫీలయ్యే అంశాలు చాలా వున్నాయి. మన కథలు, మన పురాణాలు గురించి మన పూర్వీకులు గురించి ఈ సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ పాయింట్స్ వున్నాయి. సైన్స్, వామ్ హోల్స్ గురించి ముందే పురాణాల్లో రాశారు. ఈ సినిమా చూసిన వాళ్లు చాలా మంచి ఎక్స్‌పీరియన్స్‌ను పొందుతారు.

## 'జాతర' పెద్ద విజయం సాధించి మంచి లాభాల్ని తెచ్చి పెట్టాలి



సతీష్‌బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'జాతర'. దీయా రాజ్ హీరోయిన్ గా నటించారు. ఈ చిత్రాన్ని గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్‌ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో 'జాతర' తెరకెక్కింది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 8న థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో జాతర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సోమవారం నాడు నిర్వహించారు.

సతీష్‌బాబు మాట్లాడుతూ.. 'యథార్థ సంఘటనల ఆధారంగా ఈ కథ రాశాను. నిర్మాతలకు ఈ పాయింట్ చెప్పినప్పుడు వాళ్లకి చాలా నచ్చింది. 2016లో కథ స్టార్ట్ చేశాను. మధ్యలో కరోనా వచ్చింది. ఆ తరువాత ఇంకాస్త టైం తీసుకుని జాతర చిత్రాన్ని చేశాం. ఊరి కట్టుబాట్లు, ఆ తంతులు, అందులో జరిగే ఘటనల గురించి చూపించాం. ఈ చిత్రానికి నిర్మాతలు బ్యాక్ బోన్‌లా నిలబడ్డారు. నటుడిగా, దర్శకుడిగా ఇది నాకు మొదటి సినిమా. నేను అడిగిన విజువల్స్, ఫ్రేమింగ్స్ ఇచ్చిన కెమెరామెన్ ప్రసాద్ గారికి థాంక్స్. పది మంది ఎమోషన్స్‌ను సింగిల్ కారెక్టర్‌లో చూపించిన ఆర్కే నాయుడు గారికి థాంక్స్. హీరోయిన్ దీయా గారు ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోతారు. సినిమాకు పని చేసిన ఆర్టిస్టులకి అందరికీ థాంక్స్. నవంబర్ 8న రాబోతోన్న మా చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు.

ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. 'మేం మా ఊర్లో గుడి కట్టించాం. అక్కడ ఉన్న దేవత విగ్రహాన్ని కదల్చాలని అనుకున్నాం. కానీ వద్దని అంతా వారించారు. ఈ జాతర మూవీ కాన్సెప్ట్ కూడా అదే. మంచి కథ ఉంటే.. హీరో, దర్శకుల గురించి జనాలు అంతగా పట్టించుకోరు. కొత్తగా వచ్చిన సతీష్ హీరో, రైటర్, డైరెక్టర్ అయ్యాడు. రిషభ్ శెట్టిలా పెద్ద హీరో, పెద్ద దర్శకుడు కావాలని కోరుకుంటున్నాను. ట్రైలర్ అయితే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

శివ బాలాజీ మాట్లాడుతూ..లి 'జాతర ట్రైలర్‌ను చూశాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. హీరో, దర్శకుడు సతీష్ బాబుకు ఆల్ ది బెస్ట్. ఈ మూవీ చాలా పెద్ద హిట్ అవ్వాలి. నిర్మాతలకు మంచి లాభాలు రావాలి' అని అన్నారు.

## యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రోటి కపడా రొమాన్స్



'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. నవంబరు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ... 'నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు ఈ సినిమాను సెలెక్ట్‌గా కొంత మందికి చూపించాం. అందులో స్టూడెంట్స్, ఫ్యామిలీస్, యూత్ అందరూ వున్నారు. అందరికి సినిమా బాగా నచ్చింది. మా సినిమా నచ్చి డిస్ట్రిబ్యూటర్స్ కూడా మంచి రేట్లు ఇచ్చి తీసుకున్నారు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా వుండే ఈటీవీ విన్ మా సినిమా డిజిటల్ రైట్స్ కొనుగోలు చేసి మాకు ధైర్యానిచ్చారు. ముందు నుంచి గుడ్ కంటెట్ ఈటీవీ సపోర్ట్ వుంటుంది. ఈ సినిమాతో అది మరో సారి ప్రూవ్ అయ్యింది.గుడ్ కంటెంట్‌తో రూపొందిన మా సినిమా అన్ని హక్కులు అమ్ముడుపోయాయి.

## ఓ తల్లి జీవిత గాధే తల్లి మనసు



రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీని వాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మిస్తున్న చిత్రమిది.నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ చిత్రం గురించి నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, "ఆ మధ్య షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్‌తో పాటు రీ రికా ర్డింగ్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని, తుది మెరుగులు దిద్దుకుంటోంది. త్వరలోనే తొలికాపీ సిద్ధమవుతుంది. అటుపిమ్మట సెన్సార్ పూర్తి చేయించి, ఈ నవంబర్ నెలలోనే విడుదల చేస్తాం. డబ్బింగ్, రీ రికార్డింగ్ దశలో ఈ చిత్రానికి పనిచేయని కొందరు ఈ చిత్రాన్ని చూసి, ఓ మంచి చిత్రాన్ని తీశారని చప్పట్లు కొట్టి, ప్రశంసించడం ఆనం దంగా ఉంది. సంగీత దర్శకుడు కోటి సైతం చాలా మంచి చిత్రాన్ని తీశారని అభినందించారు " అని చెప్పారు.

## నవంబర్ 8న 'ఈసారైనా'

విప్లవ్ దర్శకత్వం వహిస్తూ ప్రధాన పాత్రను పోషిస్తున్న ఈ సినిమా 'ఈసారైనా'. ఈ సినిమా కథ అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. ఒక నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతూ అతని ప్రేమను వెతుక్కునే దిశగా ఎలా సాగుతాడు అనేది ఈ సినిమా కథ. ఈ సినిమాకి సంబందించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హీరో విప్లవ్ మాట్లాడుతూ, "ఈ సినిమా మీ అందరి ముందుకు రానున్నందుకు కారణం సంకీర్త్ అన్న. ఆయన ముందు నుంచి మమ్మల్ని బాగా ఎంకరేజ్ చేసారు. ఈ సినిమాకి నేనే ప్రొడ్యూసర్ ని. అన్నిటినీ కష్టమైనా మేనేజ్ చేశాను. టీజర్, సాంగ్స్ అన్నీ చూడండి. నచ్చితే, సినిమా చూడండి" అన్నారు.



## కడప దర్గాలో "ఆదిపర్వం"

రావుల వెంకటేశ్వర్‌రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా "ఆదిపర్వం" చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. "ఆదిపర్వం" సినిమా ఈ నెల 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 500కు పైగా థియేటర్స్‌లో "ఆదిపర్వం" సినిమా ప్రేక్షకులను అలరించబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు సంజీవ్ మేగోటి.



1994లో మధు ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో స్టూడెంట్స్ చేరడం ద్వారా చిత్ర పరిశ్రమలో నా జర్నీ మొదలైంది. శ్రీకాంత్, పూరి జగన్నాథ్ నా ముందు బ్యాచ్, వినాయకుడు ఫేమ్ కృష్ణుడు నా క్లాస్ మేట్. 1995లో ప్రొడ్యూసర్ గా ఒక సినిమా చేశాను. నాకు అప్పుడు 21 ఏళ్లు. 97లో సింధూరం సినిమా చూసి రవితేజను కలిసి నువ్వు పెద్ద హీరో అవుతావు అని చెప్పి అడ్వాన్స్ ఇచ్చి కథ చెప్పాను. ఆ మూవీ పలు కారణాలతో పట్టాలెక్కలేదు. 14 సినిమాలకు మ్యూ జిక్ చేశాను, తమిళ, తెలుగు, కన్నడ కలిపి 10 సినిమాలకు డైరెక్షన్ చేశాను. 42 సీరియల్స్‌కు స్క్రిప్ట్ రాశాను. కొన్ని సినిమాలకు మ్యూజిక్ చేశాను. సీరి యల్స్, సినిమాల్లో నటించాను. ఇలా నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, లిరిసి స్టగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా నా జర్నీ కొనసాగుతోంది."ఆదిపర్వం" సినిమా నా రీఎంట్రీ మూవీ అనుకోవచ్చు. తెలుగుతో పాటు తమి ళం, కన్నడ, మలయాళంలో ఈ నెల 8వ తేదీన రిలీజ్ చేస్తున్నాం. రాయలసీమ కడప దగ్గరలోని ఎర్రగుడి నేపథ్యంగా అమ్మవారి సినిమాగా "ఆదిపర్వం" రూపొందించాను. 1974-90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనల నేపథ్యంగా ఈ సినిమా ఉంటుంది. అప్పట్లో నిధి నిక్షేపాల కోసం గుడులలో విగ్రహాలు ధ్వంసం చేసేవారు. ఆ ఘటనలకు ఫిక్షన్ యాడ్ చేసి ఈ చిత్రంలో చూపిస్తున్నా. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో ఉంటుంది. గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చాం. ఈ సినిమాలో కొన్ని సీన్స్ చూసి గ్రాఫిక్స్‌తో చేసినవి అని గుర్తుపట్టరు.

## 'అమరన్'కి యునానిమస్ గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడం చాలా ఆనందం

ప్రిన్స్ శివకార్తికేయన్, సాయి పల్లవి నేషన్ ఫ్రైడ్ బ్లాక్ బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్,. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



'అమరన్'తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు.. కంగ్రాట్యులేషన్స్

థాంక్యూ. అమరన్‌కి యునానిమస్‌గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. సినిమాని ఇంతగొప్పగా ఆదరిస్తున్న తెలుగు ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్. మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తారు. 'అమరన్'తో అది మరోసారి ప్రూవ్ అయ్యింది.

కమల్ హసన్ ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి సపోర్ట్ చేశారు?

కమల్ హసన్ వండర్ ఫుల్ పర్సన్. ఈ సినిమాకి బిగినింగ్ నుంచి చివరి వరకూ చాలా సపోర్ట్ ఇచ్చారు. నాపై ఎంతో నమ్మకం ఉంచారు. పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు.

ఈ సినిమా విడుదలకు ముందు కమల్ హసన్ చూపించాను. చూసి చాలా ఎమోషనల్ అయ్యారు. చాలా చోట్ల ఆయన కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఫిమేల్ పర్స్పెక్టివ్ నుంచి ఈ కథని డ్రైవ్ చేయడం ఆయనకు చాలా నచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.